ఆదివారం
గత సంచికలకు వెలుగునీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-12-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 310, పేజీలు : 10+4 వెల : 8.00

**కొవ్వొత్తుల ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం, ఆరుగురి మృతి** 5లో

**రెండేళ్లలో 5 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా భారత్**




శనివారం రాయనపాడులో గ్రామీణ మహిళా సభ్యులకు సీడ్ క్యాపిటల్ మెగా నమూనా చెక్కును అందిస్తున్న నిర్మలా సీతారామన్

## కేంద్ర సంక్షేమ పథకాలకు ప్రజలే బ్రాండ్ అంబాసిడర్లు

### కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

### వికసిత్ భారత్ సంకల్పయాత్రను ప్రారంభించిన కేంద్రమంత్రి

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాని నరేంద్రమోడీ దూరదృష్టిలో అమలులోకి తెచ్చిన సంక్షేమ పథకాలకు ప్రజలే బ్రాండ్ అంబాసిడర్లని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేసారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యసాధనలో ప్రజలందరికి సంక్షేమ కార్యక్రమాలు అందే విధంగా చర్యలుండాలన్నారు. విజయవాడ గ్రామీణ మండల పరిధిలోని రాయనపాడులో జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో వికసిత్‌భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభించారు. ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులతో కలిసి ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ (ఐఇసి) వాహనాన్ని పరిశీలించారు. ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి జగన్ ఆరోగ్యయోజన, పోషణ్ అభియాన్, ఉజ్వల 2.0. పిఎం ఆవాస్ యోజన తదితర స్టాళ్లను సందర్శించారు. నవభారత నిర్మాణంలో అమృతకాలం విశిష్టత, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఔన్నత్యంపై ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్‌గా అందించిన సందేశాన్ని ప్రజలు తిలకించారు. మేరీ కహానీ మేరీ జుబాని అనే వీడియో ప్రదర్శనలో పలువురు తమ అనుభవాలు తెలిపారు. అనంతరం సమాజానికి భిన్నమార్గాల్లో సేవలందించిన వారిని ఘనంగా సత్కరించారు.
ఎఎన్ఎం దుర్గాబాయి, ఆశా వర్కరు వీరాంజనేయమ్మ, శానిటేషన్ వర్కర్ పరమేశ్వరి, అంగన్వాడీ వర్కర్ హిమబిందు, సేంద్రియ వ్యవసాయంతో స్ఫూర్తిని అందిస్తున్న పువ్వాడ రమేష్, గ్రామవలంటీర్ స్వాతిశ్యామల, టీబీ రోగులకు పౌష్టికాహారం అందిస్తూ దాతృత్వం ≫2

# తడిసిన ధాన్యానికీ గిట్టుబాటు ధర



### ● ఆ దిశలో ఇప్పటికే చర్యలు ● మిగిలిన వ్యవసాయ ఉత్పత్తులనూ కొంటున్నాం ● మిర్చి, పత్తి, మొక్కజొన్న రైతులకు నష్టం రానివ్వం: సిఎం జగన్

**విజయవాడ.నవంబరు 9.ప్రభాతవార్త ప్రతినిధి:** రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వమే మార్కెట్ కల్పిస్తోందని సిఎం జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు. తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యపు ప్రతి గింజను ప్రభుత్వం గిట్టుబాటుధరతో కొనుగోలు చేస్తోందన్నారు. ఇప్పటికే ఆ దిశలో చర్యలు చేపట్టామన్నారు. దెబ్బతిన్న మిర్చి, పత్తి, మొక్క జొన్న రైతులకు అండగా ఉంటామన్నారు. ధాన్యంతో సహా పలు ప్రాంతాల్లో చేతికి వచ్చే స్థితిలో దెబ్బతిన్న వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు, మంచి ధర కల్పన చర్యలు తీసుకుంటుందన్నారు. మొక్కజొన్న, పత్తి, ఉద్యాన పంట రైతులకు అండగా ఉంటామన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు గిటుబాటు ధర కల్పన తదితర అంశాలపై సిఎం జగన్మోహనరెడ్డి కీలకాదేశాలు ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఒక శీతలగిడ్డంగి(కోల్డుస్టోరేజీ) నిర్మిస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.
రైతులు ఆర్థికంగా నిలద్రొక్కునేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చుకైనా వెనుకంజ వేయదని స్పష్టం చేసారు. రాష్ట్రంలో అతిపెద్ద ఆదాయ వనరుగా వున్న వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు. రైతులకు ఉద్యాన పంటలతో పాటు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటుధరను అవసరమైతే ప్రభుత్వమే అందిస్తుందన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ గోదాములు, శీతల గిడ్డంగుల నిర్మాణంతో సహా వివిధ సంక్షేమ పథకాల అమలు, రైతు భరోసా కేంద్రాల. పనుల పురోగతిపై అధికారులను నుంచి అప్డేట్ సమాచారాన్ని సిఎం జగన్ ఎప్పటికప్పుడు తీసుకుంటున్నారు. రాష్ట్ర సమాచార శాఖ అధికారుల ద్వారా లభించిన వివరాలను అనుసరించి ఆయా అంశాలపై ఆయన అధికారులకు మార్గదర్శకాలు ఇస్తూ మనప్రభుత్వంఅంటే రైతు పక్షపాతి నమ్మకం రైతులో సడలనివ్వకూడదన్నారు. గ్రామాల్లో ఏది కావాలన్నా లంచంలేకుండా పనులు చేసుకోవచ్చునన్నారు మార్కెటింగ్ శాఖకు వ్యవసాయ ఉత్పత్తుల విక్రయంబాధ్యతలు కీలకంగా అప్పగించామన్నారు. రైతుల ఉత్పత్తులకు డిమాండ్ తీసుకురావడం వాటి కొనుగోలు జరిగేలా చేయడం ఆ శాఖ బాధ్యత అని ఆయన స్పష్టం చేసారు. దేశ వ్యాప్తంగా ఏయే పంటలకు ఎక్కడెక్కడ డిమాండ్ ఉంది అన్న వివరాలతో పాటు, అన్ని చోట్ల వ్యాపారులకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించాలన్నారు. ఆ మేరకు డేటా బేస్ రూపొందించాలని సిఎం జగన్ సూచించారు. ప్రాథమిక స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్, మండల, నియోజకవర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచనాలు తయారు చేయాలన్నారు.
టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు. టమోటోను నిత్యావసర వినియోగంతో పాటుగా, ప్రాసెసింగ్ వీలుగా కుడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపికచేసి సాగు చేయాలన్నారు. పంటల ఉత్పత్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని, మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తున్నా ≫2

# తొమ్మిదేళ్లలో ప్రగతి ఘనం

### ప్రజలందరి లబ్ధికే ఈ యాత్ర: రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

### ప్రతి గ్రామంలో రహదారులు, కరెంటు, మరుగుదొడ్లు




శనివారం విశాఖ జోడిగుళ్లపాలెంలో వికసిత భారత్ సంకల్పయాత్ర రథాన్ని జెండాఊపి ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

**విశాఖపట్నం, డిసెంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** గత తొమ్మిదేళ్లలో భారతదేశం ఎంతో అభివృద్ధి సాధించిందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. శనివారం నగరపాలక సంస్థ జోన్-2 జోడిగుళ్లపాలెంలో ఏర్పాటు చేసిన వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి ఇప్పటివరకు ఎటువంటి లబ్ధిపొందని లబ్దిదార్లుకు ప్రభుత్వ పథకాల చేరడానికే వికసిత భారత్ సంకల్పయాత్ర లక్ష్యమన్నారు. వికసిత భారత సంకల్పయాత్ర రథాన్ని ఇక్కడ నుంచి ప్రారంభించడం ఆనందదాయకంగా ఉందన్నారు. ప్రతీ గ్రామంలో రహదార్లు, మరుగు దొడ్లు, కరెంటు ఏర్పాటు చేశామన్నారు. మహిళలకు అనేక పథకాల ద్వారా గ్యాస్ సిలిండర్లు, టిటికో ఇళ్లు, ఉచిత ఆహార ధాన్యాలపంపిణీ, ఆయుష్మాన్ భారత్ ద్వారా అయిదు లక్షల వరకు ఆరోగ్య సంరక్షణ ఇంకా అనేక పథకాలు ప్రజలకు చేరుతుందని లేనిది అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎవరికీ లబ్ధిచేకూరలేదో అటువంటి వారిని గుర్తించి భారత్ సంకల్పయాత్ర ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు.
కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ తయారీకి అందరూ సహకరించడంతో రెండు వ్యాక్సిన్లు వేసుకొనేలా కేంద్రం చర్యలు చేపట్టిందన్నారు. దేశంలో 80 కోట్ల మందికి ఉచితంగా నెలకు అయిదు కేజీల బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ముందుగా ప్రభుత్వ పథకాలను పొందిన లబ్ధిదార్లుతో ముఖాముఖి మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ≫2

## ప్రభుత్వ వైద్యకళాశాలల్లో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్


**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ వైద్యకళాశాలల్లో పలు పోస్టులను భర్తీకి నోటిఫికేషన్ జారీ అయింది. రాష్ట్ర వైద్యశాఖలోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన (డిఎంఇ) పరిధిలో ఉండే ప్రభుత్వ వైద్యకళాశాలల్లో 144, విశాఖపట్టణంలో విమ్స్ 26 అసిస్టెంట్ ప్రొపెసరు పోస్టుల భర్తీకి ఎపి మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేసింది. వాక్ ఇన్ రిక్రూట్‌మెంట్ ద్వారా శాశ్వత, కాంట్రాక్ట్ పద్ధతుల్లో పోస్టుల భర్తీ చేయనున్నట్లు ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ తెలియజేసారు. బోధనాస్పత్రుల్లో వివిధ స్పెషాలిటీలలో ఖాళీగాఉన్న 114 పోస్టుల్ని శాశ్వత ప్రాతిపదికన (డైరెక్ట్/లేటరల్) భర్తీ చేస్తారు. ఈ పోస్టుల భర్తీకి ఈ నెల 18,2 తేదిల్లో విజయవాడలోని డిఎంఇ కార్యాలయాల్లో ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వాక్ ఇన్ రిక్రూట్‌మెంట్ నిర్వహిస్తారు. విమ్స్‌లో 26 అసిస్టెంట్‌ప్రొఫెసర్ పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయడం కోసం ఈ నెల 15న విశాఖపట్టణంలోని విమ్స్‌లో వాక్ ఇన్ రిక్రూట్‌మెంట్ చేపట్టనున్నారు. అర్హులైన అభ్యర్థులు ఆయా తేదిల్లో నిర్ణీత ప్రదేశాలకు స్వయంగాహాజరుకావాల్సి ఉంటుంది.
అర్హత, ఇతర నియమ నిబంధనలతో ≫2

# కులగణన వాయిదా

### త్వరలో కొత్త తేదీల ప్రకటన: ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో కులగణన కార్యక్రమంలో మరోసారి వాయిదా పడింది. ఈ నెల తొమ్మిదివ తేది శనివారం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది. ఇందుకోసం గ్రామసచివాలయాల సిబ్బందిని, వాలంటీర్లును ప్రభుత్వం సన్నద్ధం చేసింది. అయితే ఈ కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సంబంధిత సమాచారాన్ని గ్రామ, వార్డు సచివాలయాలకు పంపించింది. రాష్ట్రంలో కులగణన చేయడం ద్వారా జనభారంగా ఆయా కులాలను గుర్తించి. తదనుగుణంగా ప్రయోజనం కల్పించాలని ప్రభుత్వం భావించింది. కేంద్ర ప్రభుత్వంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో జరుగుతున్న జాప్యం ద్వారా జనగణనను రాష్ట్ర ప్రభుత్వమే గ్రామసచివాలయాల పరిధిలోని వాలంటీర్లుతో నిర్వహించాలని నిర్ణయించింది.
ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ నేపథ్యంలో మిచౌంగ్ తుఫాను ప్రభావితంతో కురిసిన భారీ వర్షాల కారణంగా ఆ సహాయక పనుల్లో సచివాలయాల సిబ్బంది, గ్రామ/వార్డు వాలంటీర్లు నిమగ్నమయ్యారు. దాంతో ఈ రోజు నుంచి జరగాల్సిన కులగణన కార్యక్రమాన్ని ప్రభుత్వం వాయిదా వేసింది. తిరిగి ఈ కార్యక్రమాన్ని ఎప్పటి నుంచి ప్రారంభిస్తారనే అంశాన్ని ప్రభుత్వం త్వరలో ప్రకటిస్తుందని అధికారుల వెల్లడించారు.

## అధైర్యం వద్దు.. అండగా ఉంటాం - చంద్రబాబు



**మార్టూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త :** అధైర్యపడవద్దు మీకు అండగా ఉంటానని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. మిచౌంగ్ తుపాన్ కారణంగా 2వ రోజు శనివారం నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లాలో పర్యటించారు. పర్చూరు మండలంలోని చెరుకూరులో తుపాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. చంద్రబాబు మాట్లాడుతూ ఈప్రభుత్వం రైతులను ఎప్పుడో గాలిలోకి వదిలేసింది. మరో మూడు నెలల్లో రైతులను ఆదుకుంటానని తెలిపారు. తుపాన్ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతే కనీసం వారిని అదుకుంటామని చెప్పిన పాపాన పోలేదని విమర్శించారు. జగన్ ప్యాలెస్ నుండి బయటకు రాకుండా చోద్యం చూస్తున్నారని తెలిపారు. రైతులు సాగు చేసిన వరి, పత్తి, మిర్చి, శనగ, మొక్కజొన్న, పొగాకు తదితర పంటలకు తీవ్రనష్టం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు పొలాల్లో నీరు బయటకు పోయ్యే పరిస్థితి లేదని తెలిపారు. రైతుల నోటికాడకు వచ్చిన పంటలు మిచౌంగ్ తుపాన్ రూపంలో ≫2



శనివారం కాకినాడ జిల్లాలో మత్స్యకారులతో ముఖాముఖి సమావేశంలో లోకేశ్

# 3 నెలలు ఓపికపట్టండి

### మీ కష్టాలన్నీ తీరుస్తా..

### మత్స్యకారులను ఆదుకొంటా: లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబరు 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాల ప్రజలు మూడు నెలలు ఓపిక పట్టాలని అప్పుడు ప్రతీ ఒక్కరి సమస్యలు పరిష్కరించే బాధ్యత తనదేనని ప్రతీ ఒక్కరూ అధికార వైఎస్ఆర్ పార్టీని ఓటుతో పారద్రోలాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం శీలంవారి పాకలు జంక్షన్ నుండి 217వ రోజు యువగళం పాదయాత్ర ప్రారంభించిన నారా లోకేష్ జిఎంఆర్ హాస్పిటల్ సమీపంలో క్యాంప్ సైట్ వద్ద మత్స్యకారులతో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. పిఠాపురం నియోజకవర్గం కోనపాపపేటలో హేచరీస్ రైతులు యువనేత లోకేష్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. కాకినాడ సెజ్ ప్రాంతంలో 500 రొయ్యల హేచరీలు ఉన్నాయని దేశానికి అవసరమైన రొయ్యల సీడ్‌లో 50శాతం ఇక్కడే ఉత్పత్తి చేస్తున్నామని రూ.50వేల కోట్ల నికర విదేశీ మారక ఆదాయాన్ని కలిగిన రొయ్యల పరిశ్రమలో మేం భాగమై ఉన్నామని తెలిపారు.
నాణ్యమైన సముద్రపు నీరు, గాలి, భూగర్భ జలాలు అవసరమని రొయ్యల హేచరీల్లో ప్రత్యక్షంగా లక్షలాది మంది ఆక్వా రైతులు, వేలాది ఉద్యోగులు ఆధారపడి జీవిస్తున్నారని సెజ్ ప్రాంతంలో నిర్మించబోయే పరిశ్రమల నుండి హేచరీలను కాపాడాలని కోరారు. రొయ్యలపరిశ్రమను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. లోకేష్ స్పందిస్తూ జగన్మోహనరెడ్డి జె-ట్యాక్స్ విధానాల కారణంగా ఆక్వారంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. సీడ్, ఫీడ్, మందుల ధరలు, కరెంటు ఛార్జీలు పెంచి ఆక్వా రైతులను అప్పుల్లో ముంచుతున్నారని టిడిపి పాల ≫2

# తెలంగాణలో మహిళలకు బస్సులు ఫ్రీ

### పథకాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్

### రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపు




బస్సును జెండాఊపి ప్రారంభిస్తున్న మంత్రులు

**హైదరాబాద్, డిసెంబర్ 9,ప్రభాతవార్త:** ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తాం, తెలంగాణను సంక్షేమ రాజ్యంగా మారుస్తామని తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. "సోనియా గాంధీ పుట్టిన డిసెంబర్9 పండగరోజు, తెలంగాణ ప్రజల ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారు, నాది తెలంగాణ అని చెప్పుకునే అవకాశాన్ని సోనియా మనకు ఇచ్చారు. సోనియమ్మ ఇచ్చిన ఆరుగ్యారెంటీలలో ఒకటైన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసి ఉచిత ప్రయాణ పథకం తెలంగాణ వ్యాప్తంగా నేటి మధ్యాహ్నం నుంచి అమలులోకి వచ్చింది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణస్వీకార కార్యక్రమం పూర్తయ్యాక మహాలక్ష్మి పథకంతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ లోగో పోస్టర్ కూడా ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్, మంత్రులు కలిసి గురువారం శాసనసభ ఆవరణలో యువతులు, మహిళలకు ఉద్దేశించిన గ్యారెంటీ ఉచిత బస్సు ప్రయాణ పథకం "మహాలక్ష్మి" "రాజీవ్ ఆరోగ్యశ్రీ" పథకాలను లాంఛనంగా ప్రారంభించారు. మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖలు మూడు బస్సులకు పచ్చజెండాను ఊపారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఈ రోజు నుంచి రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఆయన తెలిపారు. ఎక్స్‌ప్రెస్, ఆర్డీనరిలలో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఆయన వివరించారు.
తెలంగాణ ప్రజల కోసం సోనియమ్మ ఆరు గ్యారెంటీలను ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. ఇవాళ ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను అమలు చేసే బాధ్యతను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొందని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ≫2

## పెళ్లి విందు వికటించి మహిళ మృతి 3లో



వికసిత భారత్ సంకల్పయాత్ర సందర్భంగా గ్రామీణ మహిళలతో మాట్లాడుతున్న నిర్మలా సీతారామన్

# బ్రాండ్ అంబాసిడర్లు

చాటుకుంటున్న సురేష్‌ను నిర్మలా సీతారామన్ సత్కరించారు.వివిధ ఆర్థిక ప్రయోజన కార్యక్రమాల ద్వారా లబ్ధిపొందిన వారికి.గ్రామీణ మండల మహిళా సమైక్య సీడ్ క్యాపిటల్ మెగా చెక్కులను అందించారు. ఈ కార్యక్రమాలకి అనుగుణంగా జరిగిన కార్యక్రమంలో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ వికసిత భారత్ లక్ష్యంగా సబ్‌కాసాత్.సబ్‌కా వికాస్ నినాదంతో 2047లోపు భారతను బాగా అభివృద్ధి చెందిన దేశం తీర్చిదిద్దాలనే సంకల్పంతో గౌరవ ప్రధాన మంత్రి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే దేశవ్యాప్తంగా నవంబర్15 నుంచి వికసిత్ భారత్ సంకల్పయాత్ర జరుగుతుందన్నారు.ప్రతి పేదవానికి అభివృద్ధి సదుపాయాలను అందించాలనే ఉద్దేశంతో వివిధ విధానాలు, పథకాలను ప్రభుత్వం ప్రారంభించిన్నారు. ఒక పథకానికి 100 మంది లబ్ధిదారులుంటే 100 మందికి ఆ పథకం చేరాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్పయాత్ర ద్వారా మోడీ గ్యారెంటీ వ్యాన్ గ్రామ,గ్రామానికి వెళుతోందన్నారు.

అర్హులైన ఎవ్వరైనా ఉంటే వారిని వెంటనే నమోదు చేయించుకొని, పథకం అందేలా చేస్తున్నట్ల వివరించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గాల్లో మహిళలకు పెద్దపీటను ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, సీఎం జగన్ వేసారన్నారు.కీలకమైన హోంశాఖ భాధ్యతలను ముఖ్యమంత్రి తనకు అప్పగించారన్నారు.వికసిత్ భారత్ సంకల్పయాత్రను ఎన్టీఆర్ జిల్లా రూరల్ రాయనపాడులో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, స్థానిక శాసనసభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్,జెడ్పీ ఛైర్మన్ వసంత కృష్ణ ప్రసాద్,మాజీ కేంద్రమంత్రి పురందేశ్వరి, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**కొవ్వూరు రైల్వేస్టేషన్లలో ఆగని రైళ్లను పునరుద్ధరించాలి**

కొవ్వూరు రైల్వే స్టేషన్ కోవిడ్ సమయంలోను, అనంతరం కాలం నుంచి ఆగని రైళ్లను పునరుద్ధరించాలని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత విజ్ఞప్తి చేసారు. కొవ్వూరు రైల్వేస్టేషన్‌లో గతంలో తిరుపతి, బెంగళూరు, మద్రాస్, విశాఖ తదితర నగరాలకు వెళ్ళే అన్ని కీలక ఎక్స్‌ప్రెస్‌లు ఆగేవన్నారు.కోవిడ్ సమయంలోను, ఆ తరువాత తొమ్మిది కీలక ఎక్స్‌ప్రెస్‌ల రాకపోకలు నిలిపివేసారన్నారు.దీని వలన ప్రయాణికులు రాజమండ్రి వెళ్లాల్సి వస్తుందన్నారు.రైల్వేశాఖా మంత్రి దృష్టికి వీటిని తీసుకుని వెళ్లి,ఈ రైళ్లను పునరుద్ధరింపచేయమని కోరారు.

# తడిసిన ధాన్యానికీ గిట్టుబాటు ధర

యన్నారు..ఈ పరిస్థితిని నియంత్రించడానికే మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు. అరటి, బీన్, టమోటా, బత్తాయి, నిమ్మ ఇతర పంటల సాగుదారులు లాభాల్లో ఉండాలన్నారు. రైతు తన పంటను అమ్ముకునేలా మార్కెటింగ్‌శాఖ తోడ్పాటు అందించాలన్నారు.కనీస గిట్టుబాటు ధర రాని పక్షంలో ధర స్థిరీకరణ నిధితో ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రతి రైతు భరోసా కేంద్రం (ఆర్బీకె) పరిధిలో గిడ్డంగులు, గ్రేడింగ్, సార్టింగ్ యంత్ర పరికరాలు అందుబాటులో ఉంచాలన్నారు.తన వద్ద ఫలానా పంట ఉందని రైతులు రైతుభరోసా కేంద్రాలకు సమాచారం ఇవ్వాలన్నారు.ఆ సమాచారం నేరుగా సెంట్రల్ సర్వర్‌కు చేరాలన్నారు.ఈ సమాచారం అందుకోగానే రైతుల పంట కొనుగోలు జరిగే విధంగా చూడాలన్నారు.కనీస గిట్టుబాటు ధరకన్నా తక్కువ ధరకు అమ్ముకునే పరిస్థితులు ఉంటే ధరల స్థిరీకరణ నిధి ద్వారా ఆదుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకుని రావాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. అంటే ఖరీఫ్ పంట చేతికి వచ్చేనాటికి ఈ మొత్తం ప్రక్రియను అమలులోకి తీసుకుని రావాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయదలచిన గోదాములు తదితర అంశాలపై సీఎం జగన్‌కు అధికారులు పలు అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందించారు.గత సమావేశంలో సీఎం ఇచ్చిన ఆదేశం ప్రకారం గోదాముల మ్యాపింగ్‌ను వివరించారు.దశలవారీగా కాకుండా ఒకే సారి గోదాముల నిర్మాణం చేపట్టాలని సీఎం జగన్ స్పష్టంచేసారు. రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించే ప్రక్రియలో వాటిని నిల్వచేయడం కోసం విధిగా ప్రతిమండలంలో శీతల గిడ్డంగి,శీతల గదులు ఉండాలన్న మన లక్ష్యం కచ్చితంగా అమలు చేయాలన్నారు. గోదాములు, శీతల గిడ్డంగులకు,శీతల గదుల నిర్మాణం,ఇతర సదుపాయాలకు మనం రూ.నాలుగువేలు కోట్లు కేటాయిస్తున్నందున ఆ మేరకు వెంటనే సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను సిద్ధం చేయాలన్నారు. చరిత్రలో ఒక విప్లవాత్మకమైనమార్పుకు ఇది నాంది రైతు భరోసా కేంద్రాలు అన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఈక్రాపింగ్‌తో పాటు, మార్కెటింగ్, గిట్టుబాటు ధర చెల్లింపు, ధరల స్థిరీకరణ నిధితో ప్రభుత్వమే వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్ల వంటి సదుపాయాలు అందుబాటులోకి వస్తాయన్నారు. కీలకంగా రైతులకు ఈ కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు, ఆక్వాఫీడ్, పశువుల దాణా సరఫరా లభిస్తాయన్నారు. వాటి నాణ్యతకు ప్రభుత్వమే గ్యారంటీగా నిలిచే విధంగా ల్యాబ్‌లు, విత్తనశుద్ధికేంద్రాలు ఉంటాయన్నారు.

ఇక్కడ, పశుసంవర్ధక సేవలు లభిస్తాయన్నారు. మార్కెటింగ్ ఇంటిలిజెన్స్‌ద్వారా ఎప్పటికప్పుడు ఈ కేంద్రాలకు ధరలపై సమగ్ర సమాచారం లభిస్తుందన్నారు.రైతులకు సాగు,సస్యరక్షణ చర్యలతో పాటు,ఆధునిక వ్యవసాయ విజ్ఞానానికి సంబంధించి ఇక్కడ శిక్షణ ఇస్తారన్నారు.ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటరు నెంబరు 155251 ద్వారా రైతులకు సలహాలు,సూచనలు లభిస్తాయని తెలిపారు. రైతులు తమ ఉత్పత్తుల వివరాలను ఆర్‌బీకెల్లో అందిస్తేగానే అవి మెయిన్ సర్వరుకు చేరుతుందన్నారు.ఈ విషయంలో అధికారులు పూర్తి శ్రద్ధను చూపించాలన్నారు.మనం ముందే అనుకున్నట్లు రైతులకు పంటలకు ఎక్కడెక్కడ ఎంత ధర పలుకుతుందన్న విషయంలో అధికారులు రైతులకు సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు.వ్యాపారుల వివరాలు కూడా రైతులకు వెంటనే తెలుగు భాషలో తెలియజేసేలా సదుపాయం కల్పించాలన్నారు.

## రాజధానిలో రైతులకు 15న ప్లాట్ల కేటాయింపు

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన రైతులలో సమస్యాత్మక ప్లాట్లు పొందినవారికి సీఆర్డీఏ ప్రత్యామ్నాయ ప్లాట్లు ఇచ్చేందుకు ఈ నెల 15 ఈ-లాటరీ విధానం అమలు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.రాజధాని భూసమీకరణలో పొలాలిచ్చిన రైతుల్లో భూసమీకరణకు విముఖత చూపిన కొందరి భూముల్లో నివాస,వాణిజ్య ప్లాట్లు వచ్చాయి.తమకు ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించాలని రైతులు సీఆర్డీఏను కోరారు.ఇటువంటివి 2,243 ప్లాట్లు ఉన్నట్లు సీఆర్డీఏ గుర్తించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా ప్లాట్లు కలిగిన ఉన్న 679మంది రైతులకు సీఆర్డీఏ రెండు విడతలుగా నోటీసులు పంపించి.రైతులు అంగీకారంతెలిపితే భూసేకరణ భూముల్లోఉన్న ప్లాట్లును రద్దు చేసి ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయిస్తామని వాటిలో పేర్కొంది.44మంది రైతులు మాత్రమే ప్రత్యామ్నాయ ప్లాట్లుకు అంగీకారం తెలిపారు. వారికి ఈ నెల15న విజయవాడలో ఈ- లాటరీ విధానంలో ప్లాట్లు కేటాయిస్తారు.



వికసిత భారత్ కేలండర్, బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్

# తొమ్మిదేళ్లలో ప్రగతి ఘనం

డాక్టర్ ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ విశాఖ అర్బన్ ప్రాంతంలో వికసిత భారత సంకల్పయాత్ర ప్రారంభించామన్నారు. 80 ప్రదేశాలను గుర్తించామని, రోజుకు రెండు ప్రదేశాలలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రజల నుంచి ప్రభుత్వ పథకాలపై ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. ఇప్పటివరకు అర్హత ఉండి లబ్ధిపొందని లబ్ధిదార్లను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ముందుగా ఈ సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్స్‌లో ఏకో వైజాగ్ ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన, మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణ, జన ఔషధ కేంద్రం, జనరిక్ మందులు, పీఎం స్వానిధి, పోషన్ అభియాన్, ఆయుష్మన్ భారత్, ఆధార కేంద్రం , సీఎంయు పై ఉజ్వల స్టాల్‌లను కేంద్ర మంత్రి సందర్శించారు.

2024 మనసంకల్పం వికసిత భారత్ కేలండర్‌ను, బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం బాక్సింగ్ రంగంలో అర్జున అవార్డు గ్రహీత జయరామిరెడ్డిని సత్కరించారు. అనంతరం కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు, జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ, రైల్వే డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్, జిల్లా అధికార్లు, ప్రజానీకం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

పూర్తి ఉద్యోగ ప్రకటనకు సంబంధిత వెబ్‌సైట్ నెట్‌లో చూడాల్సి ఉంటుంది.తమ పరిధిలోని ఆస్పత్రుల్లో శాశ్వత, కాంట్రాక్టు విధానంలో స్పెషలిస్ట్ వైద్యుల నియామకానికి వాక్ ఇన్ రిక్రూట్‌మెంట్‌తో పాటు గిరిజన ఆస్పత్రుల్లో స్పెషలిస్ట్ వైద్యుల ఖాళీలను బిడ్డింగ్ విధానంలో అధికవేతనంతో నియమించేందుకు కూడా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ అధికారులు తెలిపారు.ఖాళీల భర్తీకి ఈ నెల11వ తేది నుంచి తాడేపల్లి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ కార్యాలయంలో వాక్ ఇన్ రిక్రూట్‌మెంట్ నిర్వహిస్తారు.

బిడ్డింగ్ విధానంలో నియామకానికి ఆసక్తి చూపే వైద్యులు నిర్ణీత తేదిల్లో వాకింగ్ రిక్రూట్‌మెంట్‌హా వేదిక వద్ద తమ కొటెషన్లు సీల్డ్ కవర్లో ఇవ్వాలని సూచించారు.

## తుఫాన్ బాధిత రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహార్ రెడ్డి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతీ ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి అన్నారు. కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి గాంచిన వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఆయనకు రాష్ట్ర ప్రభుత్వ విప్, పియుసి చైర్మన్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈఓ ముదునూరి సత్యనారాయణ రాజు, కమిటీ సభ్యులు, అర్చకులు, సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆయన స్వామిని దర్శించిన అనంతరం ఆయనకు స్వామి వారి ఫోటో తీర్థ ప్రసాదాలు ఆశీస్సులు అందజేశారు. మిచౌంగ్ తుఫాను బాధిత రైతుల సమస్యలను సీఎస్ దృష్టికి చిర్ల జగ్గిరెడ్డి తీసుకు వెళ్ళడంతో స్పందించిన జవహార్ రెడ్డి మిచౌంగ్ తుఫాను కారణంగా భారీ వర్షాలకు నష్టపోయిన ఆత్రేయపురం మండలం లొల్ల, మెర్లపాలెం గ్రామాల్లో ఆయన రైతులను కలిసి, నష్టాల వివరాలు అడిగి తెల్సుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి నియోజకవర్గంలో పంట నష్టపోయిన రైతుల సమస్యలను సిఎస్ దృష్టికి తెచ్చారు. పంట కాలువలను ఆధునికరించాల్సిందిగా అందరు రైతులకు నష్ట పరిహారం అందేవిధంగా చర్యలు చేపట్టాల్సిందిగా ఇన్సూరెన్స్ కారణంగా రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందదిగా కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు, పంటల నష్టాలు వివరాలు చేపట్టిన చర్యలు గురించి సీఎస్‌కు వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం బాధిత రైతులను అన్ని విధాలా ఆదుకుంటుందని తెలిపారు. తడిచి రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు.

# అండగా ఉంటాం

వచ్చి రైతులను నిలువునా ముంచిందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులు తిరిగి పంటలు సాగు చేసుకొనేందుకు వందశాతం సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ప్రజలు భారీగా తరలివచ్చారు. పర్చూరు శాసనసభ్యుడు ఏలూరి సాంబశివరావు బాబుకు రైతుల తరపున సమగ్ర సమాచారం అందించారు.

**వారం - వర్జ్యం**

తేది : 10-12-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
త్రయోదశి ఉ.6.54, స్వాతి ఉ.11.50,
వ.సా.5.31-7.09,
దు.సా.4.05-4.49
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

# మహిళలకు బస్సులు ఫ్రీ

సోనియాగాంధీ చొరవతోనే 2009 డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభమైందని ఆయన చరిత్రను గుర్తుచేశారు. తెలంగాణ తల్లి అంటే సోనియా రూపం కనిపిస్తుందని నాది తెలంగాణ అని సగర్వంగా చెప్పుకొనే అవకాశం ఆమెనే కల్పించారని కొనియాడారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఇక నుంచి ఐదు లక్షల రూపాయల నుంచి 10 లక్షల వరకు వైద్యఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు.

**ఫ్రీబస్ సర్వీసులో టికెట్టు కొని ప్రయాణించిన సిఎం**

ఆర్టీసి ఉచిత బస్సు ప్రయాణించిన అనంతరం అసెంబ్లీ నుంచి మంత్రులు, మహిళా నేతలు బస్సులో ట్యాంక్ బండ్ వరకు ప్రయాణించారు. మహిళల కోసం ప్రారంభించిన ఫ్రీ బస్సు సర్వీసులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదిరూపాయల టికెట్టు కొని ప్రయాణించారు. అసెంబ్లీ ఆవరణ నుంచి బయలుదేరిన బస్సు టాంక్‌బండ్ అంబెద్కర్ విగ్రహం వరకు ప్రయాణం చేశారు. అక్కడి నుంచి తిరిగి అసెంబ్లీకి వస్తూ సిఎం రేవంత్‌రెడ్డి 10 రూపాయల బస్ టికెట్ కొన్నారు.

**నిఖత్ జరీనాకు రూ.2కోట్ల చెక్ అందజేత**

తెలంగాణ నిజామాబాద్ బిడ్డ బాక్సింగ్‌లో వరల్డ్ చాంపియన్, కామన్‌వెల్త్ గోల్డ్ మెడలిస్ట్ నిఖత్ జరీనాకు పారిస్ ఒలింపిక్స్ సన్నద్ధత కోసం రూ.2 కోట్లు చెక్‌ను సిఎం రేవంత్‌రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు సిఎస్ శాంతి కుమారి, ఆర్టీసి ఎండి సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.

# 3 నెలలు ఓపికపట్టండి

నలో ఆక్వా రంగంలో రాష్ట్రాన్ని భారతదేశంలోనే మొదటి స్థానంలో నిలిపామన్నారు. అధికారంలోకి వచ్చాక ఆక్వా రైతులు, హేచరీలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని జోన్లతో సంబంధం లేకుండా ఆక్వా రైతులకు యూనిట్ కరెంటును రూ.1.50కు అందిస్తామని మేం అధికారంలోకి వచ్చాక ఆక్వా రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని, హేచరీస్ దెబ్బతినకుండా అనువైన వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. హేచరీలు ఉన్న ప్రాంతంలో నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటామని లోకేష్‌చ భరోసా ఇచ్చారు. శ్రీరాంపురం గ్రామస్థులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కాకినాడ సెజ్ కోసం మా గ్రామ రైతుల నుండి భూమిని సేకరించారు. సెజ్‌కు భూములిచ్చిన రైతుల్లో కొంతమందికి అన్యాయం జరిగిందని వైసిపీ అధికారంలోకి వచ్చాక మా గ్రామానికి ఒక్క పక్కా ఇళ్ళు కూడా రాలేదని భూమి తీసుకున్న రైతులకు జాబ్ కార్డులు ఇచ్చారు. కానీ నేటికీ ఈ జాబ్ కార్డులపై ఒక్కరికీ ఉద్యోగం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అరకొరగా వచ్చిన పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వలేదని సెజ్‌కు భూములిచ్చిన రైతుల పిల్లలకు కాకుండా స్థానికేతరులకు ఉద్యోగాలిచ్చి అన్యాయం చేస్తున్నారన్నారు. లోకేష్ స్పందిస్తూ రాష్ట్రాభివృద్ధికి ఉపకరించే ప్రధాన ప్రాజెక్టులకు భూములను త్యాగం చేసిన రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని టిడిపి అధికారంలోకి వచ్చాక కాకినాడ సెజ్ ప్రాంతంలో పరిశ్రమలు రప్పించేందుకు చర్యలు తీసుకుంటామని జాబ్ కార్డులు పొందిన వారికి ఉద్యోగాలు ఇప్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇళ్లులేని ప్రతీ ఒక్కరికీ పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. పిఠాపురం నియోజకవర్గంలో పూర్తయిన యువగళం పాదయాత్ర తుని నియోజకవర్గంలోకి ప్రవేశించింది. లోకేష్‌కి ఘనస్వాగతం పలికిన తుని టిడిపి ఇంచార్జ్ యనమల దివ్య, టిడిపి సీనియర్ నేత, పొలిట్ బ్యూరో మెంబర్ యనమల రామకృష్ణుడు, టిడిపి నేతలు, కార్యకర్తలు, మధ్యాహ్నం జిఎంఆర్ హాస్పిటల్ సమీపంలో క్యాంప్ సైట్ వద్ద మత్స్యకారులతో ముఖాముఖి సమావేశంలో లోకేష్ పాల్గొన్నారు. వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే సాయం జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇవ్వడం లేదని జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మత్స్యకారులు వేటలో చనిపోతే సాయం కూడా ఇవ్వడం లేదని ఆవేదనతో తెలిపారు. ఫార్మా, కెమికల్ కంపెనీల వ్యర్థాలు సముద్రంలో కలవడం వలన మత్స్య సంపద తగ్గిపోతుందని టిడిపి హయాంలో బోట్లు, వలలు, జిపిఎస్ ఇతర సామాగ్రి సబ్సీడీలో అందించే వారన్నారు.

**వార్తాఫలం**

**మేషం :** ఆత్మీయ వర్గానికి మీవంతు సహాయ సహకారాలను అందిస్తారు. ఆర్థిక పురోగతిని సాధిస్తారు.

**వృషభం :** బాకీలను కొంత వరకు తీరుస్తారు. కీడెంచి మేలెంచమన్న విధంగా ఆలోచనలు సాగిస్తారు.

**మిథునం :** గృహ నిర్మాణ సంబంధమైన విషయాలు వేగం పుంజుకుంటాయి. వస్తు యోగం.

**కర్కాటకం :** వ్యక్తిగత పురోభివృద్ధిని సాధించడానికి ప్రాముఖ్యతనిస్తారు. హాస్య ప్రియత్వం కలిగి ఉంటారు.

**సింహం :** అనుకున్న చోట అనుకున్న విద్యను అభ్యసించడానికి అవకాశాలు కలిసి వస్తాయి.

**కన్య :** మిత్ర బృందాలతో కలిసి వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. క్రీడల పట్ల ఆసక్తిని కలిగి ఉంటారు.

**తుల :** భాగస్వామ్య వ్యాపారస్తులకు ప్రతి కూలం. సంస్థాపరమైనటువంటి చర్చలను సాగిస్తారు. దైవదర్శనం.

**వృశ్చికం :** పలుకుబడిని ఉపయోగించి పనులను సానుకూల పరచుకోగలుగుతారు. ధనలాభం.

**ధనుస్సు :** సుదూరప్రాంత ప్రయాణాలలో సాంకేతిక లోపాలు చోటు చేసుకుంటాయి.

**మకరం :** కీలక వ్యవహారాలలో సొంత నిర్ణయాలకు ప్రాముఖ్యతనిస్తారు. రహస్య ఋణం చేస్తారు.

**కుంభం :** ఆదాయ, వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. లిఖిత పూర్వక వ్యవహారాలను సాగిస్తారు.

**మీనం :** ఇతరుల ప్రమేయం లేకుండానే ముఖ్యమైన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:09/12/23

DAY - SINGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 313408
2nd Prize Rs.7000/- 17681
3rd Prize Rs.3500/-
09821 16392 17930 27643 34153
63023 70350 72781 73695 83711
4th Prize Rs.200/-
0040 1443 2643 4975 6409 6781 7376
7628 8722 9452
5th Prize Rs.100/-
0893 2411 2442 2828 3429 4446 4460
5567 6368 9073
6th Prize Rs.50/-
0191 1693 3271 4771 6020 7670 9282
0254 1750 3349 4812 6073 7732 9403
0343 1822 3461 4887 6244 7901 9412
0465 2181 3598 4904 6364 7948 9419
0859 2186 3709 4937 6373 7954 9530
0886 2214 3714 4949 6385 8108 9542
0983 2246 3735 4950 6408 8302 9720
1139 2281 3753 4959 6492 8459 9824
1212 2578 3822 5110 6942 8547 9826
1252 2580 4032 5177 7058 8749 9993
1325 2757 4101 5311 7106 8809
1400 2806 4172 5665 7252 8831
1538 2880 4336 5684 7380 8891
1554 2925 4523 5703 7399 9077
1653 3227 4594 5980 7475 9214

DAY - KUIL SERIES Dr No:216
1st Prize Rs.100000/- 999905
2nd Prize Rs.7000/- 60761
3rd Prize Rs.3500/-
28655 37402 63981 64339 64865
66609 72415 79906 81493 95432
4th Prize Rs.200/-
2086 2571 2746 3530 4231 7020 7631
8080 8152 9196
5th Prize Rs.100/-
1703 1854 1909 4222 4337 7391 8369
8794 9612 9636
6th Prize Rs.50/-
0037 1583 3466 5009 6533 8349 9204
0113 1625 3587 5174 6584 8355 9274
0215 1664 3609 5189 6716 8460 9338
0249 1897 3665 5200 6804 8465 9387
0403 2321 3669 5260 6962 8479 9508
0501 2331 3939 5287 7011 8490 9728
0748 2424 4005 5439 7121 8661 9741
0860 2486 4063 5621 7248 8698 9898
0870 2591 4154 5810 7259 8705 9932
0875 2648 4199 5898 7374 8736 9936
0877 2714 4347 5973 7498 8975
0985 2999 4753 5990 7754 9008
1020 3105 4820 6037 8176 9022
1235 3106 4835 6118 8247 9039
1280 3393 4959 6355 8272 9074

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:09/12/23

DAY - ROSA SERIES Dr No:216
1st Prize Rs.100000/- 385829
2nd Prize Rs.7000/- 53491
3rd Prize Rs.3500/-
02556 05287 08847 42767 63836
65431 83143 91884 94095 95746
4th Prize Rs.200/-
2506 2918 3215 4270 4666 4954 6194
6835 7887 9736
5th Prize Rs.100/-
0019 1780 4382 4778 5105 5114 5556
7532 7920 9400
6th Prize Rs.50/-
0061 1299 2712 4400 5710 7226 8797
0165 1403 2878 4541 5748 7262 8833
0288 1656 2885 4702 5837 7359 8857
0314 1674 3013 4844 5926 7413 8915
0370 1796 3381 4854 5938 7662 9094
0381 1858 3822 4892 5940 7943 9218
0431 1872 3835 5091 6029 7980 9314
0479 2004 3926 5299 6065 8074 9660
0503 2132 3974 5333 6307 8236 9731
0663 2290 3977 5340 6441 8328 9775
0703 2428 3987 5450 6596 8410
0775 2533 4004 5488 6717 8494
0835 2592 4036 5563 6935 8530
0993 2653 4109 5574 7001 8575
1150 2665 4337 5608 7184 8710

DAY - DEAR SERIES Dr No:216
1st Prize Rs.100000/- 229782
2nd Prize Rs.7000/- 83564
3rd Prize Rs.3500/-
15685 33379 37242 39379 42508
50895 55848 64304 80280 87755
4th Prize Rs.200/-
0624 2242 3558 3877 4860 5514 5963
7235 7717 8356
5th Prize Rs.100/-
0019 1299 4115 4651 4912 5504 7127
7429 8187 9654
6th Prize Rs.50/-
0034 1747 2654 4150 6043 7504 8899
0160 1842 2672 4270 6211 7514 8922
0164 1890 2851 4292 6241 7772 9133
0194 1900 3001 4313 6389 7813 9147
0596 2048 3035 4655 6506 7830 9167
0701 2262 3181 4716 6635 7851 9294
1060 2278 3184 4900 6830 8107 9649
1068 2306 3232 5104 6857 8177 9756
1260 2405 3398 5112 6859 8290 9898
1313 2420 3479 5326 6893 8448 9999
1470 2425 3595 5399 6957 8451
1525 2509 3660 5487 7187 8580
1541 2544 3904 5558 7398 8632
1618 2611 3981 5587 7403 8821
1671 2649 4072 5649 7485 8835

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:09/12/23

DAY - THANGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 491219
2nd Prize Rs.7000/- 48064
3rd Prize Rs.3500/-
10119 23315 24009 47450 56449
72405 73921 76338 77723 78464
4th Prize Rs.200/-
0019 0815 2124 2439 3189 4896 5052
5286 6331 8142
5th Prize Rs.100/-
0241 1835 2899 3388 3565 3870 4643
5627 8339 8743
6th Prize Rs.50/-
0109 2241 3735 5197 6784 7742 8971
0286 2266 3773 5260 6807 7749 9008
0432 2390 3845 5300 6850 7814 9012
0617 2466 3896 5355 6851 7984 9185
0690 2513 3967 5485 6854 8103 9252
0695 2529 4210 5520 6892 8253 9370
0733 2796 4339 5562 7124 8368 9430
1061 3022 4343 5615 7206 8378 9755
1395 3040 4371 5695 7297 8476 9796
1545 3158 4605 6131 7468 8542 9903
1712 3171 4642 6207 7567 8554
1811 3234 4877 6255 7591 8577
1834 3338 4929 6323 7614 8611
1974 3457 5001 6525 7616 8791
2194 3660 5074 6606 7689 8917

DAY - VAIRAM SERIES Dr No:75
1st Prize Rs.50000/- 795332
2nd Prize Rs.7000/- 19521
3rd Prize Rs.3500/-
05306 20243 20488 25718 32437
40536 47971 56575 67404 89921
4th Prize Rs.200/-
0005 0501 0698 1341 2403 5107 5205
5610 8863 9423
5th Prize Rs.100/-
0265 1093 1458 3715 4690 5366 6981
7462 8183 8273
6th Prize Rs.50/-
0013 1027 2221 3686 5330 6814 8056
0031 1079 2252 3713 5431 6831 8119
0068 1094 2397 3818 5471 7171 8520
0073 1143 2413 3824 5715 7323 8543
0149 1279 2511 3868 6079 7359 8548
0246 1586 2536 3995 6088 7461 8616
0253 1607 2726 4092 6121 7491 8739
0279 1710 2799 4420 6134 7521 8785
0411 1771 2861 4427 6380 7588 8809
0436 1846 2897 4437 6434 7644 9451
0686 1879 3105 4525 6599 7652
0702 1888 3136 4633 6608 7728
0761 1889 3255 4699 6662 7995
0922 2126 3394 4927 6669 8021
1007 2168 3576 5170 6802 8023

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:09/12/23

DAY - NALLANERAM SERIES Dr No:216
1st Prize Rs.50000/- 622747
2nd Prize Rs.7000/- 57073
3rd Prize Rs.3500/-
20152 31502 54965 62286 66782
73866 75357 85751 91342 93487
4th Prize Rs.200/-
1270 2707 3608 4133 4854 4981 5479
7025 8573 8758
5th Prize Rs.100/-
1942 3459 3549 4220 4259 5335 5730
8264 8718 9021
6th Prize Rs.50/-
0142 2216 3935 5580 6644 8208 8972
0512 2223 4074 5600 6653 8382 9036
0562 2355 4137 5650 6870 8429 9116
0670 2469 4490 5793 6895 8452 9261
1037 2972 4503 5839 6903 8456 9429
1473 2989 4575 5871 6914 8469 9536
1548 3080 4618 5928 6990 8541 9541
1668 3415 4628 5986 7003 8550 9718
1693 3477 4680 6098 7115 8552 9875
1738 3705 4683 6116 7332 8643 9938
1748 3740 4824 6173 7577 8652
1803 3807 4985 6191 7788 8764
1820 3828 5184 6255 7804 8886
1864 3881 5242 6373 7942 8927
2205 3887 5359 6378 8185 8939

DAY - MANI SERIES Dr No:75
1st Prize Rs.50000/- 173633
2nd Prize Rs.7000/- 72710
3rd Prize Rs.3500/-
10988 33151 34558 50159 51979
53452 58477 63283 67339 98356
4th Prize Rs.200/-
1406 1503 1924 2229 3491 3567 5423
6183 7662 8952
5th Prize Rs.100/-
0311 4519 4930 4937 5311 5486 5853
6414 7293 7944
6th Prize Rs.50/-
0044 0932 2599 3746 5401 7663 9199
0205 1026 2625 3902 5567 7890 9285
0244 1081 2808 4127 5668 7896 9419
0284 1380 2809 4175 5675 8073 9454
0351 1512 2828 4212 5685 8193 9475
0463 1653 2921 4232 5774 8352 9586
0565 1759 3035 4257 5807 8482 9770
0618 1798 3153 4289 5842 8569 9786
0627 1966 3263 4339 6210 8653 9821
0635 2027 3279 4352 6221 8722 9877
0676 2187 3350 4403 6462 8758
0682 2275 3423 4492 6496 8783
0718 2302 3424 4547 6641 9061
0807 2364 3465 4585 7186 9086
0905 2491 3503 4954 7507 9133

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:09/12/23

DAY - KUMARAN SERIES Dr No:216
1st Prize Rs.50000/- 822546
2nd Prize Rs.7000/- 36921
3rd Prize Rs.3500/-
16102 19087 22348 30348 30624
34981 52820 74880 78151 89244
4th Prize Rs.200/-
0547 1289 3182 3353 4483 5399 5855
6092 6380 9523
5th Prize Rs.100/-
0369 1061 3106 4138 5554 6488 6782
7356 7497 7844
6th Prize Rs.50/-
0128 1237 3523 4413 7026 8003 8825
0163 1248 3740 4648 7056 8083 8846
0195 1447 3864 4773 7146 8102 8990
0207 1483 3898 4987 7169 8183 9030
0370 1530 3902 5375 7216 8262 9224
0462 1710 3904 5527 7258 8319 9412
0530 1767 3923 5663 7285 8321 9463
0588 1811 3935 5827 7349 8369 9607
0605 2005 3944 5830 7478 8554 9616
0627 2191 3972 5873 7586 8560 9728
0911 2284 4051 6170 7612 8759
1109 2445 4105 6311 7797 8779
1145 2686 4106 6568 7859 8795
1160 2819 4139 6627 7866 8808
1229 3354 4195 6717 7885 8814

DAY - VISHNU SERIES Dr No:216
1st Prize Rs.50000/- 943361
2nd Prize Rs.7000/- 56596
3rd Prize Rs.3500/-
21950 32682 41198 41505 45204
53142 59769 64406 76250 99577
4th Prize Rs.200/-
0875 1913 2087 3701 4968 5728 6262
6508 9386 9712
5th Prize Rs.100/-
0454 0983 1561 2582 2748 3516 3996
4557 5750 9068
6th Prize Rs.50/-
0165 1328 2835 5040 5766 7078 8481
0314 1451 3124 5052 5771 7106 8501
0413 1482 3159 5129 5869 7217 8611
0439 1707 3189 5147 5871 7360 8885
0516 1807 3230 5236 6066 7558 8949
0524 1808 3332 5244 6117 7669 9184
0526 1818 3439 5415 6273 7753 9355
0551 1879 3592 5445 6297 7776 9555
0636 2004 3613 5476 6545 7890 9905
0843 2031 3838 5519 6562 7994 9929
0862 2122 3881 5522 6590 7995
0981 2359 4633 5557 6654 8098
1027 2439 4730 5644 6691 8187
1181 2565 4894 5720 6910 8304
1247 2569 4961 5729 6917 8314

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:09/12/23

SWARNALAXMI SERIES Dr No:216
1st Prize Rs.50000/- 952466
2nd Prize Rs.7000/- 85150
3rd Prize Rs.3500/-
17767 28263 28723 39438 41118
52212 63363 74223 85669 96438
4th Prize Rs.200/-
0007 0443 1109 1227 3008 5155 8367
8845 8968 9277
5th Prize Rs.100/-
0499 0693 1143 1502 2151 2781 6358
6651 6866 7587
6th Prize Rs.50/-
0023 1905 2927 4751 6075 7743 8926
0169 2109 2964 4760 6280 7755 9429
0295 2239 3018 4764 6520 7839 9432
0566 2255 3226 4868 6677 7843 9447
0819 2340 3431 4896 6700 7847 9655
1074 2443 3551 5116 6760 8021 9680
1119 2496 3559 5119 6781 8035 9757
1322 2533 3881 5156 6798 8161 9793
1413 2577 3964 5306 7212 8173 9888
1724 2591 3996 5539 7253 8351 9989
1796 2600 3997 5634 7426 8424
1811 2609 4147 5643 7504 8450
1848 2903 4174 5731 7571 8552
1877 2914 4200 5850 7649 8573
1880 2923 4640 5974 7664 8782

DAY - LION SERIES Dr No:75
1st Prize Rs.50000/- 816925
2nd Prize Rs.7000/- 62107
3rd Prize Rs.3500/-
16422 27632 38937 49330 51401
62594 73229 73813 84749 95715
4th Prize Rs.200/-
0636 1721 4738 5625 6022 6494 6589
7538 7858 8333
5th Prize Rs.100/-
0405 2004 2289 2363 4221 4532 5574
5896 7207 9412
6th Prize Rs.50/-
0146 1666 3679 5360 6991 8071 9270
0372 1690 3681 5412 7014 8391 9290
0538 1754 3936 5476 7120 8399 9414
0749 1840 4149 5514 7122 8414 9415
0778 2091 4214 5712 7124 8433 9620
0784 2233 4292 5746 7149 8530 9696
1006 2239 4527 5779 7218 8585 9828
1056 2395 4622 5780 7355 8595 9836
1059 2411 4743 5878 7480 8678 9930
1153 2457 4831 5944 7550 8759 9943
1259 2535 4871 5978 7711 8835
1386 2651 4909 6107 7792 8863
1583 2702 5227 6366 7844 9102
1643 2788 5236 6514 7970 9187
1647 3499 5272 6916 8017 9269

# అంతర్జాతీయ స్థాయిలో సింహాచలం రైల్వేస్టేషన్ అభివృద్ధి

## రైల్వేమంత్రి అశ్వనివైష్ణవ్

### అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

**సింహాచలం డిసెంబర్ 12 ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం శ్రీవరహాలక్ష్మీనృసింహ స్వామి వారి కేంద్రరైల్వేశాఖ మంత్రి అశ్వినివైష్ణవ్ దర్శించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ స్టేషన్‌ని పరిశీలించి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సింహాచలం దేవాలయ సంప్రదాయం ప్రతిబించేలా నిర్మాణానికి రూపకల్పన చేస్తామని చెప్పారు. సింహాచలం దేవాలయ అభివృద్ధి ప్రసాద్ పథకం ద్వారా 54 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన అంశాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారతీయ సంస్కృతి,సంప్రదాయాలకు పెద్ద పీట వేసేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ కృషి చేస్తున్నార న్నారు. ఇందులో భాగంగానే కేదార్‌నాథ్, వారణాసి దేవాలయాలు అభివృద్ధి చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే అభివృద్ధికి 60వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని చెప్పారు. కొత్త ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉత్సాహంగా ముందుకు వచ్చి స్థలాలు కేటాయించడం జరిగిందన్నారు. 106 కోట్ల రూపాయలు నిధులు విడుదలచేశామని చెప్పారు. తొలిసారి సింహాచలంసందర్శించానని స్వామివారి దర్శనం బాగా జరిగిందని అందరికి ధన్యవాదాలు చెప్పారు.



**సింహాద్రినాధుని దర్శించుకున్న ప్రముఖులు**

కేంద్రరైల్వేశాఖ మంత్రి అశ్వని వైష్ణవ్, ఎం.పి జివీల్ నరసింహారావు, భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు,హైకోర్టు న్యాయమూర్తి బి.శ్యామ్ సుందర్,మాజీ మంత్రి కొల్లు రవీంద్ర,మాజీ ఎమ్మెల్సీ మాధవ్ శనివారం స్వామివారిని దర్శించుకున్నారు.



గోల్డ్‌మెడల్స్ సాధించిన విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల ప్రతినిధులు

# 3 గోల్డ్ మెడల్స్ సాధించిన గుత్తి పిఆర్ఆర్ కాలేజ్ విద్యార్థి

**అనంతపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురంజిల్లా గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని పిఆర్ఆర్ ఎంబిఏ కళాశాల విద్యార్థి ఎస్కే యూనివర్సిటీ నిర్వహిస్తున్నటువంటి ఆటల పోటీలలో అనంతపురం ఎస్కేయూ గ్రౌండ్‌లో నిర్వహించిన అథ్లెటిక్ పోటీలలో పిఆర్ఆర్ ఎంబిఏ కళాశాల మొదటి సంవత్సరం చదువుతున్నటువంటి విద్యార్థి జె.జయసాయి సుభాష్ రన్నింగ్‌లో 400 మీటర్స్‌లో ప్రథమస్థానం విజేతగా, 800 మీటర్లలో ప్రథమ స్థానం విజేతగా, అదే విధంగా త్రో డిస్క్‌లో ప్రథమ స్థానం ప్రతిభ కనబర్చడంతో మూడు గోల్డ్ మెడల్స్‌ను సాధించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్నకుమార్ తెలపడం జరిగింది. ఈ సందర్భంగా పిఆర్ఆర్ ఎంబిఏ కళాశాల యాజమాన్యం డాక్టర్ పల్లె కృష్ణ కిషోర్‌రెడ్డి, సింధూర, క్యాంపస్ ఇన్‌చార్జ్ సంపత్‌రెడ్డి, ఎంఆర్ శ్రీకాంత్‌రెడ్డి, గోల్డ్ మెడల్ సాధించినటువంటి విద్యార్థికి అభినందనలు తెలపడం జరిగింది. అదే విధంగా క్రీడా రంగంలో విద్యార్థులను ఉన్నత భవిష్యత్తు కోసం తీర్చి దిద్దుతున్నటువంటి పిటి రవికుమార్‌ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్ఆర్ ఎంబిఏ కళాశాల ప్లేస్‌మెంట్ ప్రతినిధి బాబా ఫక్రుద్దీన్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# దొంగ ఓట్లతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న సిఎం

## ఎన్నికలు సమీపిస్తున్నా ఓటర్ల జాబితా ప్రక్షాళన కొలిక్కి రాకపోవటానికి కారణం వైఎస్సార్సీనే

## టిడిపి సీనియర్ నేత కిమిడి కళావెంకట్రావు ధ్వజం

**అమరావతి, డిసెంబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అర్హత కలిగి ఓట్లను తొలగించేందుకు నియోజకవర్గాలవారీగా టార్గెట్‌లు పెట్టి మరీ తొలగించటం వైకాపా ప్రభుత్వం అప్రజాస్వామిక చర్యలకు నిదర్శనమని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి కిమిడి కళావెంకట్రావు ధ్వజమెత్తారు. ప్రభుత్వ యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చి మరీ ఓట్లు తొలగింపుపై టార్గెట్లు విధించటం దుర్మార్గమన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతో తాడేపల్లి ప్యాలెస్‌లో నిద్రలేని రాత్రులు గడుపుతూ రాజ్యాంగ నిబంధలను తుంగలో తొక్కుతూ పెద్దఎత్తున ఓట్ల జాబితాలో అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ప్రతి నియోజకవర్గంలో టార్గెట్‌లు పెట్టి ప్రతిపక్షాల ఓట్లు తొలగించే కుట్రలకు ప్రభుత్వం తెరతీసిందన్నారు. మరోవైపు పోలింగ్ కేంద్రాల్లో ప్రతిపక్ష ఓటర్లను ఇష్టానుసారంగా మార్చేశారన్నారు. ఏ బూత్‌లో చూసినా బోగస్ ఓట్లే దర్శనమిస్తున్నాయని అన్నారు. ఒకే కుటుంబంలోని ఓట్లు వివిధ పోలింగ్‌కేంద్రాలకు మార్పు చేశారని, ఓటర్ల జాబితాలో పేర్లు తారుమారు చేశారన్నారు. ఫొటోలు ఒకేలా ఉన్నాయంటూ ఓటర్లకు నోటీసులు ఇచ్చి తొలగిస్తున్నారని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో ఇప్పటికీ 8.5 లక్షల అనర్హుల ఓట్లు ఉన్నాయన్నారు. నకిలీ ఓట్లు 4.30లక్షలు, మృతుల ఓట్లు 4.20 లక్షలు ఉన్నాయన్నారు. ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా ప్రక్షాళన చేసేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు పెడుతున్నా, ఫలితం లేకపోవటానికి కారణం వైకాపా పార్టీనే కారణమన్నారు. ప్రజాస్వామ్యానికి



ఆయువు పట్టు అయిన ఓటుహక్కును ప్రజలకు లేకుండాచేస్తున్న వైకాపా ప్రభుత్వ చర్యలను ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలన్నారు. ఎన్నికలకు మూడు నెలలు కూడా లేని సమయంలో కూడా గంపగుత్తగా ఫామ్7 లు నమోదు చేస్తున్నారని అన్నారు. ఇంత పెద్దఎత్తున ఒక రాజ్యాంగ సంస్థను తప్పుదోవ పట్టించటం గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. అధికార పార్టీ నాయకులు తెల్లకాగితంపై పేర్లు రాసేస్తే ఇఒఆర్‌లు,డిఇఒలు ఏవిధంగా ఓట్ల నమోదు చేస్తారు? అని ప్రశ్నించారు..జగన్‌రెడ్డి పులివెందుల లో ఒక్క రోజు నివాసం లేకపోయినా ఆయన ఓటుమాత్రం పులివెందులలోనే ఉండాలి, సామాన్యుల ఓట్లు మాత్రం తొలగించాలా? అని నిలదీశారు. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయటమే అన్నారు.ఎన్నికలు సమీపిస్తున్నతరుణంలో వైకాపానాయకులు అధికారులపై ఒత్తిడి చేసి ఓట్ల అక్రమాలకు పాల్పడటం దుర్మార్గమని పేర్కొన్నారు.ఇప్పటికైనా ఎన్నికల అధికారులు అధికార పార్టీ ప్రలోభాలకు తలొగ్గకుండా చట్టబద్ధంగా వ్యవహరించాలని కళా వెంకట్రావు కోరారు.

## చేతగాని సిఎం రాష్ట్రానికి అవసరమా?: లోకేష్

**అమరావతి, డిసెంబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** యువగళం పర్యటనలో ఉన్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శనివారం రాత్రి ఆసక్తికర పోస్ట్‌చేశారు.వివరాలిలా ఉన్నాయి .తుని నియోజకవర్గం పెరుమాళ్లపూరంలో జగన్ చుట్టారని పేర్కొన్నారు. 90శాతం ఫిష్‌ఆంధ్రా అవుట్‌లెట్లు ఫినిష్ అయ్యాయని,..అధికారంలోకి వచ్చిన వెంటనే 2.30లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామనిచెప్పి అయిదేళ్ల పుణ్యకాలమూ పూర్తయిందన్నారు. నమ్మకద్రోహం, అబద్ధాలు,




సర్కారు ఫిష్ ఆంధ్ర పేరుతో ఏర్పాటు చేసి చేపలదుకాణం ఎదురుగా ఉండి సెల్ఫీ దిగి పంపారు.. పరిశ్రమలు తెచ్చి నిరుద్యోగులకు ఉద్యోలివ్వటం చేతకాని జగన్‌రెడ్డి,.. మత్స్యకారుల పొట్టగొట్టే కార్యక్రమానికి శ్రీకారం వంచనకు ప్యాంటు షర్టు వేస్త జగన్ అంటూ పేర్కొన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని ఇటాంటి చేతగాని సిఎం రాష్ట్రానికి అవసరమా? 'వై ఎపి నీడ్స్ జగన్?!' అంటూ లోకేష్ పోస్ట్‌చేశారు.

# పెళ్లి విందు భోజనం వికటించి మహిళ మృతి

## ఇరవై మందికి అస్వస్థత, ఆరుగురి పరిస్థితి విషమం, నల్లబొడ్లూరు గ్రామ వివాహ విందులో ఘటన



తెప్పల జానకమ్మ(ఫైల్)



ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న బాధితులు

**మందస (శ్రీకాకుళం జిల్లా), డిసెంబర్ 9 ప్రభాతవార్త:** వివాహ విందు భోజనం వికటించి ఓ మహిళ మృతి చెందగా సుమారు ఇరవై మంది అస్వస్థతకు గురి కాగా, మరో ఆరుగురు పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన శ్రీకాకుళం జిల్లా మందస మండలం బాహాడపల్లి పంచాయతీ పరిధిలో నల్లబొడ్లూరు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు, వైద్యులు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మందస మండలం బాహాడపల్లి పంచాయతీ పరిధిలో నల్లబొడ్లూరు గ్రామంలో ఓ వివాహ వేడుక జరిగింది. మధ్యాహ్నం విందు భోజనాలు అనంతరం మిగిలిన ఆహార పదార్థాలు, చికెన్ మరియు వైట్ రైస్‌ను రాత్రి విందు భోజనాలకు ఉపయోగించారు. రాత్రి విందు భోజనంకు నల్లబొడ్లూరు, బేతాళపురం గ్రామస్తులు పలువురు వేడుకలకు హాజరయ్యారు. విందు భోజనం వికటించి సుమారు 20 మంది అస్వస్థతకు గర్వగా ఆరుగురి పరిస్థితి విషమంగా మారడంతో సిహెచ్‌సి హరిపురం, కాశీబుగ్గ సిహెచ్‌సిలో చేరి వైద్యం పొందుతున్నారు. వీరిలో మందస మండలం బేతాళపురం గ్రామానికి చెందిన తెప్పల జానకమ్మ (35) తీవ్ర అస్వస్థతకు గురై హరిపురం సిహెచ్‌సిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రకాష్‌వర్మ ప్రథమ చికిత్స అందించి శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించాలని రిఫర్ చేశారు. మార్గ మధ్యంలో పరిస్థితి విషమించి మృతి చెందింది. మిగిలిన సుమారు 20 మందిలో ఆరుగురికి పరిస్థితి విషమంగా ఉంది. మిగతా వారందరూ కోలుకున్నట్లు వైద్యులు తెలిపారు. ఉత్సాహంగా జరుగుతున్నటువంటి వివాహ వేడుకలో ఈ విధంగా విషాదం చోటు చేసుకోవడంతో గ్రామస్తులు, బంధువులు కన్నీరు మున్నీరయ్యారు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. పెళ్లివిందు వికటించి విందుభోజనం చేసిన వారు అస్వస్థతకు గురికావడం, ఉద్దాన ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. విషయం తెలుసుకున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, ఎంపీపీ డాక్టర్ దానయ్యాయాదవ్ బాధితులను ఓదార్చారు. వైద్య సేవలు సక్రమంగా అందే విధంగా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మందస ఎస్సై సిహెచ్ హరికృష్ణ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మందస పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఈ రాష్ట్రానికి పెద్దదిక్కు మీరే సర్...మీరే కావాలి

### చంద్రబాబుకు ఉద్వేగభరిత లేఖ రాసిన గ్రామీణ మహిళ

**అమరావతి, డిసెంబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** రైతులం బాగా నష్టపోయాం..చాలాఅలసిపోయాం..మీరే ఆదుకోవాలంటూ గ్రామీణ ప్రాంతానికి చెందిన మహిళ టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు లేఖరాసింది. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటనలో ఉన్న చంద్రబాబుకు పర్చూరుమండలం కొమ్మిరినేనివారిపాలెం గ్రామానికి చెందిన మహిళ తన పేరు రాయటం ఇష్టంలేక పేరులేకుండా అందించింది. రాష్ట్రం బాగుండాలన్నా. మాబిడ్డల భవిష్యత్ బాగుండాలన్నా..మీరే కావాలంటూ మహిళ లేఖలో పేర్కొంది. చంద్రబాబుకులేఖ అందిస్తూ ఒకింత ఉద్వేగానికి లోనైంది. లేఖ సారాంశంఇలా ఉంది.దైవం మానుష రూపేణ అంటారు.. మీరే ఆ దేవుడి రూపాన వచ్చారు. ఏదో ఒకటి చేయండి. రైతులు చాలా అలసిపోయారు. ఈ రాష్ట్రం భవిష్యత్ బాగుండాలంటే మీరు గెలవాలి. మా పిల్లల భవిష్యతత్ బాగుండాలి అంటే మీరే గెలవాలి. ఈరాష్ట్రానికి పెద్దదిక్కు మీరే సర్.మీరే కావాలి. మీరు నిండు నూరేళ్ల పూర్తి ఆయుష్షుతో వర్ధిల్లాలి అంటూ మహిళ తన లేఖలో పేర్కొంది.

# దిట్టంతోనే వెంకన్న లడ్డూలు తయారీ

## నాణ్యతలో వైష్ణవబ్రాహ్మణుల నైపుణ్యం

**తిరుమల,డిసెంబరు9 ప్రభాతవార్త:** ఏడుకొండల వెంకటేశ్వరస్వామి పవిత్రత స్వామివారి లడ్డూ ప్రసాదాలను అంతేపవిత్రంగా భావించి పోటులో దిట్టంప్రకారమే తయారుచేస్తున్నామని ఆలయ పోటులో పనిచేస్తున్న వైష్ణవ బ్రాహ్మణులు స్పష్టం చేశారు. తాము కొన్ని తరాలనుంచి పారంపర్యంగా స్వామివారి పోటులో లడ్డూల తయారీ జరుగుతోందన్నారు. లడ్డూ ప్రసాదం తయారీకి దిట్టంప్రకారమే నెయ్యి , శెనగపిండి, పంచదార, ఎండుద్రాక్ష,బాదం అన్ని ముడిసరుకులను వినియోగిస్తున్నామన్నారు. ఇటీవల కొద్దిరోజులుగా శ్రీవారి భక్తులు లడ్డూ ప్రసాదం నాణ్యత కొరవడిందని డయల్ యువర్ ఇవో కార్యక్రమానికి పిర్యాదు చేసిన విషయం విదితమే. దీనిపై టిటిడి పోటు కార్మికులతో కలిసి ఆలయ డిప్యూటీ ఇవో లోకనాథం, పోటు ఏఇవో శ్రీనివాసులతో కలిసి శనివారం సాయంత్రం లడ్డూనాణ్యతపై వైభవోత్సవ మండపంలో మీడియా ప్రతినిధులకు వివరించారు. తిరుమలకు శ్రీవేంకటేశ్వరస్వామి లక్షమంది భక్తులు వస్తుతన్నారని వీరికి అవసరమైన మేరకు రోజువారిగా ఆరులక్షల లడ్డూలు తయారుచేస్తున్నామన్నారు. లడ్డూల తయారీలో రాజీలేని ధోరణితో పనిచేస్తున్నామని వివరించారు. అధికారులుకూడా లడ్డూ నాణ్యతపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారన్నారు. పోటులో వైష్ణవ బ్రాహ్మణులు కొన్ని తరాలుగా లడ్డూ తయారీలో నైపుణ్యం సాధించామని చెప్పారు. లడ్డూ ప్రసాదం నాణ్యత తగ్గేప్రసక్తే లేదని స్పష్టం చేశారు.



# తిరుమల సమాచారం



## అందరికీ మంచి జరగాలని ప్రార్థించాం

### తిరుమలలో బీహార్ మాజీ సిఎం లాలూప్రసాద్ యాదవ్

**తిరుమల,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ప్రజలకు మంచి జరగాలని, దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్‌యాదవ్, ఆయన సతీమణి రబ్రీదేవి, కుమారుడు,బీహార్ డిప్యూటీ సిఎం తేజస్వీ యాదవ్ కుటుంబం శనివారం వేకువజామున తిరుమలకు విచ్చేశారు. స్వామివారి సుప్రభాతసేవలో సాంప్రదాయ దుస్తులు ధరించి, తలనీలాలు మొక్కులు తీర్చున్నారు. తిరుమల బాలాజీ మహిమాన్విత దేవుడని, ఆయన దర్శనంతో మనసు ఆనందంగా ఉందన్నారు. తెల్లవారుజామున స్వామివారి సుప్రభాతసేవ లో పాల్గొన్నారు.టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలోవేదపండితులువేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## వెంకన్న సేవలో విశ్వేశప్రసన్న తీర్థస్వామి

**తిరుమల,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం ఉడిపి ఫెజావర్ మఠంపీఠాధిపతి విశ్వేసప్రసన్న తీర్థస్వామిశిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ శ్రీహరి, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు.

సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బిఆర్ఎస్ హయాంలో వేలకోట్ల అవినీతి

### తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం వివేక్

**తిరుమల,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్ళ బిఆర్ఎస్ ప్రభుత్వం తాగు,సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో భారీగా వేలకోట్ల రూపాయలు అవినీతి చేసిందని, అందుకే రాష్ట్రప్రజలకు తాగు,సాగునీరు ఇబ్బందులు తలెత్తుతున్నాయని కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఆరోపించారు. భారీగా నిధులు ఖర్చుచేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం పనులు మాత్రం పూర్తిచేయలేకపోయిందన్నారు. గత ముఖ్య



మంత్రి కెసిఆర్, రాష్ట్రమంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు నీటి ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతి, అన్యాయానికి కారణమన్నారు. కాళేశ్వరం, మేడిగడ్డ, మిషన్ భగీరథ పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు పక్కదారపట్టించి పనులు గాలికొదిలేశారని ఆరోపించారు. దీనివల్ల తెలంగాణలో రాష్ట్రప్రజలు నేటికీ నీటి ప్రాజెక్టులు నీటిని వినియోగించుకోలేకపోతున్నామని, ప్రజల నిధులు పక్కరాష్ట్రాలకు కెసిఆర్ తరలించారని అన్నారు. తెలంగాణారాష్ట్ర ప్రజలు అందుకే కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించి, పట్టం కట్టారన్నారు. తెలంగాణాలో ప్రజాపాలన సాగిస్తామని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు కలసి సమిష్టిగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మంచిపాలన అందిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. చాలా రోజుల తరూవాత తిరుమలకు వచ్చానని, తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వంఏర్పాటైనందున వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నానని వివేక్‌తెలిపారు. తన సొంత నియోజకవర్గం ప్రజలకు మంచి పాలన అందిస్తానని, వారికి అందుబాటులో ఉంటానని అన్నారు. శనివారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన వివేకానంద తెల్లవారుజామున స్వామివారి సుప్రభాతసేవలో పాల్గొన్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## జ్యుడీషియల్ ప్రివ్యూకు స్విమ్స్ఆస్పత్రి భవనాల పునరుద్ధరణ పనుల టెండర్



**తిరుమల,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతిలో నడుపబడుతున్న శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞానసంస్థ(స్విమ్స్) ఆస్పత్రి భవనాల పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు టెండరు డాక్యుమెంట్లను జ్యుడీషియల్ ప్రివ్యూకు సమర్పించారు. 197కోట్ల రూపాయలు అంచనాతో తిరుపతి స్విమ్స్ ఆస్పత్రి ఆధునీకరణ, అభివృద్ధిపనులు చేపట్టే ప్రాజెక్టుకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలుంటూ ఈనెల 18వతేదీ సాయంత్రం 5గంటలలోపు తెలియజేయాలని కోరారు. తిరుమలకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం, తిరుపతి,చిత్తూరు, నెల్లూరు, కడప,కర్నూలు జిల్లాల పరిసర ప్రాంతాల రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలను అందించడానికి స్విమ్స్ ఆస్పత్రి పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు గతనెలలో టిటిడి పాలకమండలి ఆమోదించిన విషయం విదితమే.

ఈ ప్రాజెక్టుపనులకు సంబంధించి ఏవైనా సలహాలు, అభ్యంతరాలు ఉంటే ఎపి జ్యుడీషియల్‌ప్రివ్యూఅట్‌దిరేట్‌ఆఫ్ జిమెయిల్. కామ్,సిఇటిటిడిటిపిటిఅట్‌దిరేట్‌ఆఫ్ జిమెయిల్. కామ్ మెయిల్‌ద్వారా తెలియజేయాలి. ఇతర వివరాలకు జ్యుడీషియల్‌ప్రివ్యూ. ఎపి. జిఒవి. ఇన్. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల. ఓఆర్‌జి"వెబ్‌సైట్లు సంప్రదించాల్సి ఉంటుందని టిటిడి వెల్లడించింది.

బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను ప్రభావంతో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు, తెలంగాణలోనూ ఆగమాగం చేసి అపార నష్టాలను కలుగచేసింది. అకాల వర్షాలు అటు సామాన్య ప్రజలకు, ఇటు రైతులకు ఊహించని కష్టాలను తీసుకొచ్చింది. తుఫాను ప్రభావంకారణంగా తమిళనాడు,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలన్నీ పూర్తిగా జలమయమయ్యాయి. వర్షాలు ఆలస్యంగా రావడంతో ఈసారి ఖరీఫ్‌సీజన్ కూడా ఆలస్యంగానే మొదలైంది. దాంతో సరిగ్గా పంట చేతికి వచ్చేసమయానికి తుఫాను ముంచుకొచ్చింది. పంట వర్షార్పణం కావడంతో రైతులు విషాదంలో మునిగిపోయారు. ఇక చెన్నైలోని లోతట్టుప్రాంతాలన్నీ పూర్తిగా జలమయయ్యాయి. ఆయా రాష్ట్రాల్లోని ప్రధాన రహదారులన్నీ కాల్వలను తలపించాయి. పలు చోట్ల ఇళ్లలోకి వరద నీరుచేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చెన్నై నగరంతో పాటు, పొరుగున ఉన్న కాంచీపురం, చెంగల్‌పట్టు, తరువళ్లూరు సహా పలుజిల్లాల్లోనూ భారీవర్షం కురిసింది. తెలుగు రాష్ట్రాల్లోని వివిధజిల్లాల్లో ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొని పండించిన పంట ఇంటికొస్తున్న సమయానికి మూలిగే నక్కపై తాడికాయపడ్డ చందంగా ప్రస్తుతం మిచౌంగ్ తుఫాను ప్రభావం అన్నదాతలపై తీవ్రంగా మారిపోతోంది. వరిపంట కోతల దశకు చేరే సమయంలో, మరికొన్ని చోట్ల ఇప్పటికే వరికోతలు పూర్తిచేసి తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు, రహదారులు,ఖాళీస్థలాల్లో ఆరబోసుకున్నారు. వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో ధాన్యాన్ని భద్రపరచుకునే క్రమంలో టార్పాలిన్లు కప్పిఆరబోసిన ధాన్యాన్ని రక్షించుకునే ప్రయత్నం చేసినప్పటికీ తుఫానుతీవ్రతవల్ల అవి నీటిపాలయ్యాయి. కోసిన వరిచేలు పనల మీదఉండగా, మరికొన్ని చోట్లకోతకు సిద్ధంగా ఉన్న చేలు నేలవాలి నీటిపాలయ్యాయి. దీంతో ధాన్యం నాణ్యత దెబ్బతింటోంది.

# తుఫాను బీభత్సం..అపార నష్టం..

**సిహెచ్ వి వి రఘుబాబు**

తమిళనాడు, తెలంగాణతోపాటు, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మిచౌంగ్ తుఫాను బీభత్సం సృష్టించింది. ఈ పెను తుపాను తీరందాటక ముందు, దాటిన తర్వాత అదే రీతిలో విరుచుకుపడింది. లక్షల ఎకరాల పంటలు నాశనమయ్యాయి. వేలకోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లింది. వందలాది గ్రామాలు జలమయం అయ్యాయి. పదుల సంఖ్యలో రోడ్లు తెగిపోయాయి. ప్రతీయేటాది ప్రకృతి వైపరీత్యాలు, గోదావరి వరదల కారణంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో రైతులు తీవ్రంగా నష్టపోవడం పరిపాటిగా మారింది. దీనికి తోడు మరోపక్క వర్షాభావ పరిస్థితులు రైతులకు తీరని ఆర్థిక సమస్యలను కలుగచేస్తున్నాయి. వాస్తవానికి వానాకాలం సీజన్ (ఖరీఫ్) ప్రారంభంలో సరైన వర్షాలు లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడి పంటలను కాపాడుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా మెట్ట, ఏజెన్సీప్రాంతాల్లో కాల్వలు, చెరువులు, కుంటల పరిధిలో ఆయిల్ ఇంజిన్లు, ట్యాంకులు, పైపుల ద్వారా పొలాలకు నీరు పెట్టుకునేందుకు తీవ్ర వ్యయ ప్రయాసలకు గురయ్యారు. తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో చిత్తూరు నుండి శ్రీకాకుళం వరకూ దాదాపు అన్నిజిల్లాల్లో దీని ప్రభావం చూపింది. నవంబరు నెలాఖరుకే తిరుపతి, ఎస్పీఎస్సార్ నెల్లూరు జిల్లాల పరిధిలో వర్షాలు మొదలయ్యాయి. తిరుమలలోని డ్యాములన్నీ నిండిపోయాయి. నెల్లూరు జిల్లావ్యాప్తంగా రాకపోకలు స్తంభించిపోయాయి. రైలు, రోడ్డు మార్గాలకు ఆటంకం ఏర్పడింది. రేణిగుంట విమానాశ్రయంలో సర్వీసులన్నీ నిలిపివేశారు. దక్షిణ మధ్య రైల్వే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మీదుగా వెళ్లే 142 రైళ్లను రద్దు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా తుపాను ఈదురు గాలులకు వేలాది చెట్లు నేలకొరిగాయి. వందల సంఖ్యలో విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. అనేక జిల్లాల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు బాధితులను రక్షించడంతో పాటు, రోడ్లకు అడ్డంగా పడిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించాయి. భారీవర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లడంతో పలు చోట్ల రోడ్లు దెబ్బతిన్నాయి. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రాష్ట్రంలో 60 చోట్ల రోడ్లు కోతకు గురయ్యాయి. 90 చోట్ల రోడ్లపై నుండి వరదనీరు ప్రవహించడంతో రాళ్లు లేచిపోయాయి. మొత్తంగా 3వేల కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనా. రాష్ట్రవ్యాప్తంగా ఒక్క రైతాంగానికి 7,100 కోట్ల రూపాయల మేర పంటనష్టం వాటిల్లింది. ఈ సారి వరిసాగు చేసిన పంటలో కేవలం 20 శాతం మాత్రమే ఒడ్డుకు చేరింది. మిగిలిన 80శాతం దాదాపు తుపానుకు దెబ్బతింది. వరి, పత్తి, పొగాకు, వేరుశెనగ తదితర పంటలకు



పూర్తిగా నష్టం వాటిల్లింది. ఖరీఫ్ పంట చేతికొచ్చే సమయంలో తుపాను కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. నవంబరు నెలాఖరుకే హెచ్చరికలు చేసినప్పటికీ కొన్నిచోట్ల ఆశించినంత వేగంగా ధాన్యం సేకరణ ప్రక్రియ జరగలేదు. దీంతో రైతుల పంట తడిసిముద్దయింది. ఈదురు గాలుల కారణంగా చేలల్లో ఉన్న పంటలు నేలకొరిగి నీట మునిగింది. కోసిన పంట ధాన్యం రాశుల్లో ఉండగా, వర్షపు నీటికి తడిసిముద్దయింది. బస్తాల్లో నిల్వ ఉంచిన ధాన్యం కూడా కొన్ని చోట్ల వరదల్లో చిక్కుకుంది. పొగాకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో భారీ వర్షాలకు పొగాకు పంట దెబ్బతింది. విపత్తులకు పొగాకు పంట దెబ్బతిన్నా బీమా, ఇన్‌పుట్ సబ్సిడీలేవీ వీరికి అందడం లేదు. పొగాకు సాగు, కొనుగోలు, ఎగుమతులన్నీ కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో జరుగుతున్నా రైతులకు సహాయం అందించడం లేదు. పొగాకును పంటల బీమాలో చేర్చకపోవడంతో ఈ పరిస్థితి ఎదురవుతోంది. మరోపక్క ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వరద సహాయక చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షించి పలు చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా కడపలో నేలకూలిన చెట్లు తొలగిస్తూ మృత్యువాత పడిన కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉండటంతో పాటు, 30 లక్షల రూపాయల సహాయాన్ని అందిస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ఇళ్లుకూలిన వారికి 10వేల రూపాయలు, వరదల్లో చిక్కుకున్న వారికి 2,500 రూపాయల చొప్పున తక్షణసహాయం అందిస్తున్నారు. పంట నష్ట అంచనాలు పూర్తిస్థాయిలో వచ్చిన తదుపరి రైతులకు పరిహారాన్ని అందించాలని అధికారులకు సీఎం జగన్ ఆదేశించారు. ఇక తుపాను ప్రభావంతో తెలంగాణలో కురిసిన భారీ వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా 5.10 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు నీటమునిగి అన్నదాతలకు అపార నష్టం వాటిల్లింది. పంట కోతల సమయంలో వర్షాల కారణంగా కష్టమంతా నేలపాలైంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 43 శాతం వరికోతలు పూర్తయ్యాయి. మిగిలిన 52శాతం ఈనెల రెండో వారంలోగా పూర్తి కావాల్సి ఉంది. ఈలోపే వర్షాలు కురవడంతో కోతలు నిలిచి పోయాయి. మిర్చికాయలు, పత్తి రాలిపోయాయి. మొక్కజొన్న చేలు నేలవాలాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అశ్వాపురం మండలం భీమవరంలో 20 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. ఇంకో జిల్లాలో ఇల్లు కూలి భార్యాభర్తలు ఇరువులు ప్రాణాలు కోల్పోయారు. పలు కుంటలు, చెరువులు, కాల్వలకు గండ్లు పడ్డాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వర్షాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా అతాలకుతలమైంది. ఈ జిల్లాలో దాదాపు 1.25 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. జిల్లాలోని తల్లాడ, సత్తుపల్లి, నేలకండపల్లి, కూసుమంచి, వైరా, ఏన్కూరు, జూలూరుపాడు, పెనుబల్లి, వెల్పూరు, దమ్మపేట్, అశ్వారావుపేట్, ఇల్లెందు, టేకులపల్లి, కొత్తగకూడెం, వైరా ప్రాంతాల్లో వరి, పత్తి, మిర్చి పంటలు దెబ్బతిన్నాయి. తెలంగాణలోని కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రధానంగా వరి, పత్తి, మిరప పంటలపై తుపాను ప్రభావం తీవ్రంగా కనపడుతుంది. ఇప్పటికే బూర్గంపాడు, చర్ల, దుమ్ముగూడెం, అశ్వాపురం, మణుగూరు, పినపాక, దమ్మపేట్, అశ్వారావుపేట్ తదితర మండలాల్లో కొన్ని చోట్ల కోతలు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో కోసిన వరి పనలు వర్షానికి తడిసిపోవడం, మునిగిపోవడం వల్ల ధాన్యం రంగు మారుతోంది. ఇంకా కోయని పొలాల్లో గింజలు రాలిపోతున్నాయి. ఈదురు గాలుల ప్రాభావం వల్ల పైరు నేలవాలి వరద నీటిలో కొట్టుకుపోయాయి. వరంగల్ జిల్లాలోని 12 మండలాల్లో ములుగు జిల్లాలో నాలుగు, భూపాలపల్లి జిల్లాలో మూడు, నఆసిఫాబాద్ జిల్లాలో నాలుగు, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో ఆరేసి మండలాల్లో వరి చేలు నేలవాలగా, పత్తి, మిర్చి, మొక్కజొన్న, కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. చాలా ప్రాంతాల్లో కోసి ఉన్న వరి పైరుతో పాటు, కల్లాల్లో ఉన్నధాన్యం తడిసిపోయింది. కొన్ని చోట్ల వరద నీటిలో ధాన్యం కొట్టుకుపోయింది. ప్రస్తుతం అధికారులు పంట నష్టాలను అంచనా వేసే పనిలో నిమగ్నమయ్యారు. ప్రాథామిక అంచనాల ప్రకారం ఖమ్మం జిల్లాలో 54వేల మంది రైతులకు చెందిన 95వేల ఎకరాల్లో పలు పంటలకు నష్టం వాటిల్లింది. ప్రధానంగా 59,690 ఎకరాల్లో వరి, 17,257 ఎకరాల్లో పత్తి, 17,500 ఎకరాల్లో మిర్చి, 5,400 ఎకరాల్లో మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. కొత్తగూడెం జిల్లాలో 7,560 మంది రైతులకు చెందిన 14,500 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లగా, ఇందులో వరి 9,210 ఎకరాల్లో, మిర్చి 2,500 ఎకరాల్లో, వేరుశెనగ 1,700 ఎకరాల్లో, మొక్కజొన్న 1,200 ఎకరాలు, పత్తి 400 ఎకరాల్లో దెబ్బతిన్నాయి. మహబూబాబాద్ జిల్లాలో 24,800 ఎకరాల్లో, వరంగల్ జిల్లాలో 21,400 ఎకరాల్లో, హన్మకొండ జిల్లాలో 20 వేల ఎకరాల్లో, ములుగు జిల్లాలో 19,570 ఎకరాల్లో, భూపాలపల్లి జిల్లాలో 19,540 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో తుపాను కారణంగా నష్టపోయిన సామాన్య ప్రజానీకంతో పాటు, రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలపై ఎంతైనా ఉంది. ●

# ఈశాన్య ఉషస్సు!

మిజోరం

**ఎ.వి.వి ప్రసాద్**

దేశ ప్రజలు అంతగా పట్టించుకోని ఒక చిన్న రాష్ట్రం మిజోరం. ఈశాన్య ప్రాంతంలో ఉన్న ఈరాష్ట్రం 'బరువు' కూడా చాలా తక్కువ. జనాభాఇంకా లక్షలలోనే. అయితే తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓఅద్భుత ప్రయోగం చేసింది. అందుకే ఇప్పుడు అందరి దృష్టిని ఎక్కువగా ఆకర్షిస్తోంది. దేశంలో కేరళ తర్వాత అత్యధిక అక్షరాస్యత (9శాతం) ఉన్నది కూడా ఈ రాష్ట్రంలోనే. అందుకే కాబోలు అంతచక్కని ప్రయోగం చేయగలిగిందని చెప్పాలి. మిజో తెగవారు అధికంగా ఉండడంతో రాష్ట్రంపేరు కూడా దానికి తగినట్లే ఏర్పడింది. అయితే ఇక్కడి రాజకీయ పార్టీలు కూడా ఆ 'మిజో'పదాన్ని ఆధారం చేసుకునే ఏర్పడడం గమనించవలసిన అంశం. తాజాగా జరిగిన ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీ అయిన 'జోరం పీపుల్స్ మూమెంట్' (జడ్‌పిఎం) సంచలన విజయం సాధించడంతో దేశ ప్రజలందరి దృష్టి ఒక్కసారిగా ఈ రాష్ట్రంపై పడింది. అధికార మిజోనేషనల్ ఫ్రంట్ (ఎంఎన్‌ఎఫ్)ను ఢీకొనడమంటే సామాన్య విషయం కాదు. గతంలో పాతుకుపోయిన కాంగ్రెస్ ప్రభుత్వాలను పక్కకునెట్టి ఎంఎన్‌ఎఫ్ అధికారంలోకి వస్తే, ఇప్పుడు దానిని పడగొట్టి జడ్‌పిఎం అధికారాన్ని కైవసం చేసుకొంది. మొత్తం 40సీట్లు ఉండగా, అధికార ఎంఎన్‌ఎఫ్‌కు 10 సీట్లు మాత్రమే వచ్చాయి. 27సీట్లతో జడ్‌పిఎం ఊహించని విధంగా అధికారంలోకి వచ్చింది. ఆ పార్టీ అధినేత అయిన లాల్దుహోమా గత శుక్రవారం (8, డిసెంబర్) ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయడంతో రాష్ట్రంలో కొత్త చరిత్రకు నాంది పలికినట్లయింది. ఈ ఎన్నికల్లో బిజెపికి రెండు, కాంగ్రెస్‌కు ఒక్క సీటు మాత్రమే రావడంతో మిజోలు జాతీయపార్టీలను ఇక ఎంత మాత్రం పట్టించుకోరనే విషయం స్పష్టమవుతుంది. ఈ ఎన్నికల్లో అధికారం ఎంఎన్‌ఎఫ్‌కు దారుణ పరాజయం ఎదురైంది. ఆపార్టీ అధినేత అయిన జోరాంతుంగకూడా ఓటమి పాలయ్యారు. ఎన్నికల్లో పోటీ చేసిన 11మంది మంత్రుల్లో ఏకంగా 9మంది పరాజయం పాలయ్యారంటే ప్రభుత్వ వ్యతిరేక పవనాలు ఎంతగా వీచాయో తెలుస్తుంది. బిజెపి 23 సీట్లలో తమ అభ్యర్థులను బరిలోకి దింపగా కేవలం రెండు సీట్లలో మాత్రమే బొటాబొటి మెజారిటీతో విజయం సాధించగలిగింది. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్‌ఎఫ్‌కు 26, జడ్‌పిఎంకు 8సీట్లు రాగా ఆ ఫలితాలు ఇప్పుడు తిరగబడ్డాయి. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి ఒక్క స్థానంలో మాత్రం గెలుపొందగా, ఆ పార్టీలు ఈసారి గతంకంటె వెనుకబడ్డాయి. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీకి 1982లో సెక్యూరిటీగార్డుగా ఉన్నా లాల్దుహోమా ఆరేళ్ల క్రితం స్థాపించిన రాజకీయ పార్టీ ఈ ఎన్నికల్లో ఇంతటి ఘన విజయం సాధించడం వెనుక అనేక కారణాలు కనిపిస్తాయి. 1984లో కాంగ్రెస్‌పార్టీ నుంచి ఎంపిగాను, 2018లో ఎమ్మెల్యేగాను గెలు పొందిన లాల్దుహోమా ఫిరాయింపుల చట్టం కింద గతంలో అనర్హతవేటుకు కూడా గురయ్యారు. జోరం నేషనలిస్టుపార్టీనిస్థాపించిన ఆయన తర్వాత పలు ప్రాంతీయ పార్టీల కూటమిగా ఉన్న జడ్‌పిఎంలో చేర్చారు. దాని నుంచే ఇప్పుడు ఎన్నికై అగ్రాసనం అధిష్టించారు. నిజానికి జడ్‌పిఎం గతఎన్నికల్లోనే ఎంఎన్‌ఎఫ్ గట్టిపోటీ ఇచ్చినా, 8 సీట్లకంటె సాధించలేకపోయింది. అయితే ఈసారి మాత్రం గురి తప్పకుండా అధికారంలోకి రాగలిగింది. రాజధాని అయిజ్వాల్ ప్రాంతంలో 10 అసెంబ్లీ సీట్లు ఉండగా, అన్నిటిలోను జడ్‌పిఎం విజయం సాధించడం గమనించవలసిన మరో అంశం. మిజోరం అంటే ఎంఎన్‌ఎఫ్ అనే స్థాయికిఎదిగినా, ఆపార్టీ ఈసారి ఊహించని విధంగా దెబ్బతినడానికి మణిపూర్ విషయంలో వ్యవహరించిన విధానమే కారణమై ఉండొచ్చని భావిస్తున్నారు. బిజెపి నాయకత్వంలోని ఈశాన్య ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌ఇడిఎ)లో ఎంఎన్‌ఎఫ్ భాగస్వామిగా ఉంది. మణిపూర్ విషయంలో బిజెపివైఖరిని ప్రజలందరు వ్యతిరేకిస్తుండడం వల్లనే, ఆ కూటమిలో భాగస్వామిఅయిన ఎంఎన్‌ఎఫ్‌ను కూడా ప్రజలు వ్యతిరేకించి ఉంటారని విశ్లేషకులు భావిస్తున్నారు. పొరుగునున్న మణిపూర్‌లో కుకీలపై దాడులను అడ్డుకోవడంలో బిజెపి విఫలమైందనే ఆరోపణలు ఉన్నాయి. బహుశాఅందుకే బిజెపికి గత ఎన్నికల కంటె మూడు సీట్లు తక్కువ వచ్చిఉంటాయి. ఎన్‌ఇడిఎలో ఎంఎన్‌ఎఫ్ భాగస్వామిగాఉన్నా, ఎన్నికల ప్రచారం కోసం ప్రధాని మోడీ రాష్ట్రానికి వచ్చినప్పుడు జొరంతుంగ ఆయనకు దూరంగానే ఉన్నారు. ప్రధాని మోడీతో జొరంతుంగకు వ్యక్తిగత సంబంధాలు దెబ్బతినడం వల్లనే ఆయన అలా వ్యవహరించి ఉంటారని అంతా భావించారు. అవినీతి ఆరోపణలుకూడా జొరంతుంగపై అధికంగానే వచ్చాయి. బిజెపి, కాంగ్రెస్, ఎంఎన్‌ఎఫ్‌లను అందుకే ప్రజలు తిరస్కరిస్తూ జడ్‌పిఎంను అందలం ఎక్కించారు. ఇలారాష్ట్రంలో కాంగ్రెస్, ఎంఎన్‌ఎఫ్ కాకుండా మరోపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడం కూడా ఇదే మొదటిసారి. గతంలో పలుమార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైనా, ఈసారి మాత్రం ముఖ్యమంత్రి సీటు లక్ష్యంగా లాల్దుహోమా కృషి చేసినట్లుకనిపిస్తుంది. ఎగ్జిట్‌పోల్స్‌లో ఎక్కువగా హంగ్ రావచ్చనే అభిప్రాయమే వినిపించింది. ఢిల్లీ పెత్తనం లేకుండా, పూర్తి స్వతంత్ర ప్రతిపత్తితో పాలనసాగిస్తామనీ, ఎన్‌డిఎ, 'ఇండియా' కూటమిలో చేరబోమనీ స్పష్టంగా ప్రకటించిన లాల్దుహోమా అవినీతిరహిత పాలన అందిస్తామంటూ ఎన్నికల ప్రచారంలో పేర్కొన్నారు. అక్షరాస్యతలోముందంజవేసినా, పారిశ్రామికంగా వెనుకబడిన ఈ రాష్ట్రాన్ని ఆయన ఏవిధంగా ముందుకుతీసుకువెళ్తారో చూడాలి. భారీమెజారిటీతో అధికారంలోకి వచ్చారు గనుక, లాల్దుహోమా స్వతంత్రంగా వ్యవహరిస్తారనే భావించాలి. రైతులకు మద్దతుధర, యువతకు ఉపాధి నినాదాలతో ఆయన ఈ మెజారిటీని సాధించగలిగారు. దీనిని నిలబెట్టుకొనడానికి తీసుకొనే చర్యలపైనే జడ్‌పిఎం, మిజోరం భవిష్యత్తు ఆధారపడి ఉంటాయి. ●



లాల్దుహోమా

# అధ్యక్షపదవిపైనే అలియేవ్ ఫోకస్!

అజర్‌బైజాన్

**గన్ని మోహన్**

సరిహద్దు ఉద్రిక్తతలు, దురాక్రమణలు, హద్దుల పరిరక్షణకోసం పోట్లాటలు యుద్ధాలు కేవలం భారత్‌కే కాదు ఇతర ప్రపంచదేశాల్లోకూడా కొనసాగుతున్నాయి. భారత్‌పరంగా అటు చైనా, ఇటు పాకిస్థాన్‌లతో అప్రమత్తంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఇపుడు రెండు యూరేసియా దేశాల్లో కూడా ఈ సరిహద్దు యుద్ధం కొనసాగుతోంది. నాగార్నోకారబాక్ ప్రాంతం తమదంటే తమదంటూ రెండు దేశాలు పోట్లాడుకుంటున్నాయి. ఒకటి అర్మేనియా అయితే మరోటి అజర్‌బైజాన్. ఈ హద్దుల తగాదాలకు స్వస్తిపలకాలని శాంతిఒప్పం దానికి రెండు దేశాలు ముందుకురావడం ఎంతో సంతోషించదగిన అంశం. అయితే ఈ వేడిలోనే తన అధ్యక్ష పదవిని కాపాడుకునేందుకు అజర్‌బైజాన్ అధ్యక్షుడు ముందస్తు ఎన్నికలను ప్రకటించారు. దేశ అధ్యక్షుడు ఇల్‌హామ్ ఆలియేవ్ దేశ అధ్యక్ష ఎన్నికల ను వచ్చే ఏడాది ఫిబ్రవరి 7వ తేదీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశ కేంద్ర ఎన్నికల కమిషన్‌ను ఆదేశించారు. యూరోప్ దేశంగా ఉన్న రష్యా అధ్యక్షుడు ముచ్చటగా ఐదోసారి అధ్యక్ష పదవి కోసం వచ్చే మార్చి 17న అధ్యక్ష ఎన్నికలు నిర్వహించాలని ఆదేశిస్తే మరో యూరోప్ దేశం అయిన అజర్‌బైజాన్ మరింత ముందుగానే ఎన్నికలకు వస్తోంది. అధ్యక్ష కార్యాలయం వెబ్‌సైట్‌లో కూడా ఈ ఉత్తర్వులు ప్రచురితం అయ్యాయి. అయితే ఎందుకు ముందస్తు ఓట్లకు పిలుపు ఇచ్చారన్నది మాత్రం క్లారిటీ లేదు. వాస్తవానికి 2025లో ఎన్నికలు జరగాల్సి ఉండగా ముందుగానే ఎన్నికలు నిర్వహించడం వల్ల తనకు ప్రయోజనాలు అధికం అని భావిస్తున్న ఆలియేవ్ శాంతి ఒప్పందం బాటలే తనకు మేలుచేస్తాయని భావిస్తున్నారు. నాగార్నోకారబాక్ ప్రాంతంలో కారబాక్ ప్రాంతాన్ని అజర్‌బైజాన్ పూర్తిగా అదుపులోకి తీసుకున్న తర్వాత తన పట్టు, పరపతి మరింత పెరిగిందని ఆలియేవ్ భావిస్తున్నారు. నవంబరులోనే ఆలియేవ్ ఖాన్‌కెండి ప్రాంతంలో జరిగిన మిలిటరీ పేరేడ్‌నుద్దేశించి కారబాక్‌ను స్వాధీనంచేసుకున్న అంశాన్ని ప్రస్తావించారు. అజర్‌బైజానీ ప్రజల సత్తా, స్వాతంత్ర్యస్ఫూర్తి ఏమిటన్నది తెలిసిందని ప్రకటించారు. వారసత్వానికి నాగార్నో కారబాక్‌గా పిలుచుకుంటున్న ఈప్రాంతం ఇపుడు ఖాన్‌ఖెండి రాజధానిగా కొనసాగుతోంది. అలాగే ఆర్మే నియన్లు ఈ ప్రాంతాన్ని స్టెపన్‌కెర్ట్ అని పిలుస్తారు. 1994లో ఆర్మేనియన్ల అధీనంలోకి వచ్చింది. అయితే అజర్‌బైజాన్ మళ్లీ పోరాడి ఆరువారాల యుద్ధంతో 2020లోనే ఈప్రాంతాన్ని మళ్లీ స్వాధీనంచేసుకుంది. ఈరెండుదేశాలమధ్య శాంతి నెలకొల్పేందుకు రష్యా ఒకదశలో దౌత్యం నెరపింది. రష్యా శాంతిపరిరక్షక దళాలు రంగంలోకి దిగి ఆర్మేనియాకువెళ్లే రోడ్డు మార్గాన్ని స్వేచ్ఛగా రాకపోకలు సాగించేందుకు ఏర్పాట్లు చేయాలని భావించింది. అయితే అజర్‌బైజాన్‌మాత్రం ఈ రోడ్డును స్తంభింపచేస్తోంది. దీనితో ఆర్మేనియన్ ప్రాంతానికి మందులు, ఆహారం సరఫరా లేక తీవ్ర కొరతలు ఎదుర్కొన్నాయి. సుమారుగా లక్షకుపైగా ఆర్మేనియన్లు ఈప్రాంతం నుంచి వీడి వెళ్లాల్సివచ్చింది. ఈ ప్రాంతం ఏడాదిగా మారి తిరిగి అజర్‌బైజాన్ అదుపులోకి వచ్చింది. ఈ క్రమంలోనే అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఎన్నికలను ప్రకటించడం వెనుక ఎన్నికలపై రష్యా ప్రభావం ఉండకూడదన్న లక్ష్యంతోనే అలా ప్రకటించినట్లు తెలుస్తోంది. కారబాక్‌ను స్వాధీనం చేసుకోవడం వల్ల అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఆలియేవ్‌కు విజయం సులువవుతుందని పరిశీలకుల అంచనా. ఆయనకు ప్రజల నుంచి మద్దతుకూడా పెరుగుతుందని అంచనాలు వేస్తున్నారు. అయితే దేశంలోని విపక్షాలు మాత్రం ఈ ఎన్నికల్లో రిగ్గింగ్ భారీగా జరుగుతుందని ఆరోపిస్తున్నాయి. విపక్ష పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ అజర్‌బైజాన్ నాయకుడు ఆరి కెరిమ్లి మాట్లాడుతూ ముందస్తు ఎన్నికలకు వెళ్లడం వెనుక పదవీగండం భయాలవల్లనేనని పేర్కొన్నారు. రాజకీయంగా స్థిరత్వం ఉండకపోవచ్చన్న ఆందోళనతోనే ముందస్తు ఎన్నికలను ప్రకటించారని, ఎందుకోసం ప్రకటించారో కూడా స్పష్టం చేయలేని స్థితిలో ఆలియేవ్ కొట్టుమిట్టాడుతున్నారని ఎద్దేవా చేసారు. ప్రస్తుత అణచివేత వాతావరణంలో కూడా రాజకీయంగా ఓటమి భయాలు వెంటాడుతున్నాయని అదే ప్రభుత్వ పతనానికి పునాదులు అవుతాయని ఆయన ఘాటుగా విమర్శలు చేసారు. ఏదిఎలా ఉన్నా కారబాక్ ప్రాంతం, కాకసస్ ప్రాంతం మొత్తం తమ అదుపులోకి తీసుకోవడం ద్వారా వచ్చిన విజయంతో తనకు పెరిగిన ప్రతిష్టను సొమ్ము చేసుకునేందుకే అజర్‌బైజాన్ అధ్యక్షపదవికి ముందస్తు ఎన్నికలు ప్రకటించారన్నది నిర్వివాదాంశం. అందులోను ఆదేశ ఎన్నికలపై రష్యా ప్రభావం ఉండకూడదన్న ప్రధాన లక్ష్యం కూడా ఒకటి ఉంది. దశాబ్దాల తరబడి నాగార్నో కారబాక్ ప్రాంతం కోసం ఆర్మేనియా, అజర్‌బైజాన్ దేశాలు సరిహద్దు పోరాటాలు కొనసాగిస్తూనే ఉన్నాయి. ఏకకాలంలో సరిహద్దుపై దాడిచేసి కారబాక్ ప్రాంతాన్ని దక్కించుకున్నా అప్రమత్తం అయిన అజర్‌బైజాన్ మరోసారి దాడికి దిగి మొత్తం ప్రాంతం స్వాధీనంలోకి తెచ్చుకుంది. దీనితో అధ్యక్షుడు అలియేవ్ ప్రతిష్ట మరింతగా పెరిగింది. ఈక్రమంలోనే అలియేవ్ మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యేందుకు ఇదే అదను అని భావించి ముందస్తు ఎన్నికలకు వెళ్లారు. అంతేకాకుండా శాంతి ఒప్పందానికి చొరవచూపించడం, ఇరుదేశాలనుంచి యుద్ధఖైదీలను పరస్పరం బదలీచేసుకోవడం వంటి పరిణామాలు తన ప్రతిష్టను పెంచుతాయనే ఆలియేవ్ భావన. ఏది ఏమైనా ఫిబ్రవరి మాసాంతానికి ఈ యూరేసియా దేశంలో అధ్యక్షుడు ఎవరవుతారన్నది ప్రజలే నిర్ణయిస్తారు. ●



ఇల్‌హామ్ ఆలియేవ్

# మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

**ఎన్ సీతారామయ్య**

ప్రతి వ్యక్తికి జన్మతః కొన్ని హక్కులు సహజంగా ప్రాప్తిస్తాయి. వీటిని కాలరాసే హక్కు ఎవరికీ లేదు ప్రతి ఒక్కరికి రంగు, జాతి, కుల, మత, దేశ, ప్రాంత, భాష, లింగభేదం లేకుండా స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా, ఇతరులకు ఇబ్బంది లేకుండా జీవించే హక్కులు ఉన్నాయి. ఇవే మానవ హక్కులు ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులకు ఉద్దేశించబడినవి. ప్రపంచంలో పౌర,రాజకీయ హక్కులకు సంబంధించి అంతర్జాతీయ ఒడంబడికల అవగాహన పెంచడానికిప్రతి సంవత్సరం డిసెంబర్ 10న'అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నాం. 1948సంవత్సరంలో మానవ హక్కుల సార్వత్రిక తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఆమోదించిన రోజుకు గుర్తుగా 'అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని అన్ని దేశాలను, సంస్థలను ఆహ్వానించి జనరల్ అసెంబ్లీ 423(ఐ) తీర్మానం అమోదించింది. అప్పటి నుండి అన్ని దేశాలు డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవం పాటించడం ఆనవాయితీగా మారింది. మానవ హక్కులు అనేవి మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు సంబంధించినవి. మానవ హక్కులు అనేవి సార్వత్రిక, సమసమాజ శైలికి చెందినవి. అటువంటి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. ప్రభుత్వాలలో నిరంకుశ ధోరణులు ఉన్నప్పుడే ఈ ఉద్యమాలు ప్రారంభమవుతాయి. మనదేశంలో మానవ హక్కుల పరిరక్షణచట్టం 1993లో ఆమోదించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నాటి ప్రధాని పి.వి. నరసింహారావు 1993అక్టోబర్ 12న మానవ హక్కుల కమిషనను ఏర్పాటు చేశారు. అసమానతలు తగ్గించి ప్రజలంతా సకల మానవ హక్కులతో సకలంగా సమానత్వంతో జీవించడమే మానవ హక్కుల దినోత్సవం. సాంఘిక సంస్కృతిక రాజకీయ హక్కులతోపాటు సురక్షితంగా ఆరోగ్యపరమైన వాతావరణంలో జీవించడానికి అన్ని ఏర్పాటు చేయాలని ఐరాస ప్రపంచ దేశాలకు సూచిస్తుంది. 2023 సంవత్సరం థీమ్ 'అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం' యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ ఆమోదం, ప్రకటనకు గుర్తుగా ఈ తేదీని ఎంచుకున్నారు. భారత రాజ్యాంగంలో రూపొందిన ప్రాథమిక హక్కులు కాపాడితే అదే నిజమైన మానవహక్కుల పరిరరక్షణ భావించవచ్చు. యూనివర్సరల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ అనేది ప్రపంచంలోని అన్ని ప్రాంతాల నుండి విభిన్న చట్టపరమైన, సాంస్కతిక నేపథ్యాలు కలిగిన ప్రతినిధులచే రూపొందించబడమేకాకుండా మొట్టమొదటిసారిగాప్రాథమిక మానవ హక్కులను విశ్వవ్యాప్తంగా రక్షించబడాలని నిర్ణయించింది. జనరల్ అసెంబ్లీ డిక్లరేషన్ ఆమోదించినప్పుడు 48 దేశాలు అనుకూలంగా, ఎనిమిది గైర్హాజరుతో ఇది అన్ని దేశాల ప్రపజలు సాధించడానికి వీలైన సాధారణ ప్రమాణంగా ప్రకటించబడింది. రాజకీయ, పౌర, ఆర్థిక, సామాజిక, సాంస్కృతి హక్కుల విస్తృతశ్రేణితో కూడిన డిక్లరేషన్ డాక్యుమెంట్ కానప్పటికీ ఇది 60కంటే ఎక్కువ మానవ హక్కుల సాధనాలను ప్రేరేపించింది. ఈ మానవ హక్కులు 30ఆర్టికల్స్‌గా పొందుపరచబడ్డాయి. ఆర్టికల్స్ 1-2గౌరవం, స్వేచ్ఛ, సమానత్వం, ప్రాథమిక భావనల హక్కుల గురించి, ఆర్టికల్స్ 6-11 మానవహక్కుల ప్రాథమిక చట్టబద్ధతను ఉల్లంఘించినప్పుడు వారి రక్షణ కోసం ఉదహరించబడిన నిర్దిష్ట పరిష్కారాల గురించి, ఆర్టికల్స్ 12-17 ప్రతిదేశం లోపల కదలిక, నివాస స్వేచ్ఛ, ఆస్తి హక్కు, జాతీయత హక్కుతో సహా సంఘంపట్ల వ్యక్తిహక్కుల గురించి, ఆర్టికల్స్ 18-21 రాజ్యాంగ పరమైన స్వేచ్ఛలు అని పిలువబడే ఆలోచనా స్వేచ్ఛ, అభిప్రాయ వ్యక్తీకరణ, మతం, వ్యక్తి శాంతియుత సహవాసం, సమాచారాన్ని స్వీకరించడం, అందించడం వంటితోపాటు ఆధ్యాత్మిక, ప్రజా రాజకీయ స్వేచ్ఛ, ఏదైనా మీడియా ద్వారా ఆలోచనలు పంచుకునే హక్కుల గురించి, ఆర్టికల్ 22-27 ఆరోగ్య సంరక్షణతో సహా వ్యక్తి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులను మంజూరు చేయడం గురించి తగినంత జీవన ప్రమాణాలకు విస్తారమైన హక్కును సమర్థిస్తుంది. మాతృత్వం లేదా బాల్యంలోవారికి ఇవ్వబడిన సంరక్షణగురించి, ఆర్టికల్స్ 28-30ఈ హక్కులను




**చట్టవిరుద్ధ చర్యల వలన భవిష్యత్తులో అమాయకులే ఎక్కువగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడతాయి. మానవ హక్కులు హరించబడే ప్రమాదం ఉంది. అందువలన ప్రతీ సమస్యకు రాజ్యాంగ పరిధికి లోబడి ఆమోదయోగ్యమైన ముగింపు పలకాలి. తక్షణమే పరిష్కారం చట్టపరిధిలోనే జరగాలి. మానవ హక్కుల సందేశాలు, అనునయిన వాక్యాలు బాధిత హృదయాలకు స్వాంతన చేకూర్చలేవు. బాధితులకు సకాలంలో న్యాయం అందినప్పుడే చట్టాలపట్ల ప్రజలకు గౌరవం పెరుగుతుంది. ప్రజలకు ఇబ్బందులు కల్గినప్పుడు మానవ హక్కుల కమిషన్‌లు కానీ ప్రత్యేక కోర్టులు పరిష్కార మార్గాలను చూపుతున్నాయి. ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించాలి. దేశ ప్రజలంతా ఐక మత్యంతో ఉన్నప్పుడే ఎలాంటి విపరిణాలు చోటుచేసుకోవు.**

వినియోగించుకునే సాధారణ మార్గాల గురించి నిర్దేశించడం జరిగింది. మానవహక్కులతో కూడిన ఆర్థిక వ్యవస్థ పేదరిక నిర్మూలనకు నిజమైన మార్గం. సమాజం అంటే వ్యక్తుల సమూహం. సమాజంలో ఉండే ప్రతిఒక్కరు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలతో జీవించిన నాడే మానవ జీవితాలకు సార్థకత. స్వేచ్ఛ అనేది కేవలం వ్యక్తితమైనదే కాదు సంఘంతో ముడిపడి ఉన్నది కూడా. మన స్వేచ్ఛస్వాతంత్ర్యాలు ఇతరులకు ఇబ్బందిగా మారితే అలాంటి స్వేచ్ఛకు అర్థంలేదు. అలాంటి స్వేచ్ఛ సమాజానికి గొడ్డలిపెట్టు. ప్రాచీనకాలం నుండి చాలా దేశాలు ఆయా దేశాలలోని కట్టుబాట్లు నియమ నిబంధనల వలన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు దూరం కావడం వలన బానిసత్వంలో నలిగిపోయారు. ఆయా దేశాల్లో కొనసాగిన అణచివేత నియంత్రత్వ భావాల వలన ప్రజలంతా బిక్కుబిక్కుమంటూ బ్రతికేవారు. యుద్ధాల వలన జాత్యాహంకార జాఢ్యాల వలన ఎన్నోదేశాలు అభివృద్ధికి నోచుకోకుండా అణగదొక్కబడ్డాయి. కాలక్రమేణ ప్రపంచంలో మార్పులు సంభవించాయి. ఆయా దేశాల్లోని విద్యావంతమైన యువత ఆలోచన ధోరణి లో మార్పు వచ్చింది. మనిషి జీవితమంటే ఇతరుల చేతిలో కీలు బొమ్మగా మారడమేనా అనే మీమాంస బయలుదేరింది. స్వేచ్ఛ, స్వతంత్ర్య కోసం, హక్కులకోసం, అనేక ఉద్యమాలు జరిగాయి. వాటి ఫలితమే భారతదేశం లాంటి అనేకదేశాలుపరాయి దేశాల పీడన నుండి విముక్తి చెందాయి. ప్రతి దేశంలో తమ దేశంలోని ప్రజల మనో భీష్టాలకు సక్రమపాలనకు అనుగుణంగా రాజ్యాంగ రూపంలోకొన్ని నియమ నిబంధనలు ఏర్పాటుచేసుకున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో లాంటి భిన్న వైరుధ్యాలుగల దేశాలలో రాజ్యాంగం లోని నిబంధనలు అమలు చేయాలంటే చాలా కష్టతరమైనప్పటికీ మనదేశంలో మేధావుల వలన ప్రాచీనకాలం నుంచి వస్తున్న సంస్కారం, సహనం వంటి భావాల వల్ల రాజ్యాంగం చాలా వరకు సక్రమంగానే అమలు చేయబడుతున్నది. అయిన్నప్పటికీ మనదేశంలో భిన్నత్వంలో ఏకత్వ సిద్ధాంతం సక్రమంగానే అమలు చేయబడడం సహజం. అయిన్నటికీ మన దేశంలో భిన్నత్వంలో ఏకత్వ సిద్ధాంతం సక్రమంగానే అమలు చేయబడడం హర్షదాయకం. భూమిపై పుట్టిన ప్రతి మనిషికి స్వతంత్ర్యంగా జీవించేందుకు కొన్ని హక్కులుంటాయి. కాని అనేక సందర్భాల్లో ఆ హక్కులను ఎవరూ గౌరవించడం లేదు. సాటి మనిషిని మనిషిగా కూడా చూడడంలేదు. కొన్నిసందర్భాల్లో సమాజం కూడా ఈ హక్కులను హరించివేస్తోంది. పరువు హత్య, జాతివివక్ష హత్య, అత్యాచార ఘటనలు, ఇలా అనేకరకాల వార్తలు మనం అనునిత్యం వింటూనేఉన్నాం. కొంతమంది మనుషుల్లో ఇంకా జాతి, భాష, కులమతాల జాఢ్యం వీడలేదు. వీటి కారణంగానే మానవ హక్కులు ఉద్భవించాయి. సమాజంలో ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా, గౌరవంగా సకల హక్కులతో జీవించే పరిస్థితులు లేనప్పుడు అరాచక పరిస్థితులు తలెత్తుతున్నాయి. ప్రభుత్వాలు ప్రజలు కూడా మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడకూడదంటే అందుకు తగిన పరిస్థితులు సమాజంలో నెలకొల్పాలి. ప్రతిఒక్కరు చట్టాలను గౌరవించాలి. చట్టాలను గౌరవించకపోతే సమాంతర ప్రభుత్వాలు రూపుదిద్దుకుంటాయి. ఇది చాలా ప్రమాదకరం చట్ట పరిధిలోనే రాజ్యాంగానికి లోబడి అన్ని సమస్యలు పరిష్కరించబడాలి. న్యాయం కోసం సుదీర్ఘ నిరీక్షణ మంచికాదు. కాలయాపన వలన ప్రజల్లో నిరాశ నిస్పృహలు ఏర్పడి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడేఅవకాశం ఉంది. చట్టవిరుద్ధ చర్యల వలన భవిష్యత్తులో అమాయకులే ఎక్కువగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడతాయి. మానవ హక్కులు హరించబడే ప్రమాదం ఉంది. అందువలన ప్రతీ సమస్యకు రాజ్యాంగ పరిధికి లోబడి ఆమోదయోగ్యమైన ముగింపు పలకాలి. తక్షణమే పరిష్కారం చట్టపరిధిలోనే జరగాలి. మానవ హక్కుల సందేశాలు, అనునయిన వాక్యాలు బాధిత హృదయాలకు స్వాంతన చేకూర్చలేవు. బాధితులకు సకాలంలో న్యాయం అందినప్పుడే చట్టాలపట్ల ప్రజలకు గౌరవం పెరుగుతుంది. ప్రజలకు ఇబ్బందులు కల్గినప్పుడు మానవ హక్కుల కమిషన్‌లు కానీ ప్రత్యేకకోర్టులు పరిష్కార మార్గాలను చూపుతున్నాయి. ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించాలి. దేశ ప్రజలంతా ఐక మత్యంతో ఉన్నప్పుడే ఎలాంటి విపరిణాలు చోటుచేసుకోవు. ●



# కొవ్వొత్తుల ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

## ఆరుగురు మృతి!

## 10 మందికి తీవ్ర గాయాలు

**ముంబయి, డిసెంబరు 9:** మహారాష్ట్రలోని పింప్రి చించ్వాడ్‌లో గల ఒక కొవ్వొత్తుల తయారీ కర్మాగారంలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో ఆరుగురు మృతిచెందారు. 10 మంది గాయపడ్డారు. ఈ సమాచారాన్ని ఓ అధికారి మీడియాకు తెలియజేశారు. పింప్రి, చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శేఖర్‌సింగ్ ఈ ఉదంతం గురించి మీడియాతో మాట్లాడుతూ తల్వాడేలో గల కొవ్వొత్తుల ఫ్యాక్టరీలో మంటలు సంభవించినట్లు అగ్నిమాపక శాఖకు సమాచారం అందింది. ఈ కర్మాగారంలో పుట్టినరోజు వేడుకల్లో ఉపయోగించే కొవ్వొత్తులను తయారు చేస్తుంటారని ఆయన తెలిపారు.

అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివే శారని, ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదన్నారు. పింప్రి చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సెల్ అధికారి ఒకరు మీడియాతో మాట్లాడుతూ యూనిట్ యజమాని సంఘటన గురించి అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారని, ఆతర్వాత వారు సంఘటనా స్థలానికి చేరుకుని, మంటలను అదుపుచేసి, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారన్నారు. ప్రమాదంలో ఆరు మృతదేహాలు పూర్తిగా కాలిపోయాయని, వాటిని గుర్తించడం కష్టంగా మారిందన్నారు. ప్రమాదంలో మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయని ఆయన చెప్పారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించామన్నారు.

# పాక్ సరిహద్దుల్లో డ్రోన్ కూల్చివేత

**ఫిరోజ్‌పూర్ (పంజాబ్), డిసెంబరు 9:** పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లా మబోక్‌గ్రామంలో పాకిస్థాన్‌కు చెందిన ఒకడ్రోన్‌ను సరిహద్దుభద్రతా దళం కూల్చివేసింది. ఈ డ్రోన్ చైనాలో తయారయినట్లు బిఎస్ఎఫ్ గుర్తించింది. కూల్చివేసిన డ్రోన్‌తో చిన్న పార్శిళ్లు రవాణాచేయవచ్చని బిఎస్ఎఫ్ తెలిపింది. పక్కా నిఘావేగుల సమాచారంతో డ్రోన్‌కోసం తనిఖీ ప్రారంభించామని డ్రోన్‌ను గుర్తించిన వెంటనే కూల్చివేసామని అన్నారు. పంజాబ్‌కు డ్రగ్స్ సరఫరాచేసేందుకు డ్రోన్ల ద్వారా పాకిస్థాన్‌నుంచి ఇప్పటికే చాలా ప్రయత్నాలు జరిగాయని డ్రోన్‌ల ద్వారా డ్రగ్స్ స్మగ్లింగ్ అనేది పెద్ద సమస్యగా మారిందని బిఎస్ఎఫ్ అధికారులు చెపుతున్నారు. వారం రోజులక్రితమే పాకిస్థాన్‌కు చెందిన ఒకడ్రోన్‌ను బిఎస్ఎఫ్ పంజాబ్‌పోలీసులు సంయుక్త ఆపరేషన్‌లో కూల్చివేసారు.




# 44 ప్రాంతాల్లో ఎన్ఐఏ దాడులు

## ఐసిస్ కుట్ర కేసులో 13 మంది అరెస్టు

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** ఐసిస్ కుట్ర కేసుకు సంబంధించి మహారాష్ట్ర, కర్ణాటకలోని 44 ప్రాంతాల్లో ఏకకాలంలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) దాడులు ప్రారంభించింది. శనివారం తెల్లవారుజాము నుంచి నిర్వహిస్తోన్న ఈ దాడుల్లో 13 మంది నిందితులను అరెస్టు చేసింది. ఐసిస్ కుట్ర కేసులో భాగంగా మహారాష్ట్రలోని పుణె, ఠాణె, మీరా భయాందర్‌తోసహా పలు ప్రాంతాల్లో ఎన్ఐఏ ఈ సోదాలు చేపట్టింది. మరోవైపు కర్ణాటకలోనూ ఈ దాడులు కొనసాగుతున్నాయి. పుణెలో రెండు చోట్ల, ఠాణెలో 40చోట్ల, కర్ణాటకలో రెండు ప్రాంతాల్లో ఈ సోదాలు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, పుణె ఐసిస్ మాడ్యుల్ కేసులో కీలక నిందితులైన షానవాజ్‌లను ఢిల్లీలో అరెస్టు చేసిన విషయం విదితమే. అతడి వద్ద నుంచి ఐఇడిలను తయారు చేసేందుకు ఉపయోగించే పలు రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఈ కేసుతో సంబంధమున్న వారందరినీ పట్టుకునేందుకు ఎన్ఐఏ అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు. పుణె మాడ్యూల్ కేసుతో సంబంధమున్న మరో ఏడుగురిని ఎన్ఐఏ అరెస్టు చేసి గత నెలలో ఛార్జిషీట్ దాఖలు చేసింది. నిందితులు ఉగ్ర ముఠాలను ఏర్పాటు చేసి నిధు లను సేకరిస్తున్నారని పేర్కొంది. వారినుంచి మారణాయుధాలు, ఐఇడి, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

# రెండేళ్లలో 5లక్షల కోట్ల ఆర్థికవ్యవస్థ!

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** భారత్ మరో రెండేళ్లలో ఐదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతున్నదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. ఉత్తరాఖండ్ గ్లోబల్‌ఇన్వెస్టర్స్ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతివిభాగంలోను భారత్ గణనీయంగా అభివృద్ధిచెందిందని, గడచిన దశాబ్దకాలంతోపోలిస్తే తమ ప్రభుత్వ హయాంలో భారీ వృద్ధి నమోదుచేసిందని అన్నారు. మోడీ దూరదృష్టివల్లనే భారత్ అన్నిరంగాల్లోను అభివృద్ధి చెందుతున్నదన్నారు.

వాతావరణ మార్పులు రావాలని ప్రధానిమోడీ ఒక ఉద్యమంగా ప్రచారంచేస్తున్నారని, మేకిన్ ఇండియాతో పెట్టుబడులు భారీగావస్తున్నాయని, ఉత్తరాఖండ్‌లోకూడా అనేకఅవకాశాలున్నాయని అమిత్‌షా చెప్పారు. ప్రపంచ సగటుకు ధీటుగా భారత్ జిడిపి పెరిగిందన్నారు. ఉగ్రవాదరహిత దేశంగా తీర్చిదిద్దేందుకు మోడీ నిరంతరం కృషిచేస్తున్నారన్నారు.



జి20 సదస్సుతో భారత్ దౌత్యనీతి ప్రపంచానికి తెలిసిందని, ఇదొక గొప్ప లక్ష్యసాధన అని ఆయన అన్నారు. దేశ తలసరి ఆదాయం గడచిన పదేళ్లలో రెట్టింపు అయిందని షా అన్నారు. ఇప్పటివరకూ దేశంలో 13.5 కోట్లమంది పేదరికంనుంచి విముక్తి పొందారని చెప్పారు.

ఐఎంఎఫ్, మోర్గాన్ స్టేన్లీ సంస్థలు కూడా భారీ వృద్ధి సాధించిన రేటింగ్స్ ఇచ్చాయన్నారు. జపాన్, జర్మనీలను దాటి భారత్ మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతుందని చెప్పారు. ఉత్తరాఖండ్ ఇన్వెస్టర్ల సదస్సుద్వారా రెండు లక్షలకోట్ల పెట్టుబడులు లక్షనయంగాపెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి చెప్పారు. ఇప్పటివరకూ వచ్చిన ఒడంబడికలు మూడులక్షలకోట్లు దాటాయని రెండురోజుల సదస్సులో అనేక మంది ఇన్వెస్టర్లు పాల్గొన్నారన్నారు. పెట్టుడులకు ఉత్తరాఖండ్‌లో అపార అవకాశాలున్నాయని, ఇన్వెస్టర్లు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ఢిల్లీకి సమీపంలో ఉన్న ఉత్తరాఖండ్ అత్యంత శాంతియుత రాష్ట్రమని అన్నారు.

# యుద్ధ విమానాలకు ఇకపై డిజిటల్ మ్యాపులు



## హెచ్ఎఎల్ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** ఫైటర్ జెట్లను ఇప్పుడు ప్రధానంగా వేధిస్తున్న సమస్య రూట్ మ్యాప్. గతంలో కెప్టెన్ అభినందన్ వర్తమాన్ రూట్ మ్యాప్ సమస్య వచ్చి దాయాదుల చేతిలో చిక్కుకున్నారు. పైలట్లు కొండ ప్రాంతాల్లో వెళ్తున్నప్పుడు ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంటోంది.అయితే ఈ సమస్యకు చెక్ పెట్టనున్న హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ డైరెక్టర్ డికె.సునీల్ తెలిపారు.వీటికి పరిష్కారంగా డిజిటల్ మ్యాప్‌ను త్వరలో అన్ని యుద్ధ హెలికాప్టర్లలో అమర్చనున్నట్లు చెప్పారు. ఇవి కొండ ప్రాంతాల్లో నావిగేట్ చేయడానికి ఉపయోగపడతాయని అన్నారు. పైలట్లు ఎగురుతున్నప్పుడు వారి కాక్‌పిక్ డిస్‌ప్లేలో మ్యాప్‌ను చెక్ చేసుకోగలరని తెలిపారు. తద్వారా తాము ఉన్న ప్రాంతాన్ని, ఫైటర్ జెట్లు వెళ్తున్న దిశను ఈజీగా తెలుసుకోవచ్చన్నారు. 2019 బాలాకోట్ వైమానిక దాడుల సమయంలో శత్రుజెట్‌పై దాడి చేస్తున్న సమయంలో గ్రూప్ కెప్టెన్ అభినందన్ వర్ధమాన్‌కి చెందిన మిగ్ -21కుప్పకూలడంతో ఆయన పాకిస్తాన్ దళాలకు దొరికారు. మూడురోజుల తర్వాత పాక్ ఆయన్ని వదిలిపెట్టింది. ఇటువంటి పరిస్థితులలో డిజిటల్ మ్యాప్‌లు పైలట్ దిశను కోల్పోకుండా, సరిహద్దులో మరింత అప్రమత్తంగా ఉండేందుకు సహాయపడతాయని భావిస్తున్నారు.

భారత యుద్ధ విమానాల్లో డిజిటల్ మ్యాప్‌లను అమర్చే ప్రక్రియ కొనసాగుతోంది."మ్యాప్2డి, 3డి టెక్నాలజీలో అందుబాటులో ఉంటుంది. పైలట్లు కొండ ప్రాంతంలో ఉంటే ముందుగానే అప్రమత్తం చేస్తుంది. దీంతో ఎత్తైన కొండ ప్రాంతాల్లో సంభవించే ప్రమాదాలు తగ్గుతాయి. డిజిటల్ మ్యాప్ శత్రు సైనిక స్థావరాలు, వాయు రక్షణ వ్యవస్థల గురించి కూడా తెలియజేస్తాయి. వీటిని ప్రతి విమానంలో అమర్చుతాం. దాని హార్డ్‌వేర్ సాఫ్ట్‌వేర్ అన్నీ భారత్‌లోనే తయారు చేశార్ణు అని సునీల్ తెలిపారు. డిజిటల్ మ్యాప్‌లు రక్షణ రంగంలో స్వయం ప్రతిపత్తిని పెంచడానికి భారత్‌లో రూపొందించి, ఉత్పత్తి చేస్తున్నారు. అన్ని యుద్ధ విమానాల్లో వీటిని అమర్చనున్నట్లు వెల్లడించారు.

# తుఫాన్ బాధితులకు రూ. 6వేలు సాయం



## పరిహారాలుకూడా పెంచిన తమిళ సిఎం స్టాలిన్

**చెన్నై, డిసెంబరు 9:** మిచౌంగ్‌తో పూర్తిగా దెబ్బతిన్న కుటుంబాలకు తాత్కాలిక సాయం కింద తమిళనాడుముఖ్యమంత్రి ఒక్కొక్కకుటుంబానికి ఆరువేల రూపాయలు చొప్పున ఆర్థికసాయం ప్రకటించారు. అన్ని తుపానుపీడిత ప్రాంతాల్లో చౌకధరల దుకాణాలద్వారా పంపిణీజరుగుతుందని ఆయన అన్నారు. శనివారం కేబినెట్‌తో నిర్వహించిన అత్యున్నతస్థాయి సమావేశంలో ఈనిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా తుపానుకారణంగా మరణించిన వారి కుటుంబాలకు ప్రస్తుతం ఉన్న నాలుగు లక్షల పరిహారాన్ని ఐదు లక్షల రూపాయలకు పెంచుతున్నట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ఇందుకు సంబంధించి ఒక ప్రకటన కూడా విడుదలచేసింది. దెబ్బతిన్న గుడిసెలు మరమ్మతులు చేయించుకునేందుకు ఒక్కొక్క కుటుంబానికిఎనిమిది వేలరూపాయలు చొప్పున సాయం చేయాలని నిర్ణయించారు. ఈసాయం ఇప్పటివరకూ ఐదు వేల రూపాయలు మాత్రమేుంది. ఇందుకు సంబంధించి సమగ్ర మార్గదర్శకాలను విడుదలచేయడంజరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివరించారు. ఆర్థికసాయం లబ్దిదారుల ఎంపిక జాబితాల రూపకల్పనతోపాటు మార్గదర్శకాలు విడుదలచేస్తామని ఆర్థికశాఖ కార్యదర్శి ఉదయచంద్రన్ వివరించారు. సమావేశంలో పంటనష్టపరిహారం ఇప్పటివరకూ ఉన్న 13,500 రూపాయలను 17 వేల రూపాయలకు పెంచారు. హెక్టారుకు ఈ మొత్తం అందుతుందని వివరించారు. 33శాతం పంటలు పూర్తిగా దెబ్బతిన్నయని పరిహారం ఇతర పంటలు, చెట్లు వంటి వాటికి హెక్టారుకు 22,500 చొప్పున అందచేయాలని నిర్ణయించారు. ఆరుతడిపంటలకు ఇపుడిసునతన్న 7410 రూపాయలను 8500కు పెంచారు. ఆవులు, గేదెలు 37,500కు పెంచారు. పశుసంపద నష్టపోతే వారికి ఈ నష్టం అందుతుందన్నారు. అలాగే పొట్టేళ్లు, మేకలు నష్టపోతే వారికి మూడు వేలవరకూ ఇచ్చే పరిహారం నాలుగువేలకు పెంచారు. ఇక మత్స్యకారులకు జరిగిననష్టానికి 50 వేల వంతున సాయం అందుతుంది. పాక్షికంగా నష్టపోయిన పడవలకు 15 వేల రూపాయలు ఇస్తారు. పూర్తిగా నష్టపోయిన వల్లమ్ టైప్ పడవలకు లక్షరూపాయలుగా పరిహారం చెల్లిస్తారు. అదేవిధంగా మెకనేజ్డ్ పడవలకు పూర్తిగా నష్టపోతే ఐదులక్షలపరిహారాన్ని 7.5 లక్షలకు పెంచారు. వలలు దెబ్బతింటే 15 వేల రూపాయలు చెల్లిస్తారని స్టాలిన్ సమావేశంలో వెల్లడించారు.

# ప్రతిష్ఠాపనకు అయోధ్య ముస్తాబు

## అందంగా చిత్రీకరిస్తున్న రామాయణ కాలంనాటి ఘట్టాలు!

**అయోధ్య, డిసెంబరు 9:** విగ్రహ ప్రతిష్ఠాపన వేడకలకు అయోధ్య రామయ్య ఆలయం ముస్తాబవుతున్నది. జనవరి 22న శ్రీరామ జన్మభూమి దేవాలయంలో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం జరుగనున్నది. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొననున్నారు.ఆలయ పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.యూపీ ప్రభుత్వం సర్వాంగ సుందరంగా ఆలయాన్ని తీర్చిదిద్దుతున్నది. శ్రీరామ జన్మభూమి ఆలయాన్ని కలిపే ప్రధాన మార్గాలన్నింటిలో రామాయణ కాలంనాటి కీలకమైన ఘట్టాలను అందంగా చిత్రీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సిఎం యోగి ఆదేశాల మేరకు అయోధ్య డెవలప్‌మెంట్ అథారిటీ రామజన్మభూమి ఆలయానికి వెళ్లే అన్ని ప్రధాన రహదారుల గోడలపై కళాఖండాలను అలంకరించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. రామాయణ ఇతిహాసాలకు సంబంధించిన చిత్రాలతో అయోధ్య నగరాన్ని సుందరీకరించనున్నారు. టెర్రకోట కళాఖండాలు తొమ్మిది అడుగుల ఎత్తు,20 అడుగుల వెడల్పుతో ఉండనున్నాయి. టెర్రకోట మ్యూరల్ ఇనిషియేటివ్ అయోధ్య డెవలప్‌మెంట్ హిస్టారిక్ సిటీ సర్క్యూట్స్, హెరిటేజ్ యొక్క వ్యూహానికి అనుగుణంగా ఉంటాయని అధికారులు పేర్కొన్నారు. టెర్రకోట కళాఖండాలు తొమ్మిది అడుగుల ఎత్తు, 20 అడుగుల వెడల్పుతో 50కిపైగా కుడ్య శిల్పాలు, మ్యూరల్ పెయింటింగ్స్ ఉండనున్నాయి. వీటిని రామాయణ ఘట్టాల ఆధారంగా తీర్చిదిద్దనున్నారు. నదీ గర్భంలోనుంచి సేకరించిన నాణ్యమైన బంకమట్టిని మాత్రమే ఇందుకు వినియోగించనున్నారు. ఇదిలా ఉండగా.. జనవరి22 మధ్యాహ్నం 12.20 గంటలకు మృగశిర నక్షత్రంలో అభిజిత్ ముహూర్తంలో అయోధ్య రామయ్య విగ్రహానికి ప్రధాని మోడీ చేతుల మీదుగా ప్రాణప్రతిష్ఠ జరుగనున్నది. నాలుగు దశల్లో వేడుకలను నిర్వహించనున్నారు. తొలిదశలో కార్యాచరణ సిద్ధం చేస్తారు. రెండో దశలో 10 కోట్ల కుటుంబాలకు రామయ్య అక్షింతలు, రాంలాల చిత్రం కరపత్రం అందజేస్తారు. మూడో దశలో జనవరి 22న దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహించనున్నారు. నాల్గో దశలో జనవరి 26 నుంచి భక్తులకు అయోధ్య రామయ్య దర్శనం కల్పించనున్నారు.

# గాజాపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం



**న్యూయార్క్, డిసెంబరు 9:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య భీకరపోరు సాగుతోంది. ఈ దాడులతో గాజాలోని సామాన్య ప్రజల బతుకు ఛిద్రమవుతోంది. ఈ క్రమంలో గాజాలో తక్షణమే కాల్పులు విరమణ జరగాలని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి డిమాండ్‌ను అమెరికా వ్యతిరేకించింది. అందుకోసం తన వీటో పవర్‌ను ఉపయోగించింది. గాజాలో తక్షణమే కాల్పుల విరమణ కోసం భద్రతా మండలిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రతిపాదించిన ముసాయిదాకు 13 మంది అనుకూలంగా ఓటేశారు. బ్రిటన్ ఓటింగ్‌కు దూరం జరిగింది. గాజాలో మానవతా సంక్షోభ నివారణ నిమిత్తం ఇటీవల ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియా గుటెరస్ అసాధారణ అధికారాన్ని ఉపయోగించారు. యుఎన్ ఛార్టర్‌లోని ఆర్టికల్ 99ను ప్రయోగించారు. ఈ ప్రత్యేక అధికారంతో అంతర్జాతీయంగా ఆందోళనలను కలిగించే పరిస్థితుల్లో భద్రతా మండలిని సమావేశపరచవచ్చు. దీనిలో భాగంగా సమావేశమైన మండలిలో ఓటింగ్ జరిగింది. అయితే మండలిలో శాశ్వత సభ్యదేశమైన అమెరికా తన వీటో అధికారంతో తీర్మానాన్ని అడ్డుకుంది. మండలిలో మొత్తం 15 సభ్య దేశాలున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు కాల్పుల విరమణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అది హమాస్ పుంజుకునేందుకు ఉపయోగపడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయితే గాజాలో పౌరుల రక్షణ కోసం, బందీల విడుదల కోసం యుద్ధంలో స్వల్ప విరామాలకు మాత్రం అమెరికా అనుకూలంగా ఉంది. ఆ దేశ ప్రతినిధి రాబర్ట్ వుడ్ మాట్లాడుతూ, 'ఈ తీర్మానం వాస్తవికతకు దూరంగా ఉంది. దానివల్ల క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రభావం ఉండదు. ఇజ్రాయెల్, పాలస్తీనా ప్రజలు శాంతిభద్రతల మధ్య జీవించాలని అమెరికా బలంగా కోరుకుంటోంది. అయితే ఈ అస్థిరమైన కాల్పుల విరమణకు అంగీకరిస్తే, హమాస్ మరో యుద్ధానికి ప్రణాళిక రచిస్తుంది.

శాంతిపై, రెండు దేశాల సిద్ధాంతంపై హమాస్‌కు విశ్వాసం లేదు' అని అన్నారు. ప్రస్తుత ముసాయిదాలో సవరణలు చేయాలని అమెరికా సూచించింది. అక్టోబర్ ఏడున ఇజ్రాయెల్‌పై హమాస్ దాడిని ఖండించాలని డిమాండ్‌చేసింది. ఆ నరమేధంలో 1200 మంది అసువులు బాసారు. 240 మంది బందీలుగా మారారని ఇజ్రాయెల్ వెల్లడించిన విషయం విదితమే. హమాస్ చర్యల పట్ల ఎలాంటి ఖండన లేకపోవడంతో ఓటింగ్‌కు దూరమయ్యామని బ్రిటన్ తెలిపింది.



# సూరత్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద ఆఫీస్ కాంప్లెక్స్

## 17న ప్రారంభించనున్న ప్రధాని మోడీ

**సూరత్, డిసెంబరు 12:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆఫీసు కాంప్లెక్స్ గుజరాత్‌లోని సూరత్‌లో నిర్మించారు. సుమారు 3500 కోట్ల నిర్మాణ వ్యయంతో 67 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ కాంప్లెక్స్‌ను నిర్మించారు. ప్రధానిమోడీ ఈనెల 17వ తేదీ ఈ కాంప్లెక్స్‌ను ప్రారంభించనున్నారు. ఈ కాంప్లెక్స్‌లోనే సుమారుగా 4500 వరకూ వజ్రాల ట్రేడింగ్ కార్యాలయాలు ఉంటాయి. గత ఏడాది ఆగస్టులో ఈ భవనం డ్రీమ్‌సిటీగా నిర్మాణం ప్రారంభించారు. డైమండ్ రీసెర్చ్ అండ్ మెర్కంటైల్ సిటీగా గిన్నిస్ బుక్‌ప్రపంచ రికార్డుల్లోకి ఎక్కింది. 35.54 ఎకరాల్లో ఈ మెగా కాంప్లెక్స్‌ను నిర్మించారు. తొమ్మిదిటవర్లు, 15 అంత స్తుల్లో ఉన్నాయి. 300 చదరపు అడుగులనుంచి లక్ష చదరపు అడుగులవరకూ ఆఫీస్‌స్పేస్ ఉంది. తొమ్మిది టవర్లు కూడా ప్రత్యేకతలు సంతరించుకున్నాయి. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్‌నుంచి ప్లాటినమ్ ర్యాంక్ కూడా సాధించింది. ప్రారంభోత్సవ వేడుకకకు సుమారు 70 వేలమందికి ఆహ్వానాలు పంపించారు. అనేక వజ్రాల వ్యాపార సంస్థలు ఇప్పటికే తమ కార్యకలాపాలుప్రారంభించాయి. మొత్తం 65వేలకుపైగా వజ్రాల నిపుణులకు ఈ కాంప్లెక్స్ కేంద్రంగా ఉంటోంది. సేఫ్ డిపాజిట్ వాల్ట్స్, సమావేశపు హాళ్లు, మల్టీపర్పస్ హాల్స్, రెస్టారెంట్లు, బ్యాంకులు, కస్టమ్స్ క్లియరెన్స్ హౌస్, కన్వెన్షన్ సెంటర్, ఎగ్జిబిషన్ సెంటర్లు, శిక్షణా కేంద్రాలు, వినోదకేంద్రాలు, క్లబ్ సెక్యూరిటీ విభాగాలు ఉన్నట్లు నిర్వాహకులు చెప్పారు.



# బిఎస్‌పి ఎంపి డ్యానిష్ ఆలీ సస్పెన్షన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** టిఎంసి ఎంపి మహువా మైత్రేయిపై లోక్‌సభ బహిష్కరణ వేటు వేయడంపై బిఎస్‌పి సభ్యుడు డ్యానిష్ ఆలీ తీవ్రంగా విమర్శించడంతో బిఎస్‌పి అధినేతి మాయావతి ఎంపిని పార్టీ నుంచి సస్పెండ్‌చేసారు. పార్టీవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని బిఎస్‌పి ఆయన్ను సస్పెండ్‌చేసింది. పార్టీ ఉత్తరప్రదేశ్ యూనిట్ ఇందుకు సంబంధించి ప్రకటన విడుదలచేస్తూ అమ్రోహా ఎంపి డ్యానిష్ ఆలీ పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నందున సస్పెండ్‌చేసినట్లు వివరించింది. ఇతర విపక్ష సభ్యులతో కలిసి ఆలీ లోక్‌సభ సమావేశాలనుంచి వాకౌట్‌చేసారు. టిఎంసి సభ్యురాలు మహువా మోయిత్రా అనైతికంగా వ్యవహరించారని చెపుతూ సస్పెండ్‌చేయడంపై ఆగ్రహావేశాలు వ్యక్తంచేసిన విపక్షాలతోకలిసి ఆలీ వాకౌట్‌చేసారు. బిజెపి వాటి విధానాలపై నిప్పులు చెరుగుతున్నారు. బిఎస్‌పి అధినేత్రి మాయావతి ఆలీ చర్యలను తీవ్రంగా వ్యతిరేకించింది. 2018 వరకూ ఆలీ హెచ్‌డి దేవెగౌడ్ జెడిఎస్‌లో ఉన్నారని మిశ్రా గుర్తుచేసారు. దేవెగౌడ విజ్ఞప్తి మేరకే మీకు అమ్రోహా టికెట్ లభించిందని, పార్టీ సిద్ధాంతాలు పాటిస్తారని ఆనాడే దేవగౌడ స్పష్టంచేసారని, అందుకు విరుద్ధంగా వ్యవహరించారని అంటున్నారు.

# అసోం అప్పుడు మయన్మార్‌లో భాగమే

## కపిల్ సిబల్ వ్యాఖ్యలు, ఘాటుగా స్పందించిన హిమంత



**న్యూఢిల్లీ, డిసెంబర్ 9:** 'అసోం'పై సీనియర్ న్యాయవాది, ఎంపి కపిల్ సిబల్ చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి తెరలేపాయి. సుప్రీంకోర్టులో ఓ కేసు విచారణ సందర్భంగా 'అసోం ఒకప్పుడు మయన్మార్‌లో భాగమే' అంటూ సిబల్ వ్యాఖ్యానించారు. దీంతో ఇది కాస్తా రాజకీయ దుమారం రేపింది. ఈ వ్యాఖ్యలపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తీవ్రంగా మండిపడ్డారు. 1955 పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6ఎ చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం ఇటీవల విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కపిల్ సిబల్ తన వాదనలు వినిపిస్తూ, 'వలసలపై ఎలాంటి రికార్డులు ఉండవు. ఒకవేళ మీరు అసోం చరిత్రను చూసినట్లయితే, ఎవరు ఎప్పుడు వచ్చారనేది గుర్తించడం అసాధ్యమని మనకు అర్థమవుతుంది. వాస్తవానికి అసోం ఒకప్పుడు మయన్మార్‌లో భాగం. 1824లో బ్రిటిష్ వారితో చేసుకున్న ఒప్పందంలో భాగంగా అసోంను మయన్మార్ వారికి అప్పగించింది' అని వ్యాఖ్యానించారు. కపిల్ వాదనలకు సంబంధించిన జాతీయ మీడియాల్లో కొన్ని కథనాలు రావడంతో ఇది కాస్తా వివాదాస్పదంగా మారింది. ఈనేపథ్యంలోనే అసోం సిఎం హిమంత బిశ్వ శర్మ తాజాగా స్పందిస్తూ, సిబల్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. 'అసోం చరిత్ర గురించితెలియని వారు మా రాష్ట్రం గురించి మాట్లాడొద్దు. అసోం ఎప్పుడూ మయన్మార్‌లో భాగం కాదు. కొంతకాలం పాటు దీని గురించి గొడవలు జరిగాయి. అంతే తప్ప, అసోం మయన్మార్‌లో భాగమేనంటూ చెప్పే ఏ డేటాను ఇంత వరకూ నేను చూడలేదు' అంటూ సిఎం ఘాటుగా బదులిచ్చారు.

# జబల్‌పూర్ రైల్వే స్టేషన్‌లో అంధకారం

## సామాన్ల చోరీ.. పడిపోయిన ప్రయాణికులు



**భోపాల్, డిసెంబరు 9:** అది మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ రైల్వేస్టేషన్.. తాము ఎక్కబోయే రైలు కోసం ప్రయాణికులు ఎదురుచూస్తున్నారు. ఇంతలో హఠాత్తుగా స్టేషన్‌లో కరెంటు పోయింది. ప్రయాణికులకు మొదట ఏమీ అర్థం కాలేదు. చాలాసేపు ఇదే పరిస్థితి నెలకొనడంతో స్టేషన్‌లో గందరగోళం ఏర్పడింది. జబల్‌పూర్ ప్రధాన స్టేషన్‌లోని విద్యుత్ వ్యవస్థ మొత్తం కుప్పకూలడంతో ప్లాట్‌ఫాం నంబరు 1 నుంచి 6 వరకు స్టేషన్ ఆవరణ అంతా అంధకారమయం అయ్యింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో టికెట్ కౌంటర్ కూడా మూతపడింది. ఇది చూసిన ప్రయాణికులు నానా హంగామా చేశారు. ఈ ఘటన జరిగి రెండు రోజులైనా దీనికి బాధ్యులెవరనేది అధికారులు తేల్చలేదు. స్టేషన్ మొత్తంమీద గంటల తరబడి విద్యుత్ లేకపోవడంతో చాలామంది ప్రయాణికుల సామాను చోరీకి గురయ్యింది. చీకటిమాటున దొంగలు రెచ్చిపోయారు. చీకటిలో ఎదుట ఏమున్నదో తెలియ పలువురు ప్రయాణికులు నడిచేటప్పుడు పడిపోయారు. ఈ ఘటన తర్వాత సంబంధిత శాఖ ఇంజినీర్లు మరమ్మతు చేపట్టారు. గంట తర్వాత తిరిగి విద్యుత్ పునరుద్ధరణ జరిగింది. స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్యానెలలో లోపం కారణంగా, ప్లాట్‌ఫారంతో పాటు మొత్తం స్టేషన్ ప్రాంగణం, వివిధ రైల్వే విభాగాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. జనరేటర్‌ను ఉపయోగించేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఎట్టకేలకు ప్యానెల్‌కు మరమ్మతులు చేసిన తర్వాత విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరిగింది.



అంబాజీపేటలోని నాఫెడ్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపి సుభాష్ చంద్రబోస్

## నాఫెడ్ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### రాజ్యసభ సభ్యుడు సుభాష్ చంద్రబోస్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** నాఫెడ్, ఆయిల్ ఫెడ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొబ్బరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. అంబాజీపేట మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న నాఫెడ్ కొనుగోలు కేంద్రాన్ని సుభాష్ చంద్రబోస్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొబ్బరి రైతులకు ఇబ్బందులు లేకుండా కొబ్బరిని కొనుగోలు చేయాలన్నారు. నాఫెడ్ కొనుగోలు కేంద్రంలో కొబ్బరిని విక్రయించిన రైతులకు సకాలంలో వారి బ్యాంకు ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పికె రావు, ముక్కామల సొసైటీ అధ్యక్షుడు వాసంశెట్టి రాంబాబు, వైఎస్సార్‌సిపి మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు, చప్పిడి శ్రీరామకృష్ణ, కృషివల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ డైరెక్టర్ ముత్యాల జమీల్ ఆయన వెంట ఉన్నారు.

## యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ

### ఇంధనశాఖ ప్రత్యేక కార్యదర్శి విజయానంద్

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్త ప్రతినిధి:** మిచౌంగ్ తఫాను కారణంగా దెబ్బతిన్న విద్యుత్తు వ్యవస్థను విజయవంతంగా పునరుద్ధరించామని ఏపీ ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ తెలిపారు. ఆయన మీడియాకు విడుదల చేసిన సమాచారంలో ఆంధ్రప్రదేశ్ తూర్పు(ఏపీఈపీడీసీఎల్. ఏపీసీపీడీసీఎల్0 పరిధిలో పునరుద్ధరణ పనులు వంద శాతం పూర్తయ్యాయని తెలిపారు. తీవ్రంగా ప్రభావితమైన దక్షిణ విద్యుత్తు పంపిణీ సంస్థ(ఏపీఎస్పీడీసీఎల్) పరిధిలో మరమ్మత్తు పనులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని వివరించారు. దెబ్బతిన్న 17 విద్యుత్తు ఫీడర్లలో 14 ఫీడర్లను పునరుద్ధరించామని తెలిపారు. తమిళనాడులో విద్యుత్తు టవర్ కూలిపోవడంతో మూడు ఫీడర్ల పనులు ఇంకా కొనసాగుతున్నాయన్నారు. అయినప్పటికి విద్యుత్ సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసామన్నారు. జిల్లా కేంద్రాల నుంచి తుఫాను ప్రభావిత ప్రాంతాలకు అవసరమైన స్తంభాలు, కండక్టర్లు, ట్రాన్స్ పార్మర్లు, ఇతర సామాగ్రితో పాటు ప్రత్యేక బృందాలు, ఇతర అన్ని రకాల సామాగ్రిని వేగంగా సమకూర్చుకుని పనులను ఆయా డిస్కంల పరిధిలో అధికారుల పర్యవేక్షణలో సిబ్బంది నిర్వహించారన్నారు. వారందరికి ధన్యవాదాలు అభినందనలు తెలిపారు. భారీ వర్షం కురుస్తున్నప్పటికి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదనే లక్ష్యంతో ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మత్తులు, పడిపోయిన విద్యుత్తు స్తంభాలను తిరిగి ఏర్పాటు చేయడం, పాడైన ఇన్సులేటర్లు మార్చిడి, విరిగిన కండక్టరును సరి చేయడం వంటి పనులను శరవేగంగా పూర్తి చేయించారని తెలిపారు.

## శనీశ్వరునికి విశేషాభిషేకాలు: భక్తుల రద్దీ

### వారాంతపు రద్దీ

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో భక్తుల రద్దీ పెరుగుతుంది. ఈ నేపథ్యంలో శనివారం ఆలయంలో విపరీతమైన రద్దీ ఏర్పడింది. ముఖ్యంగా శనీశ్వరాభిషేకాలకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం ఉదయం నుంచి ఆలయంలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. కాలసర్పదోష నివారణ పూజలకు భక్తులు క్యూకట్టారు. ఉదయం నుంచి భక్తుల రద్దీతో పాటు రాహుకాల సమయంలో శనీశ్వరాభిషేకాలకు కదలి వచ్చారు. సాధారణంగా ఏ ఆలయంలో కూడా శనీశ్వరునికి విగ్రహం లేదు. కానీ దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విగ్రహాన్ని ఏర్పాటు చేయటమే కాకుండా బంగారు, వెండి ఉరువులు తయారు చేయించారు. శనివారం నాడు ఇక్కడ రాహుకాల సమయంలో అభిషేకాలు జరిపించుకోవటానికి హాజరౌతున్నారు.



విశేషాలంకరణలో శనీశ్వరస్వామి

# కర్ణాటకలో దారుణం

## ఆంధ్ర అయ్యప్పభక్తులపై దూసుకెళ్లిన కారు

## ఒకరు దుర్మరణం - ఇద్దరికి తీవ్రగాయాలు

## రాయదుర్గం నుండి పాదయాత్ర

**హిందూపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** కాలినడకన శబరిమల పుణ్యక్షేత్రానికి వెళుతున్న రాయదుర్గం ప్రాంత అయ్యప్పస్వాములపై అతివేగంగా వచ్చిన కారు దూసుకుపోయిన దారుణ సంఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. చిక్‌బళ్లాపూర్ జిల్లా గౌరిబిదనూరు ఎస్ఐ రమేష్, అయ్యప్పస్వాములు తెలిపిన మేరకు వివరాలు ఇలా వున్నాయి. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గానికి చెందిన దాదాపు 40 మంది అయ్యప్ప భక్తులు కొన్ని రోజుల క్రితం ఇరుముడి కట్టుకుని పాదయాత్రగా బయలుదేరారు. శనివారం మధ్యాహ్నం హిందూపురం మండలంలోని కిరికెర శ్రీఅయ్యప్పస్వామి సన్నిదానంలో అన్నదానం స్వీకరించి తిరిగి బయలుదేరారు. హిందూపురం–బెంగళూరు ప్రధాన రహదారిలో కర్ణాటకలో గౌరిబిదనూరు పోలీసుస్టేషన్ పరిధిలోని కుడుములకుంట గ్రామం వద్ద రోడ్డు పక్కన వెళుతున్న స్వాములను ఒక్కసారిగా మారుతి 800 కారు ఢీ కొంది. ఆ వెంటనే ప్రమాదానికి కారణమైన వారు కారుతో సహా అక్కడి నుండి పరారయ్యారు. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు రోడ్డు పక్కన వెళుతున్నటికీ కారు డ్రైవర్ అతి వేగంగా నిర్లక్ష్యంగా నడిపి యాక్సిడెంట్ చేశాడని తెలిపారు.

కారు నెంబర్ కెఎ43ఎం6750. వెంటనే స్పందించిన స్థానికులు గౌరిబిదనూరుకు బాధితులను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ దుర్ఘటనలో వెంకటేష్ (55) అక్కడికక్కడే మృతి చెందగా మణికంఠ, ప్రహ్లాదలు తీవ్రంగా గాయపడ్డారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని కారు నెంబర్ ఆధారంగా ఆచూకి కనుగొంటామని వెల్లడించిన కర్ణాటక పోలీసులు.

## జూనియర్ కళాశాల విద్యార్థిని ప్రసవం

### ఆలస్యంగా వెలుగులోనికి, అధికారుల పర్యవేక్షణ లోపం

**విశాఖపట్నం, డిసెంబర్ 9,ప్రభాతవార్త:** స్థానిక మండలకేంద్రంలోని బాలికల వసతి గృహంలో ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని గర్భం దాల్చి హుకుంపేట ప్రభుత్వ హాస్పిటల్‌లో ప్రసవించిన సంఘటన వెలుగులోనికి వచ్చింది. ప్రసవించిన విద్యార్థినికి గురువారం ఉదయం కడుపునొప్పిరావడంతో ఆ విద్యార్థిని తను ప్రేమించిన ప్రేమికుడిని ఫోన్‌లో పిలిపించి స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వెళ్ళారు. పురిటినొప్పులు ఎక్కువగా రావడంతో విద్యార్థిని అక్కడ పాపను ప్రసవించింది. రకస్రావం ఎక్కువ కావడంతో ఆమెను పాడేరు జిల్లా హాస్పిటల్‌కు వైద్యాధికారులు తరలించారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ క్షేమంగానే ఉన్నారు. విద్యార్థిని ఓ బిడ్డను ప్రసవించడంతో ప్రస్తుతం ప్రేమించిన ఆ యువకుడు ఆమెను హాస్పిటల్‌లో వదిలేసి ముఖంచాటేసి వెళ్లిపోయినట్టుగా విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గర్భం దాల్చి 9నెలలపాటు కళాశాలలో ఉంటున్న విషయాన్ని విద్యార్థిని బయటికి ఎవరికీ కూడా చెప్పలేదు. పురిటినొప్పులు రావడంతో ఈ విషయం బయటికి తెలిసిందని కళాశాల సిబ్బంది అంటున్నారు. ఈ సంఘటనపై అధికారులకు ఫిర్యాదచేస్తామని అమ్మాయి తల్లి తండ్రులు వంతల భీమన్న, కాంతమ్మలు హెచ్చరించారు. శనివారం వసతిగృహం వార్డెన్‌ను నిలదీసి ఇంత వ్యవహారాలు జరుగుతున్నా కనీసం మాకు ఎందుకు తెలపలేదని ఆవేదన వ్యక్తం చేసారు. దీనిపై అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ రజని వివరణ ఇస్తూ గిరిజన విద్యార్థి ప్రసవంపై వసతిగృహంలో విద్యార్థులతో శనివారం వివరాలు సేకరించామని ఆమె తెలిపారు.



# దళితులను నట్టేట ముంచిన వైఎస్సార్సీ ప్రభుత్వం

### దళిత రాజధాని చుట్టూ రిజర్వుడ్ నియోజకవర్గాలుండే అమరావతిని నాశనం చేసిన జగన్

### కోడి కత్తి డ్రామాలాడి దళితయువకుడైన శ్రీనివాస్‌ను ఐదేళ్లుగా జైల్లోనే మగ్గేలా చేశారు

### మీడియా సమావేశంలో మాజీ మంత్రి కెఎస్ జవహర్ ఆగ్రహం



**అమరావతి, డిసెంబర్ 9,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం పథకం ప్రకారమే దళితులపై దమనకాండ సాగిస్తోందని మాజీమంత్రి కెఎస్ జవహర్ విమర్శించారు.. నాలుగున్నరేళ్ల వైకాపా ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో దళతులపై 6వేలకు పైగా దాడులు జరిగితే, 28 మందిని హత్యచేశారని అన్నారు. ఆయన అధికారంలోకి రావటానికి పాటుపడిన దళితజాతి రుణాన్ని జగన్‌రెడ్డి ఈవిధంగా తీర్చుకుంటున్నారని దుయ్యబట్టారు. శనివారం ఆయన ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డి నా ఎస్సీలు ,అన్న ప్రతిసారి నాకు కాస్త భయంగా అన్పిస్తోందన్నారు. ఆ మాట అంటూనే ఎన్ని దళిత కుటుంబాలను నాశం చేయబోతున్నారో ఎందరు దళితుల్ని బలితీసుకోబోతున్నారో? అనే భయం కలుగుతోందన్నారు. తాను క్రైస్తవుడినని నమ్మించటానికి తనతల్లికి బైబిల్‌ఇచ్చి దళితుల మధ్యకు పంపిన మోసకారి జగన్ అని అన్నారు. క్రైస్తవాన్ని తనస్వార్ధానికి వాడుకుని పవిత్రమైన మతానికి జగన్‌రెడ్డి మాయని మచ్చ తీసుకొచ్చారని పేర్కొన్నారు. పొరుగువారిపై అబద్ధపు సాక్ష్యం చెప్పకూడదన్న నిబంధనకు విరుద్ధంగా చంద్రబాబుపై అబద్ధపు సాక్ష్యాలు చెప్పి జగన్‌రెడ్డి ఆయన్ని అన్యాయంగా 52 రోజులు జైల్లో ఉంచారన్నారు. ఇలాంటివన్నీ గమనిస్తే జగన్‌రెడ్డికి క్రైస్తవంపై నమ్మకంలేదని అన్పిస్తోందన్నారు. ఇవన్నీ ఒక ఎత్తు అయితే చంద్రబాబు దళితులకోసం తీసుకొచ్చిన పథకాలు మొత్తం రద్దు చేయటం మరో ఎత్తు అని వ్యాఖ్యానించారు.

**దళితయువత ఆశలను నిర్వీర్యం చేసిన సర్కారు:** చంద్రబాబు దళితుల్ని సమాజంలో అగ్రస్థానంలో నిలపటానికి ఆర్థికంగా, సామాజికంగా వారికి చేయూత అందిస్తూ తీసుకొచ్చిన పథకాలన్నింటినీ జగన్ అధికారంలోకి రాగానే రద్దుచేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేన్లను రద్దుచేశాంన్నారు. వాటికి నిధులు కేటాయించకుండా దళితులు తమకాళ్లపై తాము నిలబడేలాఎలాంటి ఆర్థికసాయం చేయకుండా మొక్కుబడిగా దళిత సంక్షేమాన్ని అమలుచేస్తున్నారని ధ్వజమెత్తారు. లిడ్‌క్యాప్ విభాగాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. బెస్ట్ అవైలబుల్ స్కూళ్లను, విదేశీ విద్య వంటివాటిని రద్దుచేశారని జవహర్ గుర్తుచేశారు. దళిత ఆడబిడ్డలకు అందంచాల్సి న పెళ్లికానుక లేకుండా చేశారన్నారు. క్రిస్మస్ కానుకను కూడ రద్దుచేశారని ధ్వజమెత్తారు. దళిత యువతను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించేందుకు చంద్రబాబు ఎస్సీ కార్పొరేషన్, లిడ్‌క్యాప్ ద్వారా రుణాలు అందిస్తే..జగన్‌రెడ్డి నాలుగేళ్లలో ఒక్క దళితుడికి ఒక్క రూపాయి రుణం ఇచ్చిందిలేదన్నారు. చంద్రబాబు దళిత యువతకు ఇన్నోవా కార్లు , జెసిబిలు ,ఇతర వాహనాలు, వివిధ యంత్ర పరికరాలు అందించి వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తే .జగన్‌రెడ్డి అలాంటి పథకాలనుఅన్నింటినీ ఎత్తేసి దళిత యువతను ఎందరూ పనికిరాని వారిగా చేశారన్నారు. జగన్‌రెడ్డిని నమ్మి ఎంఎస్ఎంఇలు పెట్టుకుని రుణాల కోసం ఎదురుచూస్తున్న దళిత యువత ఆశలు అడియాశలు అయ్యాయన్నారు. భూమి కొనుగోలు పథకం కింద చంద్రబాబు భూములుకొని దళితులకు పంచితే , జగన్ ఆ పథకాన్ని కూడ ఎత్తేశారన్నారు. అన్నింటి కంటే ముఖ్యంగా దళిత రాజధాని చుట్టూ రిజర్వుడ్ నియోజకవర్గాలుండే అమరావతిని నాశనం చేసి దళితుల్ని నట్టేట ముంచారన్నారు. కోడి కత్తి డ్రామాలాడి అమాయకుడైన దళిత యువకుడు శ్రీనివాస్‌ను 5ఏళ్లుగా జైల్లోనే మగ్గిపోయేలా చేశారన్నారు. తన ధన దాహంతో కల్తీమద్యం అమ్మిస్తూ దళితుల్నే అధికరంగా బలితీసుకుంటున్నారని అన్నారు. ఇసుక దోపిడీ చేస్తూ దళిత వర్గాలకు ఉపాధిలేకుండా చేసి, వారి పొట్టకొడుతూ తన ఖజానా నింపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మూత్రంపోయించటం, వేధింపులు, దాడులు, హత్యలు, అత్యాచారాలు, తప్పుడు కేసులు ఇవీ జగన్‌రెడ్డి దళితులకు ఇచ్చిన కానుకలు అంటూ ఆవేదన వ్యక్తంచేశారు. దళితుల్ని వేధించే అధికారుల్ని పదోన్నతులతో ఈ ప్రభుత్వం సత్కరిస్తోందని అన్నారు. దళిత వ్యతిరేక విధానాలను మానుకుని ,ఇప్పటికైనా జగన్‌రెడ్డి దళితజాతికి న్యాయం చేయకుంటే. వచ్చే ఎన్నికల్లో ఆ దళితులే అయనకు ,వైకాపా ప్రభుత్వానికి ఘోరీ కడతారని జవహర్ హెచ్చరించారు.

# ఎన్‌టిఆర్ జిల్లాలో టిడిపి ఓట్ల తొలగింపునకు వైఎస్సార్సీ కుట్ర

### మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లాలో తెలుగుదేశం పార్టీకి చెందిన వారి ఓట్ల తొలగింపునకు వైఎస్ఆర్ కాంగ్రెస్ కుట్రచేస్తోందని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ ఆరోపించారు. వాలంటీర్ల ద్వారా టిడిపి సానుభూతిపరుల ఓట్ల తొలగింపుకు అధికారపార్టీ వారు కుటిల యత్నాలు చేస్తున్నారని దీన్ని అడ్డుకునేందుకు అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని మాజీ ఎంఎల్ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ధ్వజమెత్తారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఓటర్ల విషయంలో ఫామ్ 7 దరఖాస్తులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారు నియమనిబంధనలకు విరుద్ధంగా దాఖలు చేస్తు న్నారని జిల్లా కలెక్టర్‌కు లేఖ ద్వారా ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

**ఫారం 7 దరఖాస్తుల విషయంలో అక్రమాలను అడ్డుకోవాలి : ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్:** తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల ఓట్లను తొలగించాలని వైఎస్ఆర్‌సిపి వారు గంపగుత్తుగా ఫారం 7 దరఖాస్తులు ఇస్తున్నారని, ఎన్నికల నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి ఒక ఫారం మాత్రమే ఇచ్చేందుకు అర్హులని, అధికారపార్టీ వారు దుర్మార్గంగా అక్రమంగా వ్యవహరిస్తున్నారని మాజీమంత్రి నెట్టెం రఘురామ్ మండిపడ్డారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల అధికారులు ఎలాంటి ఒత్తిళ్ళకు లొంగకుండా పక్షపాతం లేకుండా పనిచెయ్యాలన్నారు. బూత్‌లెవల్ అధికార్ల స్థాయిలో కాకుండా ప్రతినియోజకవర్గ ఇఆర్ఓ ధృవీకరించిన తర్వాతే ఓటు తొలగించాలని కోరుతూ వెంటనే బిఎల్ఓ, ఇఆర్ఓలకు తగుఆదేశాలు ఇవ్వాలని జిల్లా ఎలక్ట్రోల్ అధికారి అయిన జిల్లా కలెక్టర్‌కు నివేదించినట్లు చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేసిని బిఎల్ఓ, ఉద్యోగల మీద వారిని ప్రోత్సహించిన వారి మీద రాష్ట్ర, జిల్లా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని అవసరమైతే న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయిస్తామని అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా పరిధిలో ఇన్‌ఛార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, బిఎల్ఏలు, బూత్ ఇన్‌ఛార్జిలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.





శనివారం మీడియా సమావేశంలో మాజీ ఎంఎల్ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్, మాజీమంత్రి నెట్టెం రఘురామ్.

**వలంటీర్ల ద్వారా టిడిపి సానుభూతిపరుల ఓట్ల తొలగింపు : టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్:** ఓట్ల చేర్పులు, మార్పులకు తొలగింపులకు అధికారులు నిర్ణయించిన గడువు ముగిసిపోగా ఇప్పటి వరకు బిఎల్ఓలు కానీ అధికారులుకాని పూర్తిగా ఎక్కడా క్షేత్రస్థాయిలో విచారణ చేయలేదని, అధికారపార్టీ వారు వాలంటీర్ల ద్వారా టిడిపి సానుభూతిపరుల ఓట్ల తొలగింపునకు ప్రయత్నించారని శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆరోపించారు. శనివారం తన నివాసంలో టిడిపి స్థానిక నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వలంటీర్లను వాడుకుంటూ టిడి పి సానుభూతి పరుల ఓట్లను తొలగించేందుకు ఫారం 7 దాఖలు చేస్తున్న దుశ్చర్యలను నియంత్రించాలన్నారు. ఎన్నికల్లో గెలిచే శక్తిలేక ఇలాంటి అనైతిక పనులకు పాల్పడుతున్నారని, ఎన్నికల సంఘం వారు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కాగా విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, కట్టా వెంకటనరసింహారావు, కర్రి శేషగిరిరావు (చిన్నా), సయ్యద్ అన్వర్, షేక్ మదార్‌సాహెబ్, మారేపల్లి శౌరి, కళ్యాణపు సూర్యప్రకాశరావు, ఏవిఆర్, పొట్టాబత్తిన గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. కాగా 523 రోజులుగా కొనసాగుతున్న జగ్గయ్యపేట అన్న క్యాంటీన్ మహాయజ్ఞంలో రాజగోపాల్ వితరణతో శనివారం 1078 మంది భోజనం చేసి ఆకలి తీర్చుకున్నారు.



కేకు కట్‌చేస్తున్న పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు

## త్యాగనిరతికి నిదర్శనం సోనియాగాంధీ

**విజయవాడ, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ నేత సోనియాగాంధి నిస్వార్ధ ప్రజాసేవకురాలని త్యాగనిరతికి మరోపేరని ఏపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అన్నారు. శనివారం విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో సోనియాగాంధి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ నేతలతో కలిసి ఆయన కేకును కట్‌చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి క్లిష్టసమయంలో పార్టీ పగ్గాలు చేపట్టిన సోనియాగాంధి పార్టీని విజయవంతంగా నడిపించిన నాయకురాలు అన్నారు. సోనియాగాంధి, మల్లిఖార్జున్ కార్గే, రాహుల్‌గాంది, ప్రియాంక గాంధీల నేతృత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపిస్తామని పునరుద్ఘాటించారు. ఏపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరి శ్రీరామమూర్తి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, పార్టీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పలు జిల్లాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పిసిసి అధ్యక్షుడిగా గిడుగు రుద్రరాజుకు సంవత్సరం పూర్తి:** ఏపి పిసిసి పగ్గాలు చేపట్టి సంవత్సర కాలం పూర్తయింది. కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో ముందుకు తీసుకువెళ్ళడంలో తన దైన శైలిలో గిడుగు రుద్రరాజు విజయం సాధించారు అని శ్రీరామమూర్తి ప్రశంసించారు. ఈ సందర్భంగా పార్టీలో పలువురు చేరికలు జరిగాయి. వారికి గిడుగు రుద్రరాజు కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు.

## 15న గళా పురస్కారాల ప్రదానం

**విజయవాడ, డిసెంబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి :** తెలుగు ప్రసారమాధ్యమాల్లో వ్యాఖ్యాతలుగా, ప్రయోక్తలు, న్యూస్‌రీడర్లుగా పనిచేస్తున్న ప్రతిభావంతులకు ఈనెల 15వతేదీ విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో పురస్కారాలు అందించనున్నట్లు రాష్ట్రఅధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు తెలిపారు. రాష్ట్రఅధికారభాషాసంఘం, ఎన్‌టిఆర్‌జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈకార్యక్రమ వివరాలను శనివారం విజయవాడలోని జిల్లాకలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాకలెక్టర్ డిల్లీరావుతో కలిసి విజయబాబు మీడియాకు వెల్లడించారు. తెలుగుబాషకు సేవ చేస్తున్న వారిని ప్రభుత్వం గుర్తించి సత్కరిస్తున్నట్లు చెప్పారు. మన కోసం మన సంప్రదాయాలు పరిరక్షణ కోసం, మన పాలన కోసం తెలుగుభాష అని భావితరాల అవసరం కోసం ఇంగ్లీష్ అని ఆయన పేర్కొన్నారు. తెలుగుభాషా వికాసానికి కేవలం రచనలు ప్రాతిపదికనే కాకుండా మౌఖికభాషలోనూ ప్రతిభావంతులను సత్కరించేందుకు తెలుగు గళా పురస్కారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆకాశవాణి, దూరదర్శన్, వివిధ ప్రయివేటు చానళ్ళలో పనిచేస్తున్న వారిని ఈపురస్కారాలకు ఎంపిక చేసినట్లు వివరించారు. ఈనెల 19న అనంతపురంలో విస్తృత స్థాయిలో అనంతభాషా వైభవ సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. త్వరలో పత్రికా రచయితలకు అవార్డులు అందిస్తామన్నారు. కలెక్టర్ డిల్లీరావు మాట్లా డుతూ ఈనెల 15వతేదీ సాయం త్రం 5గంటలకు అవార్డులు అందించనున్నట్లు చెప్పారు. తొలిగా 15మందిని ఈపురస్కారాలకు ఎంపిక చేసామన్నారు.



అవార్డుల వివరాలు వెల్లడిస్తున్న పి.విజయబాబు, కలెక్టర్ డిల్లీరావు

# పలివెల ప్రధాన రహదారిపై రైతుల రాస్తారోకో

### ధాన్యం బస్తాల ట్రాక్టర్‌ను రోడ్డుకు అడ్డంగా నిలిపి నిరసన

### తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్

### రెండు గంటల పాటు స్తంభించిన ట్రాఫిక్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం పలివెల ఇటీవల వచ్చిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలంటూ కొత్తపేట మండలం పలివెల వద్ద ప్రధాన రహదారిపై శనివారం సాయంత్రం ధాన్యం బస్తాలతో రైతులు ధర్నాకు దిగారు. ధాన్యం బస్తాలు ఉన్న ట్రాక్టరును రోడ్డుకు అడ్డంగా నిలిపి రాస్తారోకో ప్రారంభించారు. దీంతో అటు అమలాపురం, ఇటు కొత్తపేట వైపు కిలోమీటర్ల దూరం ట్రాఫిక్ స్తంభించింది. వర్షాలకు తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం ఎలాంటి నిబంధనలు లేకుండా మద్దతు ధరకే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి చెప్పినా మిల్లర్లు తీసుకోవడం లేదని, వ్యాపారులు రూ.600 ధర ఇస్తాం అంటున్నారని రైతులు వాపోయారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం తడిచిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎంపిపి మార్గన గంగాధరరావు, తహసీల్దార్ జెడి కిషోర్ బాబు, ఎస్సై జ్వాలా సాగర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ, పోలీసు అధికారులు రైతులతో చర్చలు ప్రారంభించారు. టిడిపి మండల అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు, మండల రైతు సంఘం అధ్యక్షుడు చోడపనీడి భాస్కరరావు, వాడపాలెం సర్పంచ్ త్సామా బాబు, పలివెల టిడిపి నాయకులు సాధే శ్రీను, నల్ల వెంకటరమణ తదితరులు అక్కడికి చేరుకుని రైతులకు మద్దతు తెలిపారు. ఈ సమయంలో వైసిపి , టిడిపి నేతల మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. రైతుల ఆందోళన నేపథ్యంలో పాఠశాలలు, కళాశాలల బస్సులు, ఆర్టీసీ బస్సులతో పాటు వివిధ వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకుని పోవడంతో విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం సుమారు 5 గంటల నుండి 7 గంటల వరకు రైతులు ఆందోళన కొనసాగించారు. తడిచిన ధాన్యానికి క్వింటాలుకు రూ.1530 మద్దతు ధర ఆదివారం నుంచి కొనుగోలు చేస్తామని తహసీల్దార్ కిషోర్‌బాబు హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.





# చట్టబద్ధ పాలనతోనే పౌరహక్కులకు రక్షణ

## రాష్ట్రంలో అక్రమ కేసులు, గృహనిర్బంధాలపై సి.ఎఫ్.డి. అసహనం, వాస్తవాల నిజనిర్ధారణకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు

### 13న విజయవాడలో త్రిసభ్య కమిటీ రౌండ్ టెబుల్ సమావేశం, మీడియా సమావేశంలో సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ప్రతినిధులు

**తిరుపతిరూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యం పరిరక్షణ, పౌర హక్కుల సంరక్షణ రాజ్యాంగ, చట్టబద్ధ పాలన ద్వారా సుసాధ్యమని సిటిజన్ ఫర్ డెమోక్రసీ సంస్థ ప్రధాన కార్యదర్శి, మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డాక్టర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ తెలియజేసారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధ పాలన, నిష్పాక్షిక స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికలు జరగడానికి వీలుగా తమవంతు కృషి చేస్తున్నామని, అందులో భాగంగానే అక్రమ కేసులపై దృష్టి సారించడం జరిగిందన్నారు. పౌర హక్కులకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రభుత్వంతో పాటు పౌరులు కూడా కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల నాయకులపై కార్యకర్తలపై ఇటీవల పెడుతున్న పోలీసు కేసులలోని వాస్తవాల నిజనిర్ధారణ కోసం ఒక త్రిసభ్య కమిటిని ఏర్పాటు చేస్తూ 'సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ' సంస్థ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇటీవల ప్రతిపక్ష రాజకీయ పక్షాల ప్రజాసంఘాల కార్యకర్తలపై పోలీసులు ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమ కేసులు పెడుతున్న సంఘటనలపై సి.ఎఫ్.డి. ఆందోళన వ్యక్తం చేసింది. రాజకీయ భిన్నాభిప్రాయాలను, రాజకీయ విమర్శలను సహించలేని ఒక అసహన వాతావరణం రాష్ట్రంలో పెరిగిపోవడంపై సి.ఎఫ్.డి. తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ కార్యదర్శి, మాజీ చీఫ్ సెక్రటరీ ఎల్.వి. సుబ్రమణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలో పలు పట్టణాలలో పోలీసు యాక్ట్ సెక్షన్ 30 నిబంధనలను నిరవధికంగా పొడిగించడం, రాజకీయ పార్టీల ప్రజా సమీకరణలను అడ్డుకోవడం, ఆందోళనల నేపథ్యంలో వివిధ పార్టీల, ప్రజాసంఘాల నేతలను ముందస్తు గృహ నిర్బంధాలు చేయడం, అక్రమంగా నిర్బంధించడం ఒక సర్వసాధారణ వ్యవహారంగా మారడంపై సి.ఎఫ్.డి అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిపారు. పోలీసు వ్యవస్థను అధికార పార్టీ దుర్వినియోగం చేస్తోందని, అందులో భాగంగానే వందలాది మంది ప్రతిపక్షాల కార్యకర్తలపై ఆధారాలు లేకుండా క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. సి.ఎఫ్.డి. ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డి.జి.పిగా పని చేసిన సీనియర్ ఐ.పి.ఎస్ అధికారి ఎం.వి. భాస్కర్‌రావు, ఆంధ్రప్రదేశ్ పూర్వ అడిషనల్ అడ్వకేట్ జనరల్ అనగాని సత్యప్రసాద్, హిందూ దినపత్రిక విజయవాడ ఎడిషన్ పూర్వ రెసిడెంట్ ఎడిటర్ వెంకటేశ్వర్లు సభ్యులుగా ఉంటారని తెలిపారు.

త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 13న విజయవాడలో రౌండ్ టెబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత పక్షాలు, బాధితులు పాల్గొని తమ అభిప్రాయాలను త్రిసభ్య కమిటీకి తెలియజేయవచ్చునని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో రాజకీయ పార్టీలు తమ కార్యకలాపాలను, ప్రచారాలను స్వేచ్ఛగా నిర్వహించుకునే విధంగా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని సూచించారు. తిరుపతి బైరాగిపట్టేడలోని గంధమనేని శివయ్య భవన్‌లో ఆదివారం సాయంత్రం 4గంటలకు సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ సమావేశం ఉంటుందని, పౌరులు పాల్గొని, వాళ్ళ అభిప్రాయాలను తెలియజేయవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఐ.పి.ఎస్ అధికారి యం.వి.కృష్ణారావు, రిటైర్డ్ ఐ.ఆర్.ఎస్ రఘు తదితరులు పాల్గొన్నారు.



శనివారం తిరుపతిలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్నసిటిజన్ ఫర్ డెమోక్రసీ సంస్థ ప్రతినిధులు


కార్మికశాఖ అధికారుల సమావేశంలో ప్రసంగిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

# నిర్మాణకార్మికుల సంక్షేమ బోర్డు సెస్ వసూలు చేయాలి: కలెక్టర్ డిల్లీరావు

**విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 9, ప్రభాతవార్త :** భవననిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు సకాలంలో సెస్ చేరేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఎన్‌టిఆర్‌జిలా కలెక్టర్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. ఈమేరకు విజయవాడలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ భవననిర్మాణాలు చేపట్టే యజమానుల నుండి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సెస్‌ను వసూలు చేయాలని ఆ మొత్తం ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని ప్రభుత్వ రంగసంస్థలు, కాంట్రాక్టర్‌ల ద్వారా నిర్మాణ పనుల కోసం కాంట్రాక్టర్‌లు, ఎగ్జిక్యూటివ్ ఏజన్సీలకు చెల్లించాల్సిన బిల్లులనుండి, ఒకశాతం సెస్‌ను మినహాయించి బోర్డుకు జమచేయాలని అధికారులను అదేశించారు. భవననిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం బోర్డు కృషిచేస్తుందని ఆయన తెలిపారు. సెస్ వసూలు వివరాలను అడిగి తెలుసుకున్న ఆయన పెండింగ్ సెస్‌ను త్వరితగతిన వసూలు చేసి బోర్డుకు జమచేయాలని సూచించారు. ప్రగతి నివేదికలను ఎప్పటికప్పుడు ఉపకార్మిక కమిషనర్‌కు పంపిచాలని ఆదేశించారు. ఈసమావేశంలో ఉపకార్మిక కమిషనర్‌సిహెచ్.ఆశారాణి, అసిస్టెంట్ కమిషనర్ పి.విష్ణు,అధికారులు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ పుట్టినరోజు తెలంగాణకు పండుగ రోజు

- ఆమె రూపంలో తెలంగాణ తల్లి భరోసా
- ఇందిరమ్మ రాజ్యస్థాపన కోసం నా బాధ్యత నిర్వర్తిస్తా
- జన్మదిన వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి


శనివారం సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా గాంధీభవన్‌లో మాజీ ఎంపి విహెచ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి, మాణిక్‌రావుఠాక్రే తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** సోనియాగాంధీ పుట్టిన రోజు తెలంగాణ ప్రజలకు పండగరోజు, 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ఆమె చొరవతో ప్రారంభమైంది అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో సోనియాగాంధీ 78 పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎంపి వి. హనుమంతరావు 78 కిలోల కేక్‌ను సిద్ధం చేయగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎఐసిసి ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే మంత్రులు కేక్ కట్‌చేసి సంబరాలు జరిపినారు.

ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లా డుతూ తెలంగాణ తల్లి ఎలా వుంటుందో మనం చూడలేదని కానీ సోనియాగాంధీ మాత్రం ఆ తల్లి రూపంలో మనకు భరోసాను ఇచ్చిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేయాలనే ఉక్కు సంకల్పంతో సోనియాగాంధీ ఉండటం వల్లే 60 ఏళ్ళ స్వప్నం సాకారమైందని ఆయన చెప్పారు. ప్రజల ఆకాం క్షలు నెరవేర్చుతూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వేగిరపరుస్తూ ఇందిరమ్మ రాజ్యం స్థాపించి ప్రజలు నాకిచ్చిన బాధ్యతను సంపూర్ణంగా నెర వేర్చుతానని ఆయన హామి ఇచ్చారు.

తెలంగాణ ప్రజలు కృతజ్ఞతపూర్వకంగా వుంటారని మొన్నటి ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయని ఆయన భాష్యం చెప్పారు. ప్రజలకు సేవకుడిగా పనిచేస్తానని ఆయన తెలిపారు. ప్రజల ఆకాం క్షలకు అనుగుణంగానే పరిపాలన కొనసాగుతుంది. కార్యకర్తల కష్టం, త్యాగంతోనే అధికారంలోకి వచ్చామని అన్నారు. కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారికి కాంగ్రెస్ అండగా ఉంటందని రేవంత్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క, మంత్రులు కొమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండ సురేఖ, తుమ్మల నాగేశ్వ ర్ రావు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్, కోదండరెడ్డి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

**సిఎం హోదాలో**

**తొలిసారి గాంధీభవన్ వచ్చిన రేవంత్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తొలిసారి గాంధీభవన్‌కు సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చారు. ఉదయం తొమ్మిదిన్నరకు ఆయన గాంధీభవన్‌కు చేరుకోగా సేవాదళ్ కార్యకర్తలు ఆయనకు గౌరవ వందనం ఇచ్చారు.

**గాంధీభవన్‌లో సోనియా జన్మదిన వేడుకలు**

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు గాంధీభవన్‌లో జరిగాయి. మధ్యాహ్నం 12గంటలకు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నాగర్‌కర్నూల్ మాజీ లోక్‌సభ సభ్యులు మల్లు రవి కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుకున్నారు.

**యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుక**

గాంధీభవన్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి ఆధ్వర్యంలలో జరిపారు. తెలంగాణలలో సూర్యచంద్రులు వున్నంతకాలం సోనియాగాంధీ ప్రజల గుండెల్లో వుంటారని శివసేనరెడ్డి అన్నారు. స్వరాష్ట్ర ఏర్పాటుకు పునాది పడ్డరోజు ఇది అని ఆయన అన్నారు. యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఆసుపత్రులలో పండ్లు పాలు పంపిణీచేశారు.



భూమి పట్టా అందచేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

# అర్హులైన ప్రతి పేదవానికి భూ పంపిణీ

## ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**నార్పల రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి పేదవాడికి భూమిని పంపిణీ చేయాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నియోజకవర్గం స్థాయి భూ పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 424 ఎకరాలకు సంబంధించి పట్టాలను 302 మందికి అందచేశారు. 2003 ముందు ఇచ్చి అసైన్మె ంట్ అయిన 1413 ఎకరాలకు సంబంధించిన 708 మందికి నిషేదిత భూముల జాబితా నుండి తొలగించి అమ్ముకునే హక్కు పత్రాలను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అనుభవజ్ఞుడినని చెప్పుకునే చంద్రబాబునాయుడు పేదవారికి భూహక్కు కల్పించాలనే ఆలోచన ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దమనసుతో ఆలోచన చేసి అర్హులైన ప్రతి పేదవాడికి భూ హక్కు కల్పిస్తున్నారన్నారు. భూముల వివాదాల్లో నలిగిపోతున్న వారికి జగనన్న భూ సర్వే, భూ రక్ష కింద వివాదాలకు తావు లేకుండా భూ సర్వే చేపించారన్నారు. గతంలో భూ పంపిణీ ద్వారా ఇచ్చిన భూములను అమ్ముకునే పరిస్థితిలో లేని పేదవాడికి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న భూమిని అమ్ముకునే హక్కు కల్పించిన ఘనత జగనన్నకు దక్కుతుందన్నారు. గత పాలకుల నిర్వాకంతో పేదలు అన్ని రంగాల్లో వెనుకబడి తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. జగనన్న నాలుగున్నర ఏళ్ల పాలనలో పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా పేదలే అర్హతగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. సంక్షేమం, అభివృద్ధి తాము ఇది చేశామని ధైర్యంగా చెబుతున్నామని గత పాలకులు ఏమి చేశారో చెప్పే ధైర్యం వుందా అని ప్రశ్నించారు. రానున్న కాలంలో సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే మరలా మన ప్రభుత్వానికి మద్దతు పలకాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, ఎంఎస్‌ఎం ఈ రాష్ట్ర డైరెక్టర్ నిట్టూరు రఘునాథరెడ్డి, జెడ్‌పివైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, మిద్దె కుళ్లాయప్ప, మండల అధికారులు, సచివాలయం సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుని నిర్లక్ష్యంతో వేములవాడ ఆస్పత్రిలో పసికందు మృతి

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ ఏరియా ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా గర్భంలోనే మరణించిన ఘటన వేములవాడలో చోటు చేసుకుంది. వైద్యుల కారణంగానే శిశువు మరణించాడని బంధువులు ఆసుపత్రి ముందు నిరసన వ్యక్తం చేశారు. బోయినపల్లి మండలం జగ్గారావుపల్లి గ్రామానికి చెందిన అమూల్య కాన్పు కోసం వేములవాడ ఏరియా ఆసుపత్రికి మూడు రోజుల క్రితం వచ్చింది. ఆపరేషన్ చేసి డెలివరీ చేయాలని బంధువులు వైద్యులను కోరగా డాక్టర్ బందుబాటులో లేదని సిబ్బంది చెప్పినట్లు బంధువులు ఆరోపించారు. అప్పటికే తీవ్ర కడుపునొప్పితో బాధ పడుతున్న అమూల్యను వైద్యులు గమనించి ఆపరేషన్‌చేసి శిశువును బయటకు తీయడంతో కడుపులోనే శిశువు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో కోపోద్రిక్తులైన బంధువులు వైద్యుల నిర్లక్ష్యం కారణగానే శిశువు మృతి చెందిందని ఆస్పత్రిముందు నిరసనవ్యక్తం చేశారు.బాధ్యులైన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎమ్మెల్యే కడియం వ్యాఖ్యలను ఖండిస్తున్నాం: రఘునందన్‌రావు

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యాఖ్యలను బిజెపి ఖండిస్తుందని ఆ పార్టీ సీనియర్ నేత రఘునందన్‌రావు అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడారు. కడియం శ్రీహరి సీనియర్ శాసనసభ్యుడిగా ఈ వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఈ వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతం అన్నారు. ఎంఐఎంతో బిఆర్‌ఎస్ అంటకాగితే మాకు సంబంధం లేదన్నారు. ప్రజస్వామ్య యుతంగా బిజెపి ప్రతిపక్ష పాత్రను పోషిస్తుంద న్నారు. సోషల్ మీడియాలో సొంత పార్టీ కార్యకర్తలు వ్యక్తిగతంగా వ్యాఖ్యలు చేయకూడ దన్నారు. పార్టీకి వ్యతిరేకంగా పెడుతున్న పోస్టులను పార్టీ గమనిస్తుందన్నారు. తాను చేసిన పోస్టు కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు పెట్టానని, దానిలో తప్పు అర్ధం తీసుకోవాల్సి పనిచేయలేదన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో ఇఓ పరిశీలన

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** బెజవాడ దుర్గమ్మ ను దర్శించుకోటానికి వస్తున్న భక్తులకు అందుతున్న సౌకర్యాలపై ఇఓ కెఎస్ రామారావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ ప్రాంగణమంతా పర్యటించి ప్రసాదాలు, ధూప,దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ


ప్రసాదాల నాణ్యత, ఆలయ నిర్వహణను పరిశీలిస్తున్న ఇఓ కెఎస్ రామారావు

క్యూలైన్లు, పారిశుద్ధ్యం తదితర అంశాలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు.

**కార్తీకంలో సహస్ర లింగార్చనతో లోకక్షేమం :**

దుర్గమ్మ ఆలయంలో పవిత్ర కార్తీకమాసంలో అర్చకస్వాములు లోకంసంక్షేమంగా వుండాలని ప్రార్ధిస్తూ వేదోక ంగా సహస్ర లింగార్చనను శనివారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్రలింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.

**దుర్గమ్మ సేవలో సిఎం కార్యదర్శి**

దుర్గమ్మను శుక్రవారం ఏపి సిఎం కార్యదర్శి రేవు ముత్యాలరాజు దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శనఏర్పాట్లు చేసిన ఇఓ కెఎస్ రామారావు అనంతరం దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేష వస్త్రం అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# బిసిలకు మంత్రివర్గంలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలి

## తొలగించిన 26 కులాలను మళ్లీ బిసి జాబితాలో చేర్చాలి

### ఎంపి ఆర్.కృష్ణయ్య పిలుపు

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 9, ప్రభాతవార్త:** గత ప్రభుత్వం బిసి జాబితా నుంచి తొలగించిన 26 కులాలను నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తిరిగి బిసి జాబితాలో చేర్చాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కోరారు. రేవంత్‌రెడ్డికి ఆర్.కృష్ణయ్యతోపాటు 13 బిసి సంఘాలు సంపూర్ణంగా మద్దతు ప్రకటిం చాయి. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రాష్ట్రం తొలగించిన 26 బిసి కులాల పోరాట సమితి అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వం వల్ల 26 బిసి కులాలకు తీరని అన్యాయం జరిగిందని, న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొం దని, ఆ ప్రకారంగా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. రేవంత్‌రెడ్డి సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత ఆయన హుందాతనం, ప్రవర్తి స్తున్న తీరు, ప్రజా సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ప్రజా దర్బారు వంటి పనులు ప్రజా ప్రభుత్వ గోప్పతనానికి నిదర్శనమన్నారు. గత ప్రభుత్వం నిరంకుశంగా, ప్రజావ్యతిరేకంగా ప్రవర్తించడంతో పాటు, బిసిలను పూర్తిగా అణగదొక్కిందని, బిసి సంఘాలు, నిరుద్యోగులు ఆనేక పోరా టాలు చేసి కెసిఆర్ ప్రభుత్వాన్ని ఓడించి తగిన బుద్ధి చెప్పారని ఆయన గుర్తు చేశారు.

రేవంత్‌రెడ్డి తన మంత్రి వర్గంలో బిసిలకు తగిన న్యాయం చేయాలని, జనాభా ప్రాతిపదికన మంత్రి పదవులు కేటాయించాలని, పంచాయితీరాజ్ రిజర్వేషన్‌లు 20 శాతం నుంచి 40 శాతంకు పెంచాలని, జనాభా గణనలో కులగణన చేపట్టాలని కోరారు.

చట్ట సభలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13, 14 తేదీలలో 'చలో ఢిల్లీ' ఆందోళన చేపడుతున్నామని చెప్పారు.

ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ కెసిఆర్ తొలగించిన 26 కులాల ప్రజలు విద్యా, ఉద్యోగ, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అందక దశాబ్దం పాటు తీవ్ర ఇబ్బందులకు గురైనారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బిసి నాయకులు గుజ్జ కృష్ణ, నీల వెంకటేశ్, కోట్ల శ్రీనివాస్, వేముల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో రామకృష్ణ, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ తదితరులు

# కెటిపిఎస్ టర్బైన్ జనరేటర్‌లో అగ్నిప్రమాదం

- మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది
- తప్పిన పెనుప్రమాదం



**కొత్తగూడెం, డిసెంబరు 9, ప్రభాతవార్త:** పాల్వంచలోని కేటీపీఎస్ ఆరోదశ 11వ యూనిట్‌లో ఓవరాల్ పనులు పూర్తి చేసుకొని లైటప్ చేసే క్రమంలో టర్బైన్ జనరేటర్‌లో అకస్మాత్తుగా మంటలు ఎగిసిపడ్డాయి. అసలు ఏం జరిగింది... ఇది ఎలా సంభవించిందో అర్ధం కాక అధికారులు ఒక్కసారిగా అవాక్కయ్యారు... వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో మంటలను అదుపు చేశారు... ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... కేటీపీఎస్ ఆరో దశ 11వ యూనిట్‌లోని 500 మెగావాట్ల ఉత్పత్తిని నవంబర్ 16వ తేదీన ఆపివేసి యూనిట్‌లో ఓవరాల్ పనులు చేపట్టారు. యూనిట్‌లోని అన్ని విభాగాల్లో పనులన్నీ పూర్తి చేసి యూనిట్ సక్రమంగా నడుస్తుందని నిర్ధారణకు వచ్చిన తర్వాత ఉత్పత్తికి శ్రీకారం చుట్టారు. ప్రధానంగా బాయిలర్, టర్బైన్, జనరేటర్, ఈఎస్‌టీ విభాగాల్లో గతంలో తలెత్తిన సాంకేతిక సమస్యలను పరిగణలోకి తీసుకొని 22 రోజుల పాటు ఈ పనులన్నింటిని పూర్తి చేశారు. ఓవరాల్ పనుల సమయంలో జనరేటర్ చుట్టుపక్కల యూనిట్‌కు సంబంధించిన ఆయిల్ పడిపోయింది. దీంతో వేస్టు మెటీరియల్‌కు ప్రమాదశాత్తు నిప్పంటుకొని మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన అధికారులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించి వాటిని ఆర్పివేశారు. యూనిట్‌లో పొరపాటున మంటలు అంటుకున్నాయని, ఎలాంటి ప్రమాదం లేదని, యూనిట్‌ను తిరిగి రన్నింగ్‌లోకి తెచ్చామని సీఈ మీడియాకు చెప్పారు.

# రూ.670 కోట్లను సేకరించిన ఇండియా గ్రిడ్

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** విద్యుత్ నిర్వహణా సంస్థ ఇండియా గ్రిడ్ ట్రస్ట్ సంస్థాగత ప్లేస్‌మెంట్ ద్వారా 670 కోట్ల రూపాయలు సమీకరించింది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో వీటి వివరాలను వెల్లడించింది. ఈ నెల 5వ తేదీ ప్రారంభించిన ఐపీ ద్వారా పెట్టుబడిదారుల నుండి బలమైన డిమాండ్‌ను అందుకుంది. ఇంతకు ముందుకు సెప్టెంబరు నెలలో ఇండియా గ్రిడ్ ట్రస్ట్ ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా 400 కోట్ల రూపాయలకు పైగా సేకరించింది. తాజాగా ముగిసిన ప్లేస్‌మెంట్ ద్వారా ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 1,070 కోట్ల రూపాయల మేర ఈక్విటీ ఫండ్‌లను విజయవంతంగా సేకరించినట్లయింది. ఈ నిధుల సమీకరణ చాలా వరకూ తమ రుణాలను తగ్గించడానికి ఉపయోగపడుతుందని స్పష్టం చేసింది. అలాగే తమ యూనిట్ హోల్డర్ బేస్‌ను మరింత విస్తరించడానికి సహాయపడతాయని ఇండియా గ్రిడ్ ట్రస్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హర్ష్‌షా వెల్లడించారు.






ప్రముఖ ఓటిటి మాధ్యమాల్లో ఒకటైన నెట్‌ఫ్లిక్స్ సంస్థ అధినేత టెడ్ సారండోస్ ప్రస్తుతం హైదరాబాద్‌లో తన బృందంతో కలిసి పలువురు సినీ ప్రముఖులను కలుస్తున్నారు. ఇప్పటికే సూపర్‌స్టార్ మహేష్‌బాబు, మెగాస్టార్‌చిరంజీవి, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, నాగచైతన్య ,రాజమౌళి వంటి ప్రముఖులను కలిశారు. అనంతరం ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్‌లను కూడ ప్రత్యేకంగా కలిశారు. ప్రభాస్‌తో కల్కి 2898 ఏడీ కూడా ఉండగా, అల్లు అర్జున్‌తో పుష్ప2 టీం ఉంది.. వీరందరినీ ఈ టీం కలిసిన ఫొటోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతునాయి.

# సెకండ్ సింగిల్ రిలీజ్ డేట్

విక్టరీ వెంకటేష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం సైంధవ్..ఈచిత్రంలో శ్రద్ధశ్రీనాథ్ హీరోయిన్‌గా నటిస్తోంది ..యువదర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందుతోంది.. యాక్షన్, థ్రిల్లింగ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఈచిత్రంలో బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ విలన్‌గా నటిస్తున్నారు. కీలకపాత్రల్లో ఆర్య, రుహాని శర్మ, ఆండ్రియా, జయప్రకాష్ నటిస్తున్నారు. ఇప్పటికే




ఈమూవీనుంచి విడుదలైన ఫస్ట్ లుక్ టీజర్‌కు , ఫస్ట్‌సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈ మూవీనుంచి సరదా సరదాగా అనే పల్లవితో సాగే సెకండ్ సాంగ్‌ను డిసెంబర్ 11న విడుదల చేయనున్నట్టు మేకర్స్ శనివారం రాత్రి తెలిపారు. ఈమేరకు ఒక పోస్టర్‌ను కూడ విడుదల చేశారు. వెంకటేష్ పవర్‌ఫుల్ రోల్‌లో కన్పించనున్న ఈమూవీని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ బోయినపల్లి నిర్మిస్తున్నారు. ఈచిత్రాన్ని సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# నాగచైతన్య 'తండేల్' మూవీ ప్రారంభం

యువసామ్రాట్ నాగచైతన్య అక్కినేని, దర్శకుడు చందూ మొండేటి గీతాఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసునిర్మించనున్న క్రేజీ ప్రాజెక్టు 'తండేల్' .. కోసం ముచ్చట గా మూడోసారి చేతులు కలిపారు. నాగచైతన్యకు హయ్యెస్ట్ బడ్జెట్ చిత్రమిది. తండేల్ శనివారం గ్రాండ్ ముహూర్తం వేడుకను జరుపుకుంది. కింగ్ నాగార్జున , విక్టరీ వెంకటేష్ , పలువురు సినీ ప్రముఖులు ఈ పూజాకార్యక్రమానికి హాజరయ్యారు. తొలి సన్నివేశానికి నాగార్జున కెమెరా స్విచ్చాన్ చేయగా, వెంకటేష్ క్లాప్ ఇచ్చారు. అల్లు అరవింద్ స్క్రిప్టును దర్శకుడికి అందజేశారు. మూవీ గ్రాండ్ లాంచింగ్ ఈవెంట్‌లో నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడారు. ఈచిత్రం ఇవాళ ప్రారంభం కావటం ఆనందంగా ఉందన్నారు. మా హీరో దర్శకుడు ఎపుడు షూటింగ్ అనే కంగారు లేకుండా ఈకథని మనం అనుకున్న స్థాయిలో అద్భుతంగా చూపించాలనే దానిపై దృష్టిపెట్టారన్నారు. ఈ కథని ఒక వరల్డ్ లోకి తీసుకెళ్లి చూపించాలన్నారు. ఆవరల్డ్ క్రియేట్ చేయటానికి అన్ని జాగ్రత్తలు తీసుకున్నా మన్నారు. ఒక సినిమాహిట్ అయితే దర్శకుడికి చాలా అవకాశాలు వస్తాయని, కానీ ఎన్ని ఆఫర్లు వచ్చినా ఇచ్చిన కమిట్‌మెంట్ కోసం గీతాఆర్ట్స్ లోనే సినిమా చేయాలని నిర్ణయించుకుని , ఈకథకు నాగచైతన్య సరిపోతారని ఆయన్ని దగ్గరకి తీసుకెళ్లినపుడు ఆయన ఎక్స యిట్ అయ్యారన్నారు. హీరో నాగచైత న్య మాట్లాడుతూ, ఏడాదిన్నరగా ఈ కథతో ట్రావెల్ అవుతూవస్తున్నామన్నారు. ప్రీప్రొడక్షన్‌లో ప్రతి అడుగుని చాలా ఎంజాయ్ చేశానని అన్నారు. చాలా కొలబరేటివ్‌గా పనులు జరిగాయన్నారు. శ్రీకాకుళం వెళ్లి మత్స్యకార కుటుంబాలని కలవటం ,చందూ,నేను కథపై చర్చించటం ,శ్రీకాకుళం యాసపై వర్క్ అవుట్‌చేయటం చాలా విషయాలపై ప్రత్యేక దృష్టితో పనిచేశా మన్నారు. ఏసినిమాకు



ఇంత ప్లానింగ్‌తో ముందుకు వెళ్లలేదన్నారు. ఈ ప్రాసెస్‌ను చాలా బాగా ఎంజాయ్ చేస్తూవచ్చానన్నారు. ఇది ప్రతిసినిమాలా కాదని, చాలా ప్రత్యేకమైందన్నారు. బలమైన కథ, కావాల్సిన సమయం తీసుకుని పక్కాగా ప్లాన్ చేసుకునివెళ్దామని అరవింద్‌గారు ముందు నుంచి మమ్మల్ని ఎంతగానో ప్రోత్సహించారన్నారు. కథకు కావాల్సిన బడ్జెట్ సపోర్ట్ ఇస్తున్న అరవింద్‌గారికి ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో నిర్మాత బన్నీవాసు, సాయిపల్లవి, దర్శకుడు చందూ మొండేటి తదితరులు మాట్లాడారు.

# 'గుంటూరు కారం' రెండో పాట విశేషాలు

సూపర్‌స్టార్ మహేష్‌బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ గుంటూరు కారం..ఈచిత్రంలో రమ్యకృష్ణ, ప్రకాష్‌రాజ్, జయరాం, జగపతి బాబు ,రఘుబాబు ,సునీల్, బ్రహ్మానందం వంటివారు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. హారిక, హాసిని క్రియేషన్స్ సంస్థ ఈమూవీని గ్రాండ్‌గా నిర్మిస్తోంది. శ్రీలీల, మీనాక్షిచౌదరి హీరోయిన్లుగా నటిస్తు న్నారు. ఈచిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవల విడుదలైన తొలిసాంగ్ ధమ్ మసాలా అందరినీ ఎంతో ఆకట్టుకుంది .ఓ మై బేబీ..అనే పల్లవితో సాగే సెకండ్ సాంగ్ ప్రోమోను డిసెంబర్ 11న సాయంత్రం 4.04 గంటలకు అలాగే, ఫుల్ లిరికల్ వీడియోను డిసెంబర్ 13న విడుదల చేయనున్నట్టు మేకర్స్ శనివారం సాయంత్రం ఒక పోస్టర్ ద్వారా అనౌన్స్‌చేశారు. సూపర్‌స్టార్ మహేష్‌బాబు బుగ్గపై శ్రీలీల ముద్దుపెడుతున్న ఈ సెకండ్ సాంగ్ రొమాంటిక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది .ఈచిత్రం వచ్చే ఏడాది జనవరి 12న భారీస్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# సందీప్ కిషన్ మళ్లీ ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి..

హీరో సందీప్ కిషన్ , క్రియేటివ్ డైరెక్టర్ విఐ ఆనంద్‌దర్శకత్వంలో ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో చేస్తున్న చిత్రం 'ఊరు పేరు భైరవకోన'తో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధంగా ఉన్నారు. ఇపుడు ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం 26 కోసం మళ్లీ జతకట్టారు. సందీప్ కిషన్‌తో సివి కుమార్ ఈప్రాజెక్టుకు దర్శకత్వం వహిస్తునాననరు. ప్రాజెక్ట్ జెడ్, మాయవన్ వరల్డ్‌లో సెట్‌చేయబడిన ఈ సైన్స్ యాక్షన్ థ్రిల్లర్ ..దీనికి సీక్వెల్ ఈచిత్రానికి మాయావన్‌అని టైటిల్ పెట్టారు. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రై.లి సమర్పణలో రాంబ్రహ్మం సుంకర ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని



నిర్మిస్తున్నారు. కిశోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ధర్మ ప్రొడక్షన్స్ మొదటి ఓటిటి చిత్రం గిల్టీతో తన నటనను ప్రారంభించి , ఆ తర్వాత విమర్శకుల ప్రశంసలు పొందిన అంథాలజీ సిరీస్ రే. స్ట్రీమింగ్‌సిరీస్ మోనికా ఓ మై డార్లింగ్‌లో నటించి గుర్తింపు తెచ్చుకున్న ఆకాంక్ష రంజన్ కపూర్ . ఈచిత్రంలో సందీప్‌కిషన్‌కు జోడీగా నటిస్తున్నారు. పైన పేర్కొన్న ఓటిటి కంటెంట్‌తో ఇప్పటికే తన నటనా నైపుణ్యాన్ని నిరూపించుకున్న ఆకాంక్ష రంజన్ కపూర్ మాయావన్‌తో వెండితెర ఎంట్రీ ఇస్తున్నారు. టాప్‌క్లాస్ ప్రొడక్షన్, టెక్నికల్ స్టాండర్‌నడ్స‌తో హైబడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రమిది. సూపర్‌విలన్‌తో ఒక సామాన్యుడి ఘర్షణ కథగా ఉండ బోతోంది. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. మరిన్నివివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.




# 'పిండం' మూవీ మరో ఎత్తు:

ప్రముఖ హీరో శ్రీరామ్, ఖుషీ రవిజంటగా నటించిన చిత్రం పిండం... ఈసినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి ఈచిత్రాన్ని నిర్మించారు. ఈసినిమా డిసెంబర్ 15న ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదల కానుంది.ఈనేపథ్యంలో దర్శకుడు సాయికిరణ్ దైదా మీడియాతో మాట్లాడారు.

**అసలు ఈసినిమా కథ ఎలా ఉండబోతుంది?**

నల్గొండజిల్లాలో ఒక ఘటన జరిగింది.. అది మా నాయనమ్మ చెప్పటంవల్ల నాకు గుర్తిండిపోయింది.దానిచుట్టూ కథ అల్లుకుని ,ఎలాంటి సినిమా తీస్తే బాగుంటుందని అన్పించింది. దీనికిహారర్ జానర్‌లో తోడైతే బాగుంటుందనే ఆలోచనతో పిండం సినిమా స్టార్ట్‌చేశాను. యదార్ధ సంఘటన చుట్టూ కల్పిత కథ అల్లుకోవటం జరిగింది. ప్రేక్షకులు హారర్ జానర్ చిత్రాలు చూడటానికి వచ్చేది భయపడటం కోసమే.. ఆ హారర్ అనుభూతిని కల్గించి, భయం ఇవ్వాలి.. ఇది నా మొదటి సినిమాకాబట్టి భారీ తారాగణం ఉండదు. కథ బలంగా ఉండాలి. దాన్ని దృష్టిలోపెట్టుకుని స్క్రిప్టును ఎంతో శ్రద్ధగా



రాసుకోవటం జరిగింది. హారర్ సినిమా కాబట్టి ప్రేక్షకులను భయపెట్టే సన్నివేశాల మీద ప్రత్యేక దృష్టిపెట్టాను. సినిమా మొత్తం పూర్తయ్యాక సినిమా చూసుకుని విజయం పట్ల మరింత నమ్మకం కలిగింది. అపుడే ప్రచార క్యాక్రమాలను స్టార్ట్‌చేశాం.

**'పిండం' అనే టైటిల్ పెట్టాటానికి కారణం?**

పిండం అంటే రెండు అర్ధాలు ఉన్నాయి. కడుపులో బిడ్డ పెరుగుతున్నపుడు పిండాకారం అంటారు. అలాగే ఒక మనిషి చనిపోయాక పెట్టేది పిండం అనే అంటాం.. అసలు అది ఏంటి అనేది సినిమా చూస్తే తెలుస్తుంది. ఎందుకంటే కథలో కోర్‌పాయింట్ అదే . నేను కథ రాసుకున్నపుడే పిండం టైటిల్ అనుకున్నాం. ఇలాంటి నెగటివ్ టైటిల్ ఎందుకు ,అసలే ఇండస్ట్రీలో సెంటిమెంట్స్ ఎక్కువ అని నా టీం కూడ టైటిల్ మార్చమంది. అయితే ఒక మూఢ నమ్మకాన్ని పట్టుకుని, కథకిసరిగ్గా సరిపోయే టైటిల్‌ను కాదని వేరే టైటిల్‌పెట్టటం నాకు కరెక్టు కాదని అన్పించింది. సినిమా చూశాక అందరూ అంటారు. ఇదే ఈ సినిమాకు కరెక్ట్‌టైటల్‌అని .. భవిష్యత్‌లో కూడ నేను ఏ సినిమా చేసినా కథకు సరిపోయే టైటిల్ పెడతాను.

**మొదటి సినిమా కోన వెంకట్‌తో చేయాల్సిఉంది కదా?**


కోన వెంకట్‌గారు నాకు యుఎస్‌లో పరిచయం .ఒకసారి ఆయనకు నేను రాసుకున్న క్రైమ్‌కామెడీ కథ చెప్పాను. ఆ కథ కోనగారికి నచ్చింది. అన్నీ ఆయనే దగ్గరుండి చూసుకున్నారు. దానికి సిద్దు జొన్నలగడ్డ హీరో .డల్లాస్‌లోనే షూటింగ్ జరగాల్సిఉంది. కానీ అపుడు కోవిడ్‌కారణంగా కుదరలేదు. ఆతర్వాత డీజే టిల్లు సినిమా వచ్చి సిద్దు ఇమేజ్ మారిపోయింది.

**శ్రీరామ్‌ను తీసుకోవాలనే ఆలోచన ఎవరిది?**

నాకు మూడు నాలుగు కాస్టింగ్ అప్షన్లు ఇచ్చారు. అందులో శ్రీరామ్ పేరు చూడగాన ఎగ్జయిట్‌అయ్యాను. ఆయన నటించిన సినిమాలు చూసి ఉన్నాను. ఆయన ఎలా నటిస్తారో తెలుసు. ఈ పాత్రకిశ్రీరామ్‌గారు నూటికి నూరుశాతం సరిపోతారు. ఆయనలో ఒక వింటేజ్ లుక్ ఉంటుంది. 1990ల కథకి ఆయన బాగా సెట్ అవుతారు.

# 'డంకీ' కోసం యుఎఇలో స్పెషల్ సాంగ్

కింగ్‌ఖాన్ షారూక్, దర్శకుడు రాజ్‌కుమార్ హిరాని కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం డంకీ.. ప్రపంచవ్యాప్తంగా ఈసినిమా డిసెంబర్ 21నవిడుదలకానుంది.. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి అంచనాలను పెంచుతున్న ఈమూవీ నుంచి డంకీ డ్రాప్ 4 అంటూ ట్రైలర్‌ను విడుదలచేశారు. దీంతో అంచనాలు నెక్ట్స్ రేంజ్‌కు చేరుకున్నాయి.. డైరెక్టర్‌రాజ్ కుమార్ హిరాని అందరి హృదయాలను ఆకట్టుకునేలా ఈచిత్రాన్ని తెరకెక్కించిన తీరుని అందరూ ప్రశంసిస్తున్నారు. ఈ అంచనాలను మరింత పెంచేలా డంకీ సినిమా కోసం స్పెషల్‌సాంగ్‌ను యుఎఇలో చితీకరించినట్టు మేకర్స్ తెలిపారు. మూవీ ప్రమోషన్స్ కోసం ఈ డాన్స్ నెంబర్‌ను మేకర్స్ చిత్రీకరించారని సమాచారం. షారూక్ హిరాని కలిసి ఈ స్పెషల్‌సాంగ్ ప్లాన్ చేశారు. దీనికోసం వారు మూడు




రోజులపాటు విలువైన సమయాన్నికేటాయించారు. సుహానా సినిమా ప్రీమియర్ కోసం పాట చిత్రీకరణను పూర్తిచేసుకుని మంగళవారం రాత్రి తిరిగి ఇండియా వచ్చేశారు. పరిమితమైన క్రూ సాయంతో అబుదాబి సరిహద్దు ప్రాంతాల్లో పాటను చిత్రీకరించారు. యుఎఇలో షారూక్‌కి మంచి ఫ్యాన్‌ఫాలోయింగ్ ఉండటంతో భారీ సంఖ్యలో అభిమానులు అక్కడకు చేరుకున్నారని యూనిట్ వర్గాలు తెలిపాయి. డంకీ చిత్రంలో టాలెంటెడ్‌ఆర్టిస్టులు ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతున్నారు. బోమన్ ఇరాని, తాప్సీ పన్ను, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చర్ ,అనీల్ గ్రోవర్‌సహా బాలీవుడ్‌బాద్‌షా షారూక్ ప్రేక్షకుల హృదయాలను దోచుకోనున్నారు. ఏ జియో స్టూడియోస్, రెడ్ చిల్లీస్‌ఎంటర్‌టైన్‌మెంట్, రాజ్‌కుమార్‌హిరాణి ఫిల్మ్స్ బ్యానర్స్ సమర్పణలో రాజ్‌కుమార్ హిరాణి, గౌరి ఖాన్ నిర్మిస్తున్నారు. అభిజీత్‌జోషి, రాజ్‌కుమార్ హిరాణి, కణిక థిల్లాన్ ఈచిత్రానికి రచయితలు. ఈచిత్రం క్రిస్మస్‌కానుకగా ప్రపంచ వ్యాప్తంగా భారీఎత్తున డిసెంబర్ 21న రిలీజ్‌కానుంది.

# 'నమో' పెద్ద విజయం సాధించాలి: భీమనేని

వినోదాత్మక చిత్రాలను ప్రేక్షకులు ఆదరిస్తూ ఉంటారు. చిన్నసినిమానా? పెద్ద సినిమానా? అన్న తేడా చూడకుండా. నవ్వులు పంచే సినిమాఅయితే చాలుహిట్‌చేస్తామని ప్రేక్షకులు పలుమార్లు నిరూపించారు. సర్వైవల్ కామెడీ జానర్‌లో పూర్తివినోదాత్మక చిత్రంగా నమో..ను తెరకెక్కిస్తున్నారు. విశ్వంత్ దుద్దంపూడి అనురూప్ కటారి హీరోలుగా ,విస్మయ హీరోయిన్‌గా శ్రీ నేత్ర క్రియేషన్స్ఆర్ట్స్ ఫిల్మ్‌ఫ్యాక్టరీ బ్యానర్లపై ఏ.ప్రశాంత్ ఈమూవీని నిర్మిస్తున్నారు. ఈచిత్రంతో ఆదిత్య రెడ్డి కుందూరు దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. శనివారం మూవీ ఫస్టలుక్ పోస్టర్‌లాంచ్‌ను నిర్వహించారు.




ప్రముఖ దర్శకుడు భీమనేని శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడారు. ఆదిత్య తన వద్ద అసిస్టెంట్‌గా పనిచేశారని, ఎంతో సిన్సియర్‌గా పనిచేస్తాడని అన్నారు. రెండు మూడేళ్లు తనవద్ద ఎంతో అకింతభావంతో పనిచేశాడని అనాననరు. ఏదో చేయాలని, ఏదో నేర్చుకోవాలన్న తపన ఉంటే అవకాశాలు వస్తాయన్నారు. నమో అనే పేరు వినగానే, నరేంద్రమోడీగారి మీద కథ అనుకున్నానని, కానీ నగేష్ ,మోహన్ హీరోల పాత్రలపేర్ల మీద టైటిల్ పెట్టారని తెలిసిందన్నారు. ఈమూవీ పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో ఆదిత్య రెడ్డి కందూరు మాట్లాడుతూ, నా కథను ఒప్పుకున్న మా హీరో విశ్వంత్, హీరోయిన్ విస్మయకు థాంక్స్ అన్నారు.సినిమా బాగావచ్చిందన్నారు. కార్యక్రమంలో హీరో విశ్వంత్ దుద్దంపూడి ,అనుదీప్ కటారి, హీరోయిన్ విస్మయ తదితరులు మాట్లాడారు.

# పోషకాల సిరి సీతాఫలం

ఈ కాలం ఎక్కువగా దొరికేవాటిల్లో సీతాఫలాలొకటి. నోరూరించే రుచే కాదు.. మనకు సాయపడే పోషకాలెన్నో వీటిల్లో దాగున్నాయని తెలుసా?



- ఈ పండులో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. ఇది కంటి చూపుని మెరుగు పరచడమే కాదు.. చర్మం, కురులనూ ఆరోగ్యంగా ఉంచుతుంది. ఎక్కువ మోతాదులో ఉండే మెగ్నీషియం, సోడియం, పొటాషియం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

ఇతర పోషకాలు శరీరంలో పేరుకున్న చెడు కొలెస్ట్రాల్‌ని కరిగించి, మంచి కొవ్వులను వృద్ధి చేస్తాయి. క్యాల్షియం ఎముకల్ని దృఢంగా చేస్తుంది.

- మహిళల్లో రక్తహీనత తరచుగా కనిపిస్తుంది. ఇలాంటివారు సీతాఫలాన్ని తింటే మంచిది. దీనిలోని ఐరన్ హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచుతుంది. ఎనీమియాకి అడ్డుకట్ట వేస్తుంది.
- విటమిన్ బి6 కడుపు ఉబ్బరాన్ని, అజీర్తి, అల్సర్లను తగ్గిస్తుంది. జీర్ణసంబంధిత సమస్యలున్నవారూ దీన్ని ప్రయత్నించొచ్చు. ముఖ్యంగా నెలసరి అసౌకర్యానికి ఇది చక్కని మందుగా పనిచేస్తుంది.
- పిసిఓఎస్ ఈ మధ్య ఎక్కువమందిలో కనిపిస్తోన్న సమస్య. హార్మోన్ల అసమతుల్యతతో అలసట, నీరసం, చికాకు.. వంటివి అదనం. ఈ పండుని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోండి. ఈ సమస్యలన్నీ తొలగుతాయి. మహిళల్లో గర్భధారణ అవకాశాలూ పెరుగుతాయి. దీనిలోని పీచు గర్భిణుల్లో మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. యాంటీకాక్సిడెంట్లు వికారం, వాంతులను తగ్గిస్తాయి.
- సీతాఫలంలో ఫ్లేవనాయిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి అనేక రకాల కణతుల్ని, క్యాన్సర్‌ను నివారించడంలో సాయపడతాయి. ఆల్కలాయిడ్లు, ఎసిటోజెనిన్లు ఫ్రీరాడికల్సనీ తొలగిస్తాయి. ❑

# స్టార్టప్‌లపై ఆసక్తి, అవగాహన కలిపిస్తూ..

**మంచిమాట.. మాటగానే మిగిలిపోదు. ఆ మాటలోని సారాంశం ఇంధనమై ముందుకు నడిపిస్తుంది. విజయం చేతికి అందేలా చేస్తుంది. కెరీర్ కోచ్‌గా ఎంతోమందికి స్టార్టప్‌లపై ఆసక్తి, అవగాహన కలిగిస్తోంది. నిష్ఠా త్రిపాఠీ. అమెరికాలో రకరకాల స్టార్టప్‌లతో కలిసి పనిచేసిన త్రిపాఠీ ఇండియాకు తిరిగి వచ్చిన తరువాత ఎడ్-టెక్ స్టార్టప్ 24 నార్త్‌స్టార్‌తో విజయం సాధించింది.**



మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన నిష , తండ్రి, తాతలు ప్రభుత్వ ఉద్యోగులు వ్యాపారాం అనే మాట వారికి అపరిచితం. అయితే కథలు, కవితల పుస్తకాలు ప్రచురించేవారు. పుస్తకాలపై ఆసక్తి తాత తండ్రి నుంచి నిష్ఠకు వారసత్వంగా వచ్చింది. ఇనష్ట పుస్తకాల పురుగు, చిన్న వయసులోనే స్కూల్ లైబ్రరీలోని పుస్తకాలన్నీ చదివేసింది. యూనివర్సిటీ ఆఫ్ ఇల్లినాయస్‌లో కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్ డిగ్రీ చేసిన తరువాత ఎన్నో స్టార్టప్‌లతో కలిసి పనిచేసింది. ఉద్యోగాల కోత ఉధృతంగా ఉన్న రోజులవి. ఎప్పుడు ఎవరి ఉద్యోగం పోతుందో తెలియని పరిస్థితి. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ఉద్యోగాలలో ప్రమోషనలతో మంచి పేరు తెచ్చుకుంది నిష్ఠ. ఆ సమయంలో తన మీద తనకు నమ్మకం ఏర్పడడంతో ఎంటర్‌ప్రెన్యూర్ కలలు మొదలయ్యాయి. ఏ రోజైనా సరే స్టార్టప్ స్టార్ట్ చేస్తాను అనే నమ్మకంతో ఉన్న నిష్ఠ న్యూయార్క్ యూనివర్సిటీలో ఎంబిఎ ప్రోగ్రామ్‌లో చేరి ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ క్లబ్‌లో ముఖ్యమైన కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రారంభించింది.

ఇందులో భాగంగా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సమ్మిట్‌ను నిర్వహించే అవకాశం వచ్చింది. నలుగురితో కలిసి మాట్లాడడానికి ఇబ్బంది పడే స్వభావం ఉన్న నిష్ఠకు ఈ సదస్సు ఎంతో ధైర్యాన్ని ఇచ్చింది. తన బలహీనతలను అధిగమించే బలాన్ని ఇచ్చింది. మన దేశానికి తిరిగి వచ్చిన తరువాత.. వైవాహిక జీవితంలో తలెత్తిన సమస్యలతో అశాంతికి గురైన నిష్ఠత్రిపాఠీకి అక్షర స్నేహం సాంత్వన ఇచ్చింది. ఎన్నో అధ్యాత్మిక పుస్తకాలు, తత్వశాస్త్ర పుస్తకాలు చదివింది. సెవెన్ కన్వర్‌సేషన్స్) పేరుతో మొదటి పుస్తకం రాసింది. ఈ పుస్తకానికి అద్భుతమైన స్పందన వచ్చింది. స్కూలు ఫ్రెండ్స్, నుంచి యూనివర్సిటీ ప్రొఫెసర్‌లు వరకు తనను అభినందింఆరు. ఆ తరువాత సంక్లిష్టమైన బిజినెస్ కాన్సెప్ట్‌లను సులభతరం చేసి అందరికీ అర్థమయ్యేలా పుస్తకాలు రాసింది. పుస్తకాలు చదవడానికి ఇష్టపడే వాళ్లతో పాటు పుస్తకం పేరు వినబడగానే పారిపోయే వారు కూడా ఉంటారు. అలాంటి వారిని దృష్టిలో పెట్టుకొఇ ఎంజాయ్ చేస్తూ హాయిగా చదువుకునేలా పుస్తకాలు రాసింది. బిజినెస్ బుక్ అనగానే గంభీరమైన భాష వాడాలనే రూల్ లేదు. అని చెబుతుంది నిష్ఠ. సంప్రదాయ ఆలోచనలు భిన్నంగా ఉండే వ్యూహాలు స్టార్టప్‌ల విజయానికి కారణం అవుతాయి. అంటున్న నిష్ఠ ఎడ్-టెక్ స్టార్టప్ 24 నార్త్‌స్టార్ అనే స్టార్టప్‌కు శ్రీకారం బట్టి విజయం సాధించింది. డబ్బు బాగా సంపనాదించాలనే అత్యాశతో స్టార్టప్‌ను మొదలు పెట్టకండి. స్టార్టప్‌కు తమవైన సవాళ్లు ఉంటాయి. ఆ సవాళ్లు అర్థం చేసుకుంటూ ఓపిగ్గా ప్రయాణం మొదలుపెట్టాలి. ఒక స్టార్టప్ స్టార్ట్ చేసే ముందు కేవలం నా ఆసక్తి వల్లే ఇది మొదలు పెట్టానా? మార్కెట్‌లో విజయం సాధించే అవకాశాలున్నాయా? అనే కోణంలో సిరియస్‌గా విశేషణ చేసుకోవాలి. నేను మొదట ఫ్యాషన్ స్టార్టప్ మొదలుపెట్టి కొద్ది కాలంలో మూసివేయాల్సి వచ్చింది. దీనికి కారణం ఫ్యాషన్‌పై నాకు అంతగా అవగాహన లేకపోవడమే అంటుంది నిష్ఠా త్రిపాఠీ. సంప్రదాయ ఆలోచనలకు భిన్నంగా ఉండే వ్యూహాలు స్టార్టప్‌ల విజయానికి కారణం అవుతాయి. ❑

# జుట్టు ఎదుగుదలకు మర్దన

**గోరువెచ్చని నూనెతో మాడుకు నెమ్మదిగా మర్దన చేసుకుంటుంటే ఎంత హాయిగా ఉంటుందో కదూ!**
ఈ విధంగా మర్దన చేసుకోవడం వల్ల కేవలం మాడుకు రక్తప్రసరణ సక్రమంగా జరగడమే కాకుండా జుట్టు ఎదుగుదల కూడా బాగుంటుంది. ఈ క్రమంలో మర్దన చేసుకోవడం వల్ల కలిగే ఇతర లాభాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకోవడం కూడా తప్పనిసరి. లేదంటే జుట్టు ఎదగడం కాదు కదా..



ఉన్న జుట్టు కూడా వూడిపోతుంది. అందుకే ఆ విలువైన సమాచారం తెలుసుకుందాం..

**కుదుళ్లకు పోషణ అందిస్తూ.**
**మాడుకు మర్దన** చేసేటప్పుడు ఉపయోగించే నూనె జుట్టుకు పోషణనందించే జోజోబా లేదా బాదం వంటిదైతే మంచిది. దీనివల్ల కుదుళ్లకు రక్తప్రసరణ సాఫీగా జరగడమే కాకుండా కురులకు పోషణ కూడా లభిస్తుంది. ఇలా తరచూ మర్దన చేయడం వల్ల జుట్టు ఎదుగుదల బాగుంటుంది.

**కురులు మెరిసేలా..** నూనెతో తరచూ మర్దన చేసుకోవడం వల్ల కురులు మిలమిలా మెరుస్తాయి. అలాగే ఒత్తుగా కూడా కనిపిస్తాయి. చివుర్లు చిట్లడం వంటి సమస్యలను సైతం దూరంగా ఉంచడంలోనూ మసాజ్ ఉపయోగపడుతుంది.

**చుండ్రు రానీయకుండా..** తరచూ మర్దన చేసుకోవడం ద్వారా తలలో చుండ్రు చేరకుండా జాగ్రత్తపడచ్చు. శిరోజాలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా ప్రకాశవంతంగా మెరుస్తుంటాయి.

**ముఖం ప్రకాశవంతంగా...** ఏంటీ? తలకు మర్దన చేస్తే ముఖం ఎందుకు ప్రకాశవంతంగా కనిపిస్తుందాని ఆశ్చర్యపోతున్నారా? మాడుకు మృదువుగా మర్దన చేయడం వల్ల ఒత్తిడి తగ్గ రక్తప్రసరణ సక్రమంగా ఉంటుందని చెప్పుకున్నాం కదా! అలాగే తలకు మర్దన చేయడం వల్ల ముఖానికి కూడా రక్తప్రసరణ సవ్యంగా జరిగి మోము కాంతివంతంగా మారుతుంది.

**ఈ జాగ్రత్తలు ..**
- మర్దన చేసే క్రమంలో ఎక్కువ మొత్తంలో నూనె ఉపయోగించి, ఆ తర్వాత సరిగా శుభ్రం చేసుకోకపోతే తల జిడ్డుగా మారడమే కాదు. కేశ సంబంధిత సమస్యలను కూడా కొనితెచ్చుకున్నట్లు అవుతుంది.
- మర్దన చేసే క్రమంలో స్ట్రోక్స్ సరిగా ఇవ్వకపోతే తలనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది.
- చేతివేళ్లతో మర్దన చేసుకుంటాం కాబట్టి వాటికి గోళ్లు లేకుండా జాగ్రత్తపడాలి. లేదంటే అవి మాడుకు గీసుకుపోయే అవకాశం ఉంటుంది.

తలకు మర్దన చేసుకున్న తర్వాత ముఖానికి కూడా కాస్త మృదువుగా మసాజ్ చేసుకుంటే మరిన్ని సత్ఫలితాలు పొందవచ్చు. ❑

## చెలి చిట్కా



క్యాబేజీ ఉడికేటప్పుడు వచ్చే వాసన నచ్చకపోతే, దానిలో చిన్న అల్లం ముక్క వేస్తే సరి. ❑

# అంతర్వాణి

# దేవుడి దయ చాలు

'ఆయన **కోపము** నిమిషమాత్ర ముండును, ఆయన దయ ఆయుష్కాలమంతయు నిలుచును. సాయంకాలమున ఏడ్పు వచ్చి, రాత్రి యుండినను, ఉదయమున సంతోషము వచ్చును' (కీర్తన 30:5), నిజమే దేవుడి దయ మన జీవితకాల మంతయు ఉంది కాబట్టే మనం ఈలోకంలో జీవించగల్గుతున్నాం. అయితే మనం దేవుడికి వ్యతిరేకమైన పనులు చేస్తూ, ఆయనకు కోపం పుట్టించినప్పుడు మనపై దేవుడు కోపపడతాడు. ఆ కోపం కేవలం 'నిమిషం' మాత్రమే. కానీ దేవాదిదేవుడు తన కోపాన్ని మరింతగా పెంచుకుంటే మాత్రం ఆ నిమిషకాలం చాలు మనం నశించిపోయేందుకు. దేవుడి దయ తప్పనిసరిగా మనపై ఉంటుంది. అలాగని ఆయన దయను ఆధారం చేసుకుని, పాపంలో జీవిస్తూ, దేవుడికి అయిష్టమైన పనులు చేస్తుంటే మాత్రం దేవుడు ఉగ్రత మనపై తప్పనిసరిగా ఉంటుంది. కాబట్టి దేవుడి దయను ఆధారం చేసుకుని జీవిస్తున్న మనం తప్పనిసరిగా ప్రతిదినం మన ప్రవర్తనను సరిచేసుకుంటూ, సరిదిద్దుకుంటూ జీవించాలి. విశ్వాసం, ప్రార్థన, ప్రేమ ఇవన్నీ దేవుడితో మనం అన్యోన్నంగా ఉండేందుకు దోహదపడతాయి. దేవుడిపై ప్రేమను ఎప్పుడైతే చూపుతామో, ఇతరులను కూడా తప్పకుండా ప్రేమిస్తాం, ఎదుటివారు తప్పులు చేస్తే, క్షమించకుండా ఉండలేం. ఇది దేవుడి సహజగుణం. ఆ గుణమే మనలో కూడా ప్రవహిస్తుంది. ఆ ప్రేమ మనల్ని విశ్వాసంలోను, ప్రార్థనలోను కొనసాగేం దుకు దోహదం చేస్తాయి. దేవుడిని బాధపరచే పనులు మనం చేయకూడదు. పరిశుద్ధత, సాయం, మంచితనం, మెత్తటిమనసు, ఆత్మ నిగ్రహం, క్షమాగుణం ఇవన్నీ దేవుడితో మనకున్న అనుబంధాన్ని పెంచుకునేందుకు సాయం చేసే ఆధ్యాత్మిక మెట్లు. మన భక్తి ఇతరుల మెప్పుకోసం కాదుకానీ, దేవుడి మెప్పుకోసమే ఉండాలి. 'ఎవడైనను వట్టివాడైయుండి తాను ఎన్నికైన వాడనని యెంచుకొనిన యెడల తన్నుతానే మోసపరచుకొనును' (గలతీ 6:3). కాబట్టి దేవుడి దయను ఆధారం చేసుకుని జీవిస్తున్న మనం ఏవిషయం లోనూ గర్వించకుండా, దీనమనస్సుతో దేవుడిని సేవిద్దాం. 'నీయందు భయభక్తులుగలవారి నిమిత్తము నీవు దాచియుంచిన మేలు యెంతో గొప్పది' (కీర్తన 31:19). నిజమే దేవుడిపై భయంతోను భక్తితోను జీవించినప్పుడు మన జీవితాన్ని దేవుడే నడిపిస్తాడు. అంతేకాదు, మన తదనాంతరం మన పిల్లల్ని కూడా ఆయన జ్ఞాపకం చేసుకుంటాడు. తప్పనిసరిగా వారి సంతానాన్ని దేవుడు ఆశీర్వదిస్తాడు. పరలో కభాగ్యాన్ని ఇవ్వడం మాత్రమే కాదు, అసలు మనం ఊహకు అందని మేలులను మనం అనుభవించగలం. పాపం చేసి, దేవుడికి దూరం అయ్యేందుకు మనపై ఎన్నో దుష్టశక్తులు పనిచేసు_ంటాయి. వాటన్నిటిని జయించేశక్తి మనకు లేదుకానీ, దేవుడిపై ఆధారపడనప్పుడు దేవుడే వాటిపై జయాన్ని అనుగ్రహిస్తాడు. అందుకే ఎల్లప్పుడూ దేవుడి కృపను, దయను ఆశ్రయిస్తూ ఉండాలి. అప్పుడే విజయవంతమైన క్రైస్తవ జీవితం మనకు సాధ్యమవుతుంది.



-పి.వాణిపుష్ప

# కట్టా.. మీఠా.. రుచులు

కొంచెం తీపి.. కొంచెం పులుపు కలిస్తే చిరుతిళ్ళ కూరలు.. భలే రుచిగా ఉంటాయి. ఈ ఎవర్‌గ్రీన్ కాంబినేషన్‌లో చేసుకునే మరికొన్ని రుచులు చూసేద్దాం !


## చికెన్



కావాల్సిన పదార్థాలు : బోన్‌లెస్ చికెన్ - పావుకేజీ, ఫైనాపిల్-పావుకప్పు, తరిగిన క్యాప్సికం, ఒకటి, ఫైనాపిల్ గుజ్జు ఒకకప్పు, తరిగిన ఉల్లికాడలు- కొద్దిగా, తెనే-చెంచా, వెనిగర్-ఒక చెంచా, తరిగిన వెల్లుల్లి ఒకచెంచా, నూనె-డీప్ ఫ్రైకి సరిపడా, కార్న్‌ఫ్లోర్ రెండు చెంచాలు. మైదా-పావుకప్పు, ఉప్పు-తగినంత,కారం -తగినంత, మిరియాలపొడి-ఒకచెంచా, పంచదార-ఒకచెంచా, సోయాసాస్, టొమాటోసాస్-ఒకచెంచా చొప్పున, గుడ్డు ఒకటి.

**తయారీ :** చికెన్ శుభ్రంగా కడిగి ఒక గిన్నెలోకి తీసుకొని దాంట్లో ఉడ్డు సొన, మైదా, కార్న్‌ఫ్లోర్ రెండు చెంచాలు. మిరియాలపొడి వేసి కలిపి పెట్టుకోవాలి. కడాయిలో డీప్ ఫైకి సరిపోయేంత నూనె వేసైఇ అది వేడయ్యాక దాంట్లో చికెన్‌ను పకోడిల్లా వేసుకోవాలి. ఎర్రగా వేగాక తీసి పక్కన పెట్టుకోవాలి. ఇంకో కడాయిలో రెండు చెంచాల నూనె వేసి అందులో క్యాప్సికం, ఫైనాపిల్ ముక్కలు వేసి విడివిడిగా దోరగా వేయించుకోవాలి అవి తీసి పక్కన పెట్టుకోవాలి. ఇంకో కడాయిలో రెండు చెంచాల నూనె వేసి అందులో క్యాప్సికం, ఫైనాపిల్ ముక్కలు వేసి విడివిడిగా దోరగా వేయించుకోవాలి. అవి తీసి పక్కన పెట్టుకొని అందులోనే తరిగిన వెల్లుల్లి వేసి వేగనివ్వాలి. తర్వాత ఫైనాపిల్ గుజ్జు, టొమాటో సాస్, సొయా సాస్, వెనిగర్, ఉప్పు, మిరియాల పొడి, కారం, కొద్దిగా నీళ్లు వేసి బాగా కలపాలి. తర్వాత తేనె పంచదార వేసి అయిదు నిమిషాలు ఉడికించాలి. ఆపై చికెన్‌ను అందులో వేసి కలియతిప్పాలి. నిమిషం పాటు ఉడికించి ఉల్లికాడలు వేసుకొని సర్వ్ చేసుకుంటే సరిపతుంది.

## వంకాయతో..



కావల్సిన పదార్థాలు : వంకాయలు-పావుకేసజీ, నూనె తగినంత. ఉప్పు-తగినంత,. కారం తగినంత, ఆవనూనె-రెండు చెంచాలు. పసుపు-కొద్దిగా , ధనియాల పొడి-ఒకచెంచా, అల్లం, పచ్చిమిర్చి పేస్టు -రెండు చెంచాలు టొమాటో గుజ్జు ఒక కప్పు, కరివేపాకు కొద్దిగా, గరంమసాలా ఒక చెంచా, పచ్చికొబ్బరి పేస్టు రెండు చెంచాలు బెల్లం - 50 గ్రాములు, నల్లఉప్పు కొద్దిగా, చింతపండు గుజ్జు-పావుకప్పు, కొత్తమీర - కొద్దిగా.

**తయారీ :** ముందుగా వంకాయలను నాలుగు భాగాలుగా మధ్యలోకి గాటు పెట్టుకోవాలి. కడాయిలో కొద్దిగా నూనె వేఇ వేడయ్యాక వంకాయలు వేసి వేయించుకోవాలి. అవి తీసి పక్కన పెట్టుకొని అదే బాండీలో ఆవనూనె వేసి అల్లం, పచ్చిమిర్చి పేస్టును వేసి వేగనివ్వాలి. తర్వా గరంమసాలా,ఉప్పు ధనియాల పొడి, పసుపు కారం, వేసి దాంట్లో కొద్దిగా నీళ్ల వేసి వేగనివ్వాలి. దాంట్లో టొమాటో గుజ్జువేసి నీళ్ల మొత్తం ఇగిరే వరకూ మగ్గనివ్వాలి. తర్వాత వంకాయలు వేసి బాగా కలపాలి. ఇప్పుడు పచ్చికొబ్బరి, బెల్లం తురుము, కరివేపాకు నల్లఉప్పు, చింతపండు గుజ్జు వేసిఉడకనివ్వాలి. చివర్లో కొత్తిమీర, కరివేపాకు వేసి సర్వ్ చేసుకోవాలి.


## మినప వడియాల పులుసు



నప వడియాలు - ఒక కప్పు, తరిగిన ఉల్లిపాయ-ఒక కప్పు, పచ్చిమిర్చి-మూడు, కారం-తగినంత, ఉప్పు-తగినంత, కరివేపాకు-కొద్దిగా, పోపుదినుసులు- కొద్దిగా, టొమాటో ముక్కలు- ఒక కప్పు, కొత్తిమీర-కొద్దిగా, చింతపండు గుజ్జు-పావుకప్పు, బెల్లం-50 గ్రాములు, నూనె-తగినంత, ధనియాల పొడి - ఒక చెంచా.

**తయారీ :** కడాయిలో కొద్దిగా నూనె వేసుకొని కాగనివ్వాలి. దాంట్లో వడియాలు వేసి ఎర్రగా వేగనిచ్చి పక్కన పెట్టుకోవాలి. అదే కడాయిలో పోపుదినుసులు, కరివేపాకు, ఉల్లిపాయలు, తగినంత ఉప్పువేసి వేగనివ్వాలి. తర్వాత పసుపు, పచ్చిమిర్చి టొమాటో ముక్కలు వేసి మగ్గనివ్వాలి. కారం, చింతపండు గుజ్జు, కొద్దిగా నీళ్ల పోసి మూత పెట్టి ఉడకనివ్వాలి. ఇప్పుడు దీంట్లో బెల్లం, వడియాలు, కొత్తిమీర, ధనియాల పొడి వేసి నిమిషం పాటు ఉడికించి దింపుకోవాలి. అంతే సర్వ్ చేసుకోవటమే.

## కలగూర



**కావాల్సిన పదార్థాలు :** క్యాప్సికం -ఒకటి, బంగాళదుంపలు-రెండు, క్యారెట్-ఒకటి బీన్స్-కొద్దిగా, క్యాలిఫ్లవర్-కొద్దిగా, పనీర్-100గ్రాములు, పచ్చి బఠానీ-పావుకప్పు, బేబీకార్న్-పావుకప్పు, టొమాటో ముక్కలు- ఒకకప్పు, ధనియా పొడి-ఒక చెంచా, గరంమసాలా-ఒకచెంచా, నూనె తగినంత, ఉప్పు తగినంత కారం-తగినంత, కత్తిమీర-కద్దిగా, చింతపండు గుజ్జు-పావు కప్పు, బెల్లం-50 గ్రాములు, మీగడ- రెండు చెంచాలు, అల్లం, వెల్లుల్లి పేస్టు-ఒక చెంచా, ఉల్లిపాయలు పెద్దవి-రెండు, పచ్చిమిర్చి=-మూడు.

**తయారీ :** ముందుగా కూరగాయలను తరిగి కడాయిలో తగినంత నూనె వేసి పచ్చివాసన పోయేంత వరకూ వేయించుకోవాలి. అవి తీసి పక్కన పెట్టి అదే మూకుట్లో పనీర్ ముక్కలు వేసి వేగనివ్వాలి. వాటిని గిన్నెలోకి తీసుకొని కడాయిలో సన్నగా తరిగిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు వేసుకొని వేగనివ్వాలి. దాంట్లో అల్లం వెల్లుల్లి, టొమాటో ముక్కలు ఆపై ఉప్పు, కారం, ధనియాలపొడి, గరంమసాలా వేసికలుపుకోవాలి. దాంట్లో కూరగాయ ముక్కలు, చింతపండు గుజ్జు బెల్లం, కొద్దిగా నీళ్లు వేసి కలిపి మూత పెట్టుకోవాలి. అవి ఉడికిన తర్వాత చివర్లో మీగడ, కొత్తిమీర వేసికలపాలి. అంతే మిక్స్‌డ్ వెజ్ కర్రీ రెడీ.

## చిలగడదుంప పులుసు




**కావలిసిన పదార్థాలు :** చిలగడదుంపలు పావుకేజీ, ఉల్లిపాయలు-రెండు పచ్చిమర్చి నాలుగు, టొమాటో ముక్కలు-కొకప్పు, పెరుగు-రెండు చెంచాలు, కారం-తగినంత, ఉప్పు-తగినంత, ధనియాలపొడి-అరచెంచా, గరంమసాలా- అరచెంచా, నూనె-తగినంత, ఆవాలు-కొద్దిగా, జీలకర్ర-కొద్దిగా, కరివేపాకు-రెండు రెబ్బలు కొత్తిమీర తరుగు కొద్దిగా బెల్లం- 50 గ్రాములు.

**తయారీ :** చిలగడదుంపలను పొట్టుతీసి, ముక్కలుగా కోసి నీళ్లలో వేసుకోవాలి. కడాయిలో కూరకి సరిపడా నూనె వేసి ఆవాలు, జీలకర్ర, పచ్చిమర్చి ఉల్లిపాయలు, కరివేపాకు వేసి వేగనివ్వాలి. తర్వాత ఉప్పు, కారం, మసాలా పొడులు వేసి కలపాలి. టొమాటో ముక్కలు, గిలకొట్టిన పెరుగు వేసి మగ్గనివ్వాలి. తర్వాత చిలగడదుంప ముక్కలు వేసి మెత్తగా ఉడికిన తర్వాత చింతపండు గుజ్జు వేయాలి. చివర్లో బెల్లం, కొత్తిమీర వేసి ఒక నిమిషం ఉడికించి సర్వ్ చేసుకోవటమే. ❑

# విటమిన్ల లోపం..

**విటమిన్ల లోపం కొన్ని లక్షణాల ద్వారా బయటపడుతూ ఉంటుంది కాబట్టి ఆ లక్షణాల పట్ల అవగా హన ఏర్పరుచుకుని, ఆ విటమిన్ పరిమాణాన్ని పెంచి డెఫిసియన్సీని అరికట్టాలి.**

**నోటి చివర్లలో :** నోటి చివర్లలో పగుళ్లు ఏర్పడుతుంటే జింక్, ఐరన్, బి విటమిన్లు (నయాసిన్, రైబోఫ్లోవిన్, విటమిన్ బి120 లోపంగా భావించాలి.



**చర్మం :** చర్మం మీద ఎర్రని, పొట్టుతో కూడిన రాషెస్‌తోపాటు, వెంట్రుకల రాలుతూ ఉంటే నీటిలో కరిగే బయోటిన్ (విటమిన్ బి7) లోపంగా గుర్తించాలి. **తిమ్మిర్లు :** అరచేతులు, పాదాల్లో చురుక్కుమనడం, తిమ్మిర్లు ఉన్నా, మొద్దుబారినా బి విటమిన్ల (ఫోలేట్, బి6, బి12) లోపమని అర్థం చేసుకోవాలి. **కండరాల నొప్పులు:** కాలి బొటనవేళ్లు, పిక్కలు, పాదాలు, కాళ్లలో పోట్లు ఉంటే మెగ్నీషియం, క్యాల్షియం, పొటాషియం లోపం ఉందని తెలుసుకోవాలి. ❑



# దక్షిణాఫ్రికాతో తొలి టి20కి
# టీమిండియా రెడీ
## నేడు సౌతాఫ్రికాలో తొలిమ్యాచ్

**డర్బన్:** దక్షిణాఫ్రికా పర్యటనకువెళ్లి టీమిండియా తొలిపోరుకు సిద్ధం అవుతోంది. మూడు టి20ల సిరీస్‌లోభాగంగా ఆదివారం జరిగే తొలిమ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణానరఫికాతో అమీతుమీ తేల్చుకోనుంది. సొంతగడ్డపై ఆసీస్‌తో జరిగిన ఐదు టి20ల సిరీస్‌ను 4-1తో గెలిచిన టీమిండియా సఫారీ గడనడపై అదేజోరును కొనసాగించాలను కుంటోంది. ఇప్పటికే సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని టీమిండియా సఫారీ గడ్డపై అడుగుపెట్టిప్రాక్టీస్ ప్రారంభించింది. పరిమిత ఓవర్ల సిరీస్‌లకు సీనియర్ ఆటగాళ్లు రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ, మహ్మద్‌షమీ, జస్‌ప్రీత్‌బుమ్రా, హార్థిక్ పాండ్యాలు దూరంగా ఉన్నారు. వన్డేప్రపంచకప్ అనంతరం రెస్ట్ తీసుకున్న శుభ్‌మన్‌గిల్,రవీంద్ర జడేజా, మహ నమద్‌సిరాజ్, కుల్దీప్‌యాదవ్‌లు రీఎంట్రీ ఇచ్చారు. టీమిండియా తుదిజట్టు ఎంపిక హెడ్‌కోచ్ రాహుల్ ద్రావిడ్‌కు తొలనొప్పిగా మారింది. శ్రేయస్ అయ్యర్ జట్టులోకి రావడంతో తిలక్‌వర్మను బెంచ్‌కే పరిమితం చేయాల్సి ఉంటుంది. ఓపెనింగ్ స్లాట్‌తోపాటు మిడిలార్డర్‌లో చోటులేక ఇషాన్‌కిషన్‌ను కూడా ఆడించలేని పరిస్థితి ఉంది. వికెట్‌కీపర్‌గా తొలిప్రాధాన్యత ఇస్తేనే ఇషాన్‌కిషన్ తుదిజట్టులో ఉంటాడు. లేదంటే జితేశ్‌శర్మ జట్టులోకి వస్తాడు. ఓపెనర్‌గా ఆడాలననుకున్నా ఇషాన్‌కిషన్‌కు ప్లేస్ ఉంటుంది. ఆసీస్‌తో జరిగిన చివరి రెండు టి20ల్లో జితేశ్‌శర్మ సత్తా చూపించాడు. జట్టులోకి రీ ఎంట్రీ ఇస్తున్న శుభ్‌మన్‌గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్నాడు. ఆతనికి తోడుగా యశస్విజైస్వాల్ ఆడతాడు. దాంతో రుతురాజ్ గైక్వాడ్ బెంచ్‌కే పరిమితం కావాల్సి ఉంటుంది. నాలుగుస్థానాల్లో శ్రేయస్ అయనయర్, సూర్యకుమార్‌యాదవ్ ఆడతారు. ఐదోస్థానంలో జితేశ్‌శర్మ రావచ్చు. వికెట్‌కీపర్‌గా ఇషాన్‌కే ప్రాధాన్యత ఇస్తే జితేశ్ బెంచ్‌కేపరిమితం. అప్పుడు ఇషాన్ మూడోస్థానంలో బానయటింగ్‌కువస్తాడు. ఆరోస్థానంలో రింకూసింగ్ బ్యాటింగ్‌చేస్తుంటే ఏడోస్థానంలో రవీంద్రజడేజా బమరిలోకి వస్తాడు. స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్, రవిబిష్ణోయ్‌లమధ్య పోటీ ఉంటంది.

ఈ ఇద్దరిలో ఒకరికే ఛాన్స్. బ్యాటింగ్ సతానత ఉన్న రవిబిష్ణోయ్‌కే ఛాన్స్ ఎక్కువ. పేస్‌విభాగం మహ్మద్ సిరాజ్ లీడ్‌చేస్తాడు. అర్ష్‌దీప్‌సింగ్, ముకేష్‌కుమార్‌లతో సిరాజ్ పేస్‌బాధ్యతలు తీసుకుంటాడు. తుదిజట్టుపరంగా శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, ఇషాన్‌కిషన్/జితేష్‌శర్మ, శ్రేయస్ అయనయర్, సూర్యకుమార్‌యాదవ్, రింకూసింగ్, రవీంద్రజడేజా, రవిబిష్ణోయ్/కుల్దీప్‌యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ముఖేష్‌కుమార్, మహ్మద్ సిరాజ్‌లు ఉంటారని అంచనా.

# మహిళల ప్రీమియర్ లీగ్ రెండో సీజన్ నిర్వహణకు రంగం సిద్ధం



**ముంబయి:** మహిళల ప్రీమియర్ లీగ్ రెండో సీజన్‌నిర్వహణకు రంగం సిద్ధం అవుతోంది. శనివారం మినీ వేలం కూడా జరిగింది. మొత్తం 165మంది అమ్మాయిలు, 104 మంది భారత క్రికెటర్లు 61 మంది విదేశీయులు వేలంలో నిలిచారు. గుజరాత్ జెయింట్స్ పదిమంది, ఆర్సీబీ ఏడుగురు, యుపి వారియర్స్ ఐదుగురు, ముంబయి ఇండియన్స్ ఐదుగురు ఢిల్లీకేపిటల్స్ ముగ్గురు ఆటగాళ్లను వేలంలో కొనుగోలుచేసాయి. ఆసీస్ ఆల్‌రౌండర్ అనాబెల్ సదర్‌ల్యాండ్‌కనీసధర రూ.30 లక్షలధరలో ఉన్న ఆమెను ఢిల్లీకేపిటల్స్ రెండుకోట్లకు కొనుగోలుచేసింది. ప్రొటీస్ పేసర్ షబ్నిమ్ కనీస ధర 40 లక్షలను ముంబయి ఇండియన్స్ 1.2 కోట్లకు కొనుగోలుచేసింది. బేస్‌ధర 30 లక్షలు ఉన్న ఆసీస్ బానయటర్ లీచ్‌ఫీల్డ్‌ను దక్కించుకోడంకోసం గుజరాత్‌జెయింట్స్ యూపి వారియర్స్ పోటీపడానడయి. చివరకు ఒక కోటికి ఆమెను గుజరాత్ కొనుగోలుచేసింది. ఆసీస్ ఆల్‌రౌండర్ జార్జియా వేర్‌హామ్‌ను కనీసధర రూ.30 లక్షలకు ఆర్సీబీ సొంతంచేసుకుంది. ఇంగ్లండ్ బ్యాటర్ డానీ వాట్‌ను 30 లక్షలకు వారియర్స్‌కొనుగోలుచేసింది. భారత స్పిన్నర్ ఏక్తాబిష్త్‌ను 60 లక్షలకు ఇంగ్లండ్ పేసర్ కేట్‌క్రాస్‌ను బేస్‌ధర 30 లక్షలకు బెంగళూరు సొంతంచేసుకుంది. ఆసీస్ ఫాస్ట్ బైలర్ లారెన్ చీటిల్‌ను 30 లక్షలు, సానకట్లాండ్ ఆల్‌రౌండర్ కాథరిన్‌బ్రెస్‌ను పదిలక్షలకు భారత ఆల్‌రౌండర్ మన్నత్‌కశ్యప్‌ను పదిలక్షలకు గుజరాత్ జట్టు దక్కించుకుంది. ఆల్‌రౌండర్ అశ్వినికుమారిని పదిలక్షలకు ఢిల్లీకేపిటల్స్, భారత ప్లేయర్లు ఫతిమా జాఫర్, కీర్తన బాలకృష్ణలను బేస్‌ధర పదిలక్షలకు ముంబయి ఇండియన్స్, సుభా సతీష్‌ను కనీసధర పదిలక్షలకు ఆర్సీబీ కొనుగోలుచేసాయి. భారత బ్యాటర్ వేద కృష్ణమూర్తినిబేస్‌ధర 30 లక్షలకు గుజరాత్ జెయింట్స్ దక్కించుకుంది. ఎస్ మేఘన సిమ్రాన్ బహదూర్, ఆసీస్ ఆల్‌రౌండర్ సోఫీ మోలినెక్స్‌లను ఆర్సీబీ 30 లక్షలచొప్పున కొనుగోలుచేసింది. గౌహెర్ సుల్తానాను యూపి వారియర్స్ 30 లక్షలు, తరన్నుమ్ పఠాన్‌ను పదిలక్షలకు గుజరాత్‌కొనుగోలుచేసింది. ఇక అన్‌క్యాప్డ్ ప్లేయర్లలో కాష్వీగౌతమ్ రికార్డుధర పలికింది. ఈ ఆల్‌రౌండర్‌ను రెండుకోట్లకు గుజరాత్ సాధించింది. మరొక అన్‌క్యాప్డ్ బ్యాటర్ విద్రా దినేశ్‌కు భారీ ధర పలికింది. యూపి వారియర్స్ 1.3 కోట్లకు సొంతంచేసుకుంది. భారత ఆల్‌రౌండర్లు అమన్‌దీప్‌కౌర్ సైమా ఠాకూర్‌లు కనీసధరలకే వెళ్లారు. మరో ఆల్‌రౌండర్ సంజనను 15 లక్షలకు ముంబయి తీసుకుంది. ఆన్‌క్యాప్డ్ భారత స్పిన్నర్‌ప్రియా మిశ్రా గుజరాత్‌జెయింట్స్ 20 లక్షలకు సాధించింది.

# మహిళా లీగ్‌లో అన్‌సోల్డ్ హీరోయిన్లు!

**ముంబయి:** మహిళాప్రీమియర్‌లీగ్‌కు రికార్డుస్థాయిలో ధరలు పలికిన క్రీడాకారులు కొందరైతే అసలు వేలంలో పట్టించుకోని అన్‌సోల్డ్ హీరోయిన్‌లు కూడా ఉన్నారు. భారత జట్టులో కీలక ఆల్‌రౌండర్‌గా ఉన్న దేవిక వైద్యను ఏ ఫ్రాంచైజీకూడా తీసుకోలేదు. ఆరంభసీజన్‌కోసం ఆమెను రూ.1.4 కోట్లుపెట్టియూపివారియర్స్ దక్కించుకుంది. కానీ రాణించకపోవడంతో వదులుకుంది. టీమిండియా స్టార్‌ప్లేయర్లు సుష్మవర్మ, భారతి పుల్మాలి, మోనామెష్రామ్, పూనమ్ రౌత్‌లకు నిరాశే ఎదురైంది. వీరిని ఏ ఫ్రాంచైజీకూడా కొనుగోలుచేయలేదు. భారీ ధరకు వసానతరని భావించిన ఆసీస్ ఆల్‌రౌండర్ కిమ్‌గార్థ్ రూ.50 లక్షలు, వెస్టిండీస్ ఆల్‌రౌండర్ డాటిన్ రూ.50 లక్షలు, శ్రీలంక ఆల్‌రౌండర్ చమరి ఆటపట్టు రూ.30 లక్షలన ఉతీసుకోడానికి ఏ ఫ్రాంచైజీకూడా ఆసక్తి చూపించలేదు.



# ద్రావిడ్ సార్‌నే ఫాలో అవుతా!
## మిడిలార్డర్ బ్యాటర్ రింకూసింగ్

**న్యూఢిల్లీ:** భారత్ దక్షిణాఫ్రికా జట్లమధ్య ఆదివారంనుంచి సిరీస్‌ప్రారంభం అవుతోంది. ఇపుడు అందరి దృష్టి మిడిలార్డర్ బ్యాటర్ రింకూసింగ్‌పైనే ఉంది. నయా ఫినిషర్‌గా గుర్తింపు తెచ్చుకోడానికి ప్రయత్నిస్తున్న ఆతడు ఆసీస్‌తో పొట్టిసిరీస్‌లో అదరగొట్టాడు. దక్షిణాఫ్రికా పరనయటనలోనూ కీలకపాత్ర పోషించాలనిచూస్తున్నాడు. టీమిండియా ప్రధానకోచ్ రాహుల్‌ద్రవిడ్ తనతో సంభాషించినట్లురింకూసింగ్ తెలిపాడు. ఐదు లేదా ఆరోస్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం ఉంది. ఈ సిరీస్‌కోసం ఆసక్తిగా ఉన్నానని, మా తొలిప్రాక్టీస్ సెషన్ అద్భుతంగా సాగిందని, వాతావరణంకూడా బాగుందని, రాహుల్‌ద్రవిడ్‌తోపనిచేసే ఛాన్స్ రావడం నా అదృష్టం అన్నాడు. సహజంగా నువ్వు ఎలా ఆడతావో ఆలాగే షాట్లు కొట్టేయ్ అనిసందేశం ఇచ్చారని ఐదు లేదా ఆరోప్లేస్‌లో ఆడాల్సి ఉంటుందని కూడా చెప్పారన్నాడు.

అయితే ఆత్మవిశ్వాసంతో ఉండాలని ద్రవిడ్ హితబోధ చేసాడు. యుపి తరపున ఇదేస్థానంలో చాన్నాళ్లు ఆడా. నాకెంతో కలిసొచ్చిన స్థానం. నాలుగైదు వికెట్లు పడిన తర్వాత ఆడటమంటే ఎలాంటి బ్యాటర్‌కైనా కష్టమే. కానీ దూకుడుగా ఆడటం ఇంకనఆ కష్టమని దక్షిణాఫ్రికా సిరీస్‌లో కూడా ద్రవిడ్‌సార్‌నే ఫాలో అవుతానని రింకూసింగ్ చెప్పాడు.

# స్విగ్గీ, జొమాటోతోనే మాకు పోటీ: ఎడెల్వీస్ సిఇఒ



**ముంబై, డిసెంబరు 9:** భవిష్యత్ అవసరాల కోసం ఎంతో కొంత దాచుకోవా లని ఒకప్పటి తరం యువతకు సూచించేది. ఇప్పుడంటే అనేక పెట్టుబడి సాధనాలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో నెలనెలా ఎంతో కొంత మొత్తాన్ని క్రమానుగత పెట్టుబడి విధానంలో ఇన్వెస్టర్లు సిప్ పద్ధతిలో వివిధ మ్యూచువల్ ఫండ్స్ పథకాల్లో పెట్టు బడులు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎడిల్వీస్ మ్యూచువల్ ఫండ్స్ సిఇఒ, ఎండి రాధికా గుప్తా కీలక వ్యాఖ్యలు చేశారు. తమకు స్విగ్గీ, జొమాటో, నెట్‌ఫ్లిక్స్‌తోనే పోటీ అంటున్నా రు. ఒక మ్యూచువల్ ఫండ్ సంస్థకు అధినేత అయిన ఆమె ఎందుకలా అన్నారు? బాంబే షేవింగ్ కంపెనీ వ్యవస్థాపకుడు శంతను దేశ్‌పాండే 'ది బార్బర్‌షాప్ విత్ శంతను' పేరిట నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో రాధికా గుప్తా తాజాగా మాట్లాడారు. యువతకు పొదుపు చేయాలని సూచించారు. ఈ సందర్భం గా మ్యూచువల్ ఫండ్స్ ఇండస్ట్రీ స్విగ్గీ, జొమాటో, నెట్‌ఫ్లిక్స్ వంటి కంపెనీలతో పోటీ పడుతోందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఎవరైనా నెలకు రూ.50-60 వేలు సంపాదిస్తూ ఉంటే అందులో నెలకు ఎంతో కొంత పొదుపు చేయండి. చాలా మంది తగినంత మొత్తం లేక సిప్ విధానం లో కనీసం రూ.100 కూడా పెట్టుబడి పెట్ట లేకపోతున్నామని నాతో చెబుతుంటారు. కానీ నెట్‌ఫ్లిక్స్‌కు నెలకు రూ.100 కడు తుంటారు. దేశంలో ఒటిటి ప్లాట్‌ఫాంలు, స్విగ్గీ, జొమాటోకు 40 కోట్ల మంది కస్టమర్లు ఉంటే, మ్యూచువల్ ఫండ్స్ ఇండస్ట్రీలో కేవలం 4 కోట్ల మంది మాత్రమే పెట్టుబడి పెడుతున్నారు. అందుకే స్విగ్గీ, జొమాటోతోనే మా పోటీ' అని రాధికా గుప్తా అన్నారు. 'ఒకప్పటి తరం బతకడానికి చాలా కష్టపడే వారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. ఆదాయాలు పెరిగాయి. ఇప్పటి తరానికి ఆదాయానికి కొదవలేదు. కానీ వారిలో పొదుపు చేయాలన్న భావన కనిపించడం లేదు' అని రాధికా గుప్తా ఆందోళన వ్యక్తం చేశారు. తమ భవిష్యత్తు కోసం యువత ఎంతో కొంత ఇన్వెస్టర్లు చేసుకోవాలని సూచించారు.

# అమ్మకానికి సహారా కంపెనీ..

**ముంబై, డిసెంబరు 9:** ఇటీవల సహారా గ్రూప్ అధినేత సుబ్రతారాయ్ మృతి చెందిన సంగతి విదితమే. అయితే ఆయన మరణం తర్వాత కంపెనీలో పెట్టుబ డులు పెట్టిన వారి భవిత వ్యం, ఇతర చట్టపరమైన పరిష్కారాలపై ఆందోళనలు వ్యక్తమయ్యాయి. సహారా గ్రూప్ అనుబంధ సంస్థపై నేషనల్ కంపెనీ లా ట్రిబ్యు నల్ దివాలా చర్యలకు ఆదేశించింది. సహారా క్యూ షాప్ యూనిక్ ప్రొడక్ట్ రేంజ్ సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్‌కు బకాయిలు చెల్లించడంలో డిఫాల్ట్ చేసిందని జస్టిస్ కిషోర్ వేములపల్లి నేతృత్వంలోని ట్రిబ్యునల్ ముంబై బెంచ్ పేర్కొంది. సహారా క్యూ షాప్ 2012లో వినియోగదారు ప్యాకేజీ వస్తువులు, రిటైల్ వ్యాపారంగా ప్రారంభించబడింది. దివాలా కోడ్ కింద ఈ కేసు ఆమోదయోగ్యమైనదని ఎన్సీఎల్టీ అభిప్రాయపడింది. సహారాగ్రూప్ కంపెనీ రోజువారీ వ్యవహారాలను పర్యవేక్షిం చేందుకు ఉదయకుమార్ భాస్కర్ భట్‌ను మధ్యంతర రిజల్యూషన్ లేదా ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్‌గా ట్రిబ్యునల్ నియమించింది. సిగ్మా సప్లై చైన్ ఐబిసి కింద డిసెంబర్ 2021లో సెక్షన్-9 దరఖాస్తును దాఖలు చేసింది. సహారా క్యూ షాప్‌కు రూ.4.75 కోట్లు బకాయి పడింది. దీంతో కంపెనీకి వ్యతి రేకంగా దివాలా చర్యలను ప్రారం భించాలని కోరింది. అయితే సహారా క్యూ షాప్ తరపు న్యాయవాది సిగ్మా సప్లై చైన్ పిటిషన్ చట్ట పరంగా సమర్థనీయం కాదని, దానికి కరొట్టివేయడానికి అర్హమని వాదించారు. ఎన్‌సిఎల్‌టి తన ఆర్డర్‌లో సహారా గ్రూప్ కంపెనీ భారతదేశంలోని కంపెనీ గిడ్డం గుల్లో వస్తు వుల నిర్వహణ, నిల్వ, పరిపాలన, పంపిణీ అరేంజ్‌మెంట్స్ కోసం సిగ్మా సప్లై చైన్‌తో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.